
కీర్తనలు

# నవగ్రహ కీర్తనలు



ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్

www.freegurukul.org


సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజి
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస
అమ్మ శారదా దేవి
గురు వివేకానంద
గురు సాయిబాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళ స్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

Free Gurukul

"ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్" ద్వారా విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందించే సేవా కార్యక్రమంలో బాగంగా ఈ పుస్తకాన్ని భారత ప్రభుత్వపు వెబ్ సైట్( డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా) నుంచి సేకరించి అందిస్తున్నాము. ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము.

సాయి రామ్ వారి సేవల విస్తరణలో బాగంగా ఈ ఫౌండేషన్ స్థాపించబడినది. ఈ స్వచ్చంద సంస్థ ద్వారానే అన్ని సేవలు అందించబడును. ఇటువంటి పుస్తకాలు మీరు వ్రాసినట్లయితే (లేక) సేకరిస్తే మాకు తెలియచేయండి. మేము ప్రతి విద్యార్థికి ఉచితంగా అందేలా చేస్తాము, తద్వారా ఉన్నత విలువలు, నైపుణ్యాలు కలిగిన విద్యార్థులను మన దేశానికి అందించవచ్చు. మాతో కలిసి నవ భారత నిర్మాణ కార్యక్రమంలో పనిచేయుటకు, భాగస్వామ్యం అగుటకు ఆసక్తి ఉంటే సంప్రదించగలరు.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in
2) ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ వెబ్ సైట్ : www.freegurukul.org
3) సాయి రామ్ వెబ్ సైట్ : https://sites.google.com/site/sairealattitudemanagement
4) మొబైల్ ఆప్: Free Gurukul

గమనిక: భక్తి,జ్ఞాన,ధర్మ ప్రచారార్థం ఉచితంగా eBook రూపంలో భారత ప్రభుత్వపు డిజిటల్ లైబ్రరీ సహాయంతో ఇవ్వడం జరిగింది. ఇది లాభార్జన దృష్టిలేని ఉచిత సేవ. ఈ సేవలో అంతర్జాలంలోని(ఇంటర్నెట్) లైసెన్సు / కాపీరైటు అభ్యంతరాలు లేనివి అనుకొన్న పుస్తకాలను గ్రహించటం జరిగినది. అనుకోకుండా ఏవైనా అభ్యంతరకరమైనవి ఉన్నచో మాకు తెలుప మనవి, వాటిని తొలగించగలము అని మనవి చేసుకొంటున్నాము.

Website: www.freegurukul.org Mobile App: Free Gurukul email: support@freegurukul.org
Facebook: www.facebook.com/freegurukul Help Line / WhatsApp: 904 202 0123

" మన లక్ష్యం: విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య అనేది ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందరికి అందించబడాలి "

ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ – Free Gurukul Education Foundation

సర్వం పరమాత్మ పాద సమర్పణమస్తు

## భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

## http://www.new.dli.ernet.in



# అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

# నవగ్రహ కీర్తనలు

(శ్రీ ముత్తుస్వామి దీక్షితులవారివి)

*By*

**Sri N. C. PARTHASARATHY,**

*(Lecturer in Indian Music, University of Madras)*


**Srimathi N. C DWARAKA PARTHASARATHY,**

*(Principal, The Madras Sangitha Kalasala)*

టీకా తాత్పర్యములు

కీ॥ శే॥ గాడిచర్ల వాయు జీవోత్తమరావుగారు

*Retd. Pandit.*



ప్రచురణ:

మద్రాసు సంగీత కళాశాల పబ్లికేషన్సు

గోపాలపురం : మద్రాసు-6.

కాపీరైటు] 1961 [వెల : 3·00

SANGEET SASTRA RATNAKARA
Prof P SAMBAMOORTHY, B A., B L.,
*Head of the Department of Indian Music (Retd ),*
*University of Madras.*

116, SANTHOME HIGH ROAD,
MYLAPORE, MADRAS-4.

*Date · 17—3—1961*

The Navagraha Kritis of Muthuswami Dikshitar occupy a unique place in the realm of repertoive of Karnatic Music They are couched in delightful music Their sahityas are of inestimable value Besides being a Sri Vidya Upasaka, Muthuswami Dikshitar was an adept in Jyothisha and Mantra Sastra He has presented in the sahitya of each of these songs the powers and all other features of the planets from the point of view of astrology All those afflicted with the evil powers of planets have sung the songs and obtained relief

In this edition not only are the songs rendered in notation but the meanings are carefully explained The detailed meanings and commentary written for fhe sahityas will help every one to enter into the spirit of the compositions and sing them with reverence

I wish to congratulate the authors of this book (viz) Sri N C Parthasarathy and Mrs. N C Parthasarathy on their new publication and heartily commend it to all students and lovers of Music

P SAMBAMOORTHY

PADMA BHUSHAN
MYSORE VASUDEVACHARYA

KALAKSHETRA,
MADRAS 20
*24th March 1961.*

శ్రీ N. C. పార్థసారథి దంపతులచే రచింపబడిన "నవగ్రహకృతులు" అను గ్రంథమును పరికించితిని. గ్రంథమును అత్యుత్తమ, ఆధ్యాత్మిక సంస్కృత శైలిలో వ్రాయుటయే గాక సంగీతపాఠకులకు సాహిత్యమునం దొక ప్రత్యేక శ్రద్ధాభక్తులు గలుగజేసినందుకు సంతోషము. సాహిత్య అర్థభావ మెరుంగక సంగీతమభ్యసించి పలువుర సమక్షమున తమ సంగీతప్రజ్ఞ జూపువారికి, టీకా తాత్పర్యములతో వ్రాసి ప్రత్యేకసహాయ మొనర్చుటకు ప్రయత్నించిరి శ్రీరామచంద్రమూర్తి గ్రంథకర్తలకు ఆయురారోగ్యసంపదల నొసంగుగాక.

(Sd.) మై. వాసుదేవాచార్య.

---

PADMASREE
SANGEETA KALANIDHI, SANGEETA RATNAKARA
KALAPRAPURNA
**Dr. Dwaram Venkataswamy Naidu**

"DWARAM HOUSE",
B B V Naidu Street,
TRIPLICANE, MADRAS-5
*20th March 1961.*

## "NAVA GRAHA KRITIS"

I have perused the contents of this book The preface deals with some special features of Dikshitar's compositions The notation is simple and correct and helps one to verify or learn with ease One noteworthy feature of the book is the publication of the meanings of words in the immortal Nava Graha Compositions May this book induce literary thirst amongst musicians and music lovers

The versions are quite authentic I heartily commend this book to the Music World.

D VENKATASWAMY

---

రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మ.

చెన్నపట్టణము క్యాంపు
తేది 25-12-1962

సౌభాగ్య శ్రీమంతులు ద్వారకా పార్థసారధి దంపతులు కర్ణాటక సంగీతకళకు చేయుచున్న సేవ సుప్రసిద్ధము. వారు ప్రకటించిన 'గాన కళాబోధిని' కొన్నియేండ్లుగా తెలుగు సంగీత విద్యార్థులకెంతో ఉపకారముగా నున్నది

కర్ణాటసంగీత త్రిమూర్తులలో ఒకరగు మహనీయులు శ్రీ ముత్తుస్వామి దీక్షితులవారి నవగ్రహకీర్తనలు ఇప్పుడు సస్వరముగా వీరు ప్రకటించుచున్నారు కళాదృష్టితో చూచితిమేని అవి అసాధారణ రచనలు. వానికవేసాటి. అందుకుతోడు మంత్ర - జ్యోతిషశాస్త్రమర్మము లెన్నో వానియం దిమిడియున్నవి. వానిని మంత్రములుగా నవగ్రహ ప్రీతికై ఉపాసన చేయువారున్నారు. కాని ఆకీర్తనలు సంస్కృతభాష సామాన్యులకు కొరుకరానిది ఇప్పుడు ప్రతిపదార్థ తాత్పర్యములతో తెలుగుభాషలో వీరు వానిని ప్రచురించుపని చాలా శ్లాఘనీయము. సంస్కృతము తెలియనివారికీ యుపకారము ఎంతో చిరస్మరణీయము. టీక వ్రాసిన శ్రీ గాడిచెర్ల వాయుజీవోత్తమరావుగారు పడిన పరిశ్రమ కొనియాడదగినది.

ఈ దంపతులు ఇట్టి సత్కార్యములింకను ఎన్నో చేయనున్నారు. వారికి నా మంగళాశాసనములు.

రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మ.

# తొలిపలుకు

మా మొదటి గ్రంథము గానకళాబోధినియందు పాఠకలోకము చూపించిన ప్రేమ ఆదరణము మమ్ములను యీ చిన్న గ్రంథము "నవగ్రహ కీర్తనలు - అను నామధేయముతో తెనుగున వ్రాయుటకు ప్రోత్సహించినది.

కొన్ని గ్రంథములు కొన్ని ప్రత్యేక విషయములతో "మద్రాసు సంగీత కళాశాల ప్రచురణములు" క్రింద ప్రచురింప దలచినారము. ఈ గ్రంథము ఆ ప్రచురణములలో మొదటిదే యగును సంగీత త్రిమూర్తులలో నొక్కరగు శ్రీ ముత్తుస్వామి దీక్షితులవారి నవగ్రహ కృతులను గుచ్ఛ కృతులే ఈ పాత్రమగును. ఆ కృతులు పాడుట అలవాటులో కలదు. కాని శ్రీ ముత్తుస్వామి దీక్షితులవారి కృతుల అర్థము చేసికొనుట కష్టసాధ్యము. అందువల్లనే ఆయన రచనలను నారికేళపాకమని పెద్దలందురు. కనుక ఆ కృతుల యొక్క అర్థము తెలిసి భావముతో పాడవలెనని మాకు ఆశ కలిగినది. అందువల్ల మా పినమామగారగు శ్రీ గాడిచర్ల వారయు జీవోత్తమరావుగారిని అర్థము, తాత్పర్యము వ్రాసియిచ్చుటకు వేడుకొంటిమి. వారు ఎంతో సంతోషముతో ఒప్పుకొని ఈ కృతులకు టీకాతాత్పర్యములను వ్రాసి పంపిరి. వారికి ఆరోగ్యము చెడినను విజ్ఞానమునందు అత్యంత అభిలాషవల్లనూ, మామీద అమిత వాత్సల్యమువల్లను టీకాతాత్పర్యములు సులభశైలిలో వ్రాసి పంపిరి బృహస్పతి గ్రహకీర్తన అచ్చయి ప్రూఫులు వచ్చునప్పటికి వారు భౌతిక దేహమును వదలిరి. అందులకు మేమెంతయో చింతిలుచున్నారము. ఈ చిన్న గ్రంథము పూర్తియై వారు దానిని చూచి సంతోషించు భాగ్యము మాకు లేదయ్యెను. వారు గొప్ప పండితులు. వివిధశాస్త్రము లన్వేషించి ఎంతో కష్టపడి మా ఈ చిన్న పుస్తకము వేయుటకు సహాయపడిరి. వారికి మా మనఃపూర్వక నమస్కృతులు.

మమ్ములను ఇటువంటి గ్రంథములను వ్రాయుటకును, ఏ ఏ రీతులలో నుండవలె అని మమ్ములను సరియైన త్రోవలో పెట్టి, ప్రోత్సాహపరచిన మా మామగారగు శ్రీ గాడిచర్ల హరిసర్వోత్తమ రావుగారికి మా సాష్టాంగ నమస్కారములు. వారినికూడ మేము ఫిబ్రవరి 29, '60 న కోల్పోయినాము. అది మా దురదృష్టము. కాని వారిద్దరి ఆశీర్వచనములు మమ్ముల నెప్పుడు విడనాడవు.

మా ప్రత్యేక అభినందనములు శ్రీ వెల్దను ప్రెస్సువారికి. ప్రూఫులు దిద్దడములోనైతే నేమి, అచ్చునకు కొన్ని కొత్త భాగముల చేర్చడమైతే నేమి, అన్నిటికి ఓర్చుకొని మేము వారికెంత తొందర ఇచ్చినను నొచ్చుకొనక ఈ పుస్తకమును సరియైన రీతిలో ప్రచురించినందులకు మా మనఃపూర్వక ధన్యవాదములు.

ఈ గ్రంథమునందు ఏవైన తప్పులున్నయెడల సహృదయులు మాకు తెలియపరచిన రెండవ ముద్రణయందు సర్దుబాటు చేసుకోగలము. ఎప్పటివలెనే పాఠకలోకము యీ చిన్న గ్రంథమును ఆదరించ ప్రార్థించుచున్నాము.

ఇట్లు బుధజన సంగీతరసికవిధేయులు,

**N. C. పార్థసారథి దంపతులు.**

# విషయసూచిక


| సెం. | గ్రహము | వారము | కృతి | రాగము | తాళము | పేజి. |
|---|---|---|---|---|---|---|
| 1 | సూర్య | ఆది | సూర్యమూర్తే | సౌరాష్ట్రి | ధ్రువ | 1 |
| 2 | చంద్ర | సోమ | చంద్రంభజ | అసావేరి | మఠ్య | 12 |
| 3 | అంగారక | మంగళ | అంగారకమాశ్రయామి | సురటి | రూపకము | 28 |
| 4 | బుధ | బుధ | బుధమాశ్రయామి | నాటకురంజి | ఝంపె | 38 |
| 5 | బృహస్పతి | గురు | బృహస్పతే | అఠాణ | త్రిపుట | 41 |
| 6 | శుక్ర | శుక్ర | శ్రీ శుక్రభగవంతం | ఫరజు | అట | 50 |
| 7 | శని | శని | దివాకరతనుజం | యదుకులకాంభోజి | ఏక | 62 |
| 8 | రాహు | — | స్మరామ్యహం | రమామనోహరి | రూపకము | 70 |
| 9 | కేతు | — | మహాసురం | చామరము | ,, | 77 |


# రాగలక్షణములు


1. సౌరాష్ట్రి ... i
2. అసావేరి ... ii
3. సురటి ... iii
4. నాటకురంజి ... v
5. అఠాణ ... vii
6. ఫరజు ... ix
7. యదుకులకాంభోజి ... x
8. షణ్ముఖప్రియ ... xii
9. రామప్రియ ... xiv

# ముత్తుస్వామి దీక్షితులు (1775-1835)

దీక్షితులు గుంపు కృతులు, తక్కిన కృతులే కాక కొన్ని ఇంగ్లీషు మెట్టులలో కూడ రచనలను రచించిరి. వీరి తమ్ముడు శ్రీ బాలుస్వామి దీక్షితులు. వారే ప్రప్రథమమున మనదేశమున ఫిడేలు వాయిద్యమును ఉపయోగించిరి. వారు ఫోర్టు సెంటుజార్జి కోటలోని బ్యాండుమాస్టరు యొద్ద పాశ్చాత్య సంగీతమును అభ్యసించిరి. ఫిడేలు వాయిద్యమును బాగుగా సాధకము చేసినతరువాత మన కర్ణాటక సంగీతమునకు తగినట్లు దానిని శృతిచేసి మన గానసభలలో వాయించుటకును, మన సంగీతమును వాయించుటకును మొదలుపెట్టిరి. ఈ ఫిడేలు వాయిద్య మూలముననే ఎట్టియాపుర సంస్థానములో సంస్థాన సంగీత విద్వాంసుడుగా 1825 లో తీసికొబడిరి. అందువల్లనే శ్రీ ముత్తుస్వామి దీక్షితులుకూడ పాశ్చాత్య సంగీతమును తన తమ్మునియొద్దనుండి విని విని కొన్ని పాశ్చాత్య మెట్టులలోను, కొన్ని పాశ్చాత్య రచనలకే సంస్కృత తెలుగు సాహిత్యములను రచించిరి. వీటికి జతి స్వర సాహిత్యములని పేర్లట. పాశ్చాత్య రచనలకు సంస్కృత సాహిత్యముల రచనలు 14, తెలుగు సాహిత్యములు 6 రచనలు ఉన్నవనియు, అవి 124 సంవత్సరములకు ముందుగా రచింపబడినట్లును, కాగితప్రతులపై వ్రాయబడి ఇప్పటికి కరుకుమాయక ఉన్నట్లునూ, మంచి అందమైన దస్తూరిలో వ్రాయబడి యున్నట్లునూ, ''గురుగుహ'' అనుముద్ర ప్రతిరచనలో కానిపించుచున్నదనియు ప్రొఫెసరు శ్రీ పి. సాంబమూర్తిగారు తమ నిఘంటువులో చెప్పియున్నారు. సంగీత సాంప్రదాయ ప్రదర్శినిలోకూడ ''నోటుస్వరములు'' అను పేరుక్రింద సుమారు 33 రచనలు కానవచ్చుచున్నవి. ఇవి పాడుటకు ఇంపుగా నుండుననియు, వైణిక గాయకులకు తగినవనియు సుబ్బరామ దీక్షితులు ప్రదర్శినిలో నుడివియున్నారు. కాని వీటికి తగిన పాశ్చాత్యరచనలు ఈ పాత్రమునందు పేర్కొనలేదు.

ముత్తుస్వామి దీక్షితులు సమిష్టి చరణములతో కృతులను రచించిరి, వీరే ప్రప్రథములు. మరియు శొల్‌కట్టు స్వరములతో కృతులను రచించుటలో వీరిదే అగ్రతాంబూలము. ఇంకనూ యతి అలంకారములతో అనగా గోపుచ్ఛయతి, స్రోతోవహయతులలో రచనలను రచించుటకు మొదటిదారిని చూపినవారు వీరే. వీరు విలోమ చిట్టస్వరములతో కూడ రచనలను రచించిరి.

వీరు 1775 సంవత్సరము, (మన్మథ సంవత్సరమున) శ్రీ రామస్వామి దీక్షితులు, సుబ్బమ్మ అను దంపతులకు తిరువారూరులో జన్మించిరి. 16 వ సంవత్సరముననే వేదాధ్యయనము, కావ్య నాటకాలంకారము, కౌముదియు, కొన్ని వ్యాఖ్యానములు నేర్చుకొనెను. సంగీతమును అభ్యసించెను. జ్యోతిషము, వైద్యము, మాంత్రికములగు పెక్కు శాస్త్రములందు ప్రజ్ఞను సంపాదించెను

[వీరి తక్కిన జీవితసంగ్రహము మాచే రచింపబడిన గానకళాబోధినిలో జూడగలరు.]

తిరుత్తణి క్షేత్రమునందు సుబ్రహ్మణ్య పంచదశాక్షరీ మహామంత్రము నావృత్తిజేసికొని యుండునపుడు చెంగల్వారాయుడు ఒక మహాపురుషునివలె వచ్చి దీక్షితులను నోరు తెఱువమని చెప్పి, నోరు తెఱువగా నోటిలో కండచక్కెర వేసినట్లును అప్పటినుండి దీక్షితులవారు కృతులు రచింపదొడంగినట్లును తెలియుచున్నది. అప్పటి మొట్టమొదటి రచన మాయామాళవ గౌళరాగములో "శ్రీనాథాది గురుగుహోజయతి" అను ప్రథమా విభక్త్యంత కృతిని రచించినట్లు తెలియుచున్నది.

వీరు తిరువత్తియూరులో నున్న దైవము లందరిపైన రచనలను రచించిరి. మరియు తక్కిన శైవ, వైష్ణవ దేవతలపైనను రచనలు రచించిరి. ఇదిగాక నవగ్రహకృతులు, కమలాంబాన వావర్ణకృతులు, పంచలింగస్థల కృతులు మొదలగు సముదాయ కృతులుకూడ రచించిరి. సాధారణముగా నవగ్రహములు దిక్కులు మూరి స్థాపింపబడి యుండును. కాని తిరువారూరి దేవాలయ ప్రాకారములో నవగ్రహములు ఒకే వరుసలో స్థాపింపబడినాయి. ఈ ప్రతిమలయొక్క ఆకర్షణ ప్రోత్సాహమువల్లనే దీక్షితులు నవగ్రహ కృతులను రచించినట్లు తెలియుచున్నది. ఈ నవగ్రహకృతు సూళాది సప్తతాళములలో రచింపబడినవి.

వీరి ప్రథమావిభక్తి కీర్తనము "శ్రీ నథాది గురుగుహోజయతి" అను మాళవ గౌళ—ఆదితాళకృతిని పరిశీలించి చూచినయెడల పల్లవిలో సరళీవరుస జంట వరుసలున్నూ, అనుపల్లవిలో అలంకారములయొక్క రీతులును కాన్పించుచున్నవి. ఇది ప్రథమకృతి యగుటకున్నూ మాయా మాళవగౌళరాగములో రచించుటయు, రచనలో సరళీ, జంట అలంకారముల రీతులను అతి చాతుర్యముతో మేళవించుటయు దీక్షితులవారి అత్యున్నత పాండిత్యగరిమను చూపెట్టుచున్నవి.

# వారి విభక్త్యంత కృతులు

| విభక్తి | కృతి మొదలు | రాగము | తాళము |
|---|---|---|---|
| 1 ప్రథమా | శ్రీ నథాది గురుగుహో జయతి | మాళవగౌళ | ఆది |
| 2. సంబోధన | శ్రీ గురుగుహమూర్తే | ఉదయరవి చంద్రిక | రూపకం |
| 3. ద్వితీయా | మానసగురుగుహ | ఆనందభైరవి | రూపకం |
| 4. తృతీయా | శ్రీ గురుణాపాలితోస్మి | పాడి | రూపకం |
| 5. పంచమీ | గురుగుహాదన్యం | బలహంస | ఝంపె |
| 6 షష్ఠి | శ్రీ గురుగుహస్య | పూర్వి | మిశ్రఏక |
| 7. సప్తమీ | గురుగుహస్వామిని భక్తింకరోమి | భానుమతి | ఖండ త్రిపుట |

ఆ దేవస్థాన ప్రాకారములో ఒకచోట త్రికోణాకృతిలో ఇమిడియున్న వినాయక విగ్రహమున్నది. ప్రణవస్వరూపములో కూడ నున్నారు. "వాతాపి" అను హంసధ్వని కృతి ఇక్కడి గణపతిని సంబోధించి రచించిన రచనయే. కమలాంబా ఆలయములో ఆదేవి ఈశాన్యదిశ ముఖముగా నున్నది. రాత్రి వేళలందు దీక్షితులు వారు ప్రాకారమూలలో ద్వారమునకుదగ్గర సుమారు $\frac{1}{2}$ ఫర్లాంగు దూరములో వీణ వాయించుచు దేవియొక్క దీపారాధన తిలకిస్తూ ఉండేవారట. ఆచోటునుండి దీపారాధన చేసినయెడల దేవిని స్పష్టముగా చూడ వచ్చును. ఆదేవీ దర్శనభాగ్యమే వారిని కృతకృత్యులను చేసెను. ఈ దేవాలయములో పంచముఖ వాద్యమనునది యున్నది. పెద్ద హండాలాంటిది. పంచ లోహములతో చేయబడినది. పైభాగమున ఐదు తలలున్నాయి. ఒక్కొక్క ముఖము మీద తోలు బిగింపబడినది. ఒక్కొక్క ముఖము ఒక్కొక్క శృతినిచ్చును. ఇవి రెండుచేతులతో వాయించవలయును. ఇవి సామగాన క్రమములోనున్నవి. శుద్ధ మద్దళం జోడుగా దీనిని వాయింతురు. ఇది వాయించుటకు దీక్షితులవారికే హక్కు వారే వాయించవలయునని చట్టము. ఇప్పటికి ఆ వంశీయులే వాయించుట మేము వినియున్నారము

దీక్షితులవారి గృహముండినచోట ఇప్పుడు చిన్న మంటపము కట్టబడి యున్నది. సంగీత త్రిమూర్తి ఉత్సవము అని ఎటేటా ఆమండపమున జరుపబడు చున్నట్లు తెలియుచున్నది.

## దీక్షితులవారి ముఖ్యశిష్యులు

తిరుక్కాడయూరు భారతి, ఆవడయూరుగుడి వీణ వేంకటరామయ్య, తేవూరు సుబ్రహ్మణ్యయ్య, తిరువారూర్ తంబియప్పడు, తంజావూరు పొన్నయ్య, వడివేలు, కొరనాడు రామస్వామి, తిరువళుందూరు బిల్వవనం, తిరువారూర్ అయ్యాసామి, తిరువారూరు కమలము, వళ్లలూరుగుడి అమ్మణి.

శ్రీః

# ౧. సూర్యగ్రహః

సౌరాష్ట్రరాగము - ధ్రువతాళము

పల్లవి : సూర్యమూర్తే నమోఽస్తుతే సుందరఛాయాధిపతే

అనుపల్లవి : కార్యకారణాత్మక జగత్ప్రకాశ సింహరాశ్యాధిపతే
ఆర్యవినుత తేజః స్ఫూర్తే ఆరోగ్యాదిఫలదకీర్తే.

చరణం : సారసమిత్ర మిత్ర భానో సహస్రకిరణ కర్ణసూనో
క్రూరపాపహర కృశానో గురుగుహమోదిత స్వభానో.
సూరిజనేడిత సుదినమణే సోమాదిగ్రహశిఖామణే
ధీరార్చిత కర్మసాక్షిణే దివ్యతర సప్తాశ్వరథినే.
(దివ్యతరసప్తస్వరరథినే)
సౌరాష్ట్రార్ణ మంత్రాత్మనే సౌవర్ణస్వరూపాత్మనే
భారతీశ హరిహరాత్మనే భుక్తిముక్తి వితరణాత్మనే.
సూర్యమూర్తే నమోస్తు.

## అర్థము

శ్రీ ముత్తుస్వామి దీక్షితులవారు, సవితృమండల మధ్యవర్తి శ్రీమన్నారాయణమూర్తిని, భగవానుని, సోమాదిగ్రహ శిఖామణిం గూర్చి

"సూర్యమూర్తే నమోస్తుతే సుందరఛాయాధిపతే" అను 'సూర్యగ్రహ' కృతిని రచించిరి. ఇందు, త్రికరణశుద్ధికై ఆవాహనము, ధ్యానము, ఆత్మార్పణము అను మూడు ఘట్టములు ద్యోతక మగుచున్నవి. ఆవాహనము వాచాసంబోధనారూపము, ధ్యానము రూపగుణ శీలాదులన్ మనమునం గీలింపన్ జేయు జపనము, తదుపరి నమస్కారణము ద్వారా ఆత్మార్పణము.

## ౧. ఆవాహనము

సూర్యమూర్తే.

సూర్య=సూర్యుని (లోకమును మేల్కొలిపి తమ తమ వ్యాపారములందు ప్రేరేపించువాని) మూర్తే=ఆకృతి నుండువాఁడా!

సుందర ఛాయాధిపతే —

(I) సుందర=(సుం = తాపమును, దర = పోగొట్టు) మనోహరమైన, (ఛాయా+అధిపతే) ఛాయా=ఛాయాదేవిని (కి) నీడను (కు) అధిపతే=ఏలువాఁడా (నియామకుఁడా)

(II) సుందర=(సుం=అజ్ఞానమును, తిమిరమును, దర=నశింప జేయునది - సుందర) సంజ్ఞకు (సమ్యక్ జ్ఞానమునకు), ఛాయా = ఛాయకును, అధిపతే= నియామకుఁడా!

[సంజ్ఞాదేవియు, ఛాయాదేవియు వీరిర్వురు సూర్యుని భార్యలని పురాణ ప్రసిద్ధి]

కార్య కారణాత్మక —

కార్య = { I. జగత్సృష్ట్యాది / II. యజ్ఞయాగాది } కార్యములకు కారణ+అత్మకా = ప్రధానమైన (మూల) కారణమైనవాఁడా!

[ఇందున పరమాత్ముని విశ్వసృష్టి కర్తృత్వము సూచితము]

జగత్ప్రకాశ —

జగత్ (సృజింపబడిన, వెలినిడబడిన) జగమును (నకు), ప్రకాశ=

(I) (స్థిత్యున్నతులగూర్చి) వికాసమందఁజేయువాఁడా!

(II) వెలుఁగునిడువాఁడా! వెలయించువాఁడా!

[ఇందున పరమాత్ముని విశ్వస్థిత్యున్నతి కర్తృత్వము సూచితము]

సింహరాశ్యాధిపా —

(సింహరాశి+అధిపా!)

సింహ=(I) లయమునందించు, రాశి=వర్గము(నకు) (వర్గమును) (II) సింహమను, రాశి=రాశికి (రాశిని); అధిపా!=నియామకుఁడా! నడపువాఁడా!

[ఇందున పరమాత్ముని లయ కర్తృత్వము సూచితము].

ఆర్యవినుత తేజఃస్ఫూర్తే :—

ఆర్య=(I) వాలఖిల్యాది దేవర్షులచేత

(II) ఉత్కృష్టమైనట్టియు

వినుత=విశేషముగ పొగడబడు, తేజః=(I) పరాక్రమమును (II) ప్రకాశమును, స్ఫూర్తే, = (ఉపాసకునికి), స్ఫురింపజేయువాఁడా! (II) వెలయించువాఁడా!

ఆరోగ్యాదిఫలదకీర్తే —

(ఆరోగ్య+ఆది, ఫల, ద, కీర్తే)

ఆరోగ్య = ఆధివ్యాధిరూపమైన రుగ్మతలేమి, ఆది = మొదలైన ఫల=(ఉపాసకుని కభీప్సితమైన) భోగభాగ్యములను, ద=ఒసంగువాఁడు (అను)కీర్తే=ఖ్యాతికలవాఁడా!

[ఆరోగ్యము, ఐశ్వర్యము మొదలైన శ్రేయములగోరి భక్తులు సూర్యునుపాసించుట లోకప్రసిద్ధము.]

సారసమిత్ర :—

సారస=(I) బెగ్గురుపక్షులకు, మిత్ర=చెలిమికాఁడగు, హంసా! (అనగా, అజ్ఞాన (తిమిర)ము నడంచువాఁడా! 'హంస' నామక భగవానుఁడా! (బెగ్గురు పక్షులును అంచలును కొలకులందు సైయ్యమున నుండుటచే 'హంస' అనునది సమాసమునకు తాత్పర్యార్థము) 'హంస' అని 'సూర్యు'నికి పర్యాయ నామము.

(II) కమలములకు, మిత్ర=చెలికాఁడా! కమలములను వికసింపజేయువాఁడా!

[సూర్యరశ్మి సోకగ కమలములు వికసించుట స్వభావసిద్ధము.]

మిత్ర —

(సమస్త భూతములయెడను) స్నేహము నెఱపువాఁడా!

భానో —

ప్రకాశించువాఁడా!

సహస్రకిరణ .—

సహస్ర

(I) అనేకముగ, కిరణ=(తన ప్రభావము జగమున) నెఱపుకొనువాఁడా!

(II) అసంఖ్యాకములైన జ్యోతిః కిరణములు (మయూఖములు) గలవాఁడా!

కర్ణసూనో :—

కర్ణ=దాన శౌండుఁడు, జగదేకవీరుఁడు, నగు పేర్వడసిన కర్ణుని (కుంతీదేవి యందు) సూనో !=కుమారునిగ బడసిన వాఁడా !

(కర్ణు నంతటి కొమరుం గాంచిన తండ్రి యెట్టి ఔదార్య వీర్యములు గల వాఁడై యుండవలయు ! ! తాన భక్తోపాసకుల తాపత్రయాదులం జెండాడి, ప్రసన్నతఁ వారికి ముక్తిసుఖప్రదాత యగు వాఁడా ! అని ధ్వని.

క్రూరపాపహరా —

(I) క్రూర=ఉగ్రమైన, పాప = పాపముగలవారిని, హరా = నాశ మొనర్చువాఁడా !

[లోకమున పాపుల నిగ్రహించి పుణ్యుల నిల్పువాఁడా !]

(II) క్రూర=(తన యుపాసకులకు) భయంకరమైన, పాప=అనిష్టకర్మ ఫలములను, హరా ! = హరించువాఁడా !

కృశానో .—

(ఉపాసక లోకమున కేర్పడు ననిష్టపుంజములను చిమ్మచీకటులను తన జ్వాల ప్రభలఁ) సన్నగిలఁ జేయువాఁడా ! అగ్నీ !

[సూర్యగ్రహమునకు "అగ్ని" అధిదేవత, కాన ఆవాహనక్రమమునఁ సూర్యగ్రహముతోపాటు అగ్నినికూడ నేకముగ జంటించి పల్కుట.]

గురుగుహామోదిత స్వభానో :—

(గురు, గుహ+ఆమోదిత, స్వభానో !)

(I) గురు=సుజ్ఞానమిడు పెద్దల ప్రాజ్ఞుల, గుహ=ఎదలో, (హృదయ మందు, ఆమోదిత=వికాసమందిన, స్వభానో = ఆత్మప్రకాశము గలవాఁడా ! ఆత్మజ్యోతీ !

(II) గురు=గొప్ప, విశాలమైన, గుహ=గిరిదరీకుహరములందుగూడ, ఆమోదిత=వికాసమందిన, స్వభానో=నిజకాంతి (ప్రతిఫలించు వెలుఁగు) కలవాఁడా !

సూరిజనేడిత —

(సూరి, జన+ఈడిత) సూరిజన=పండిత వర్గముచేత, ఈడిత=స్తుతింప బడువాఁడా !

సుదినమణే :—

సుదిన=మబ్బులులేనట్టి, వైదిక కర్మలకు యోగ్యమైనట్టి పగటికి, మణే!= మణివలె నలంకారమై యలరారువాఁడా !

[మేఘచ్ఛన్న దినము దుర్దినము; అది వైదికకర్మల కాస్పదముండని దినమని తెలియనగును.]

సోమాదిగ్రహ శిఖామణే :—

(సోమ+ఆది, గ్రహ, శిఖామణే !) సోమ=చంద్రుఁడు, ఆది=మొదలైన గ్రహ=గ్రహములకు, శిఖామణే=తలమానికమై వెలుంగువాఁడా !

ధీరార్చిత !

(ధీర+అర్చిత) ధీర=ధృఢ సంకల్పులైనవారిచే, అర్చిత=పూజింపఁ బడువాఁడా!

## ౨. ధ్యానము

కర్మసాక్షిణే .—

కర్మ=సకలలోక కర్మఫలములను, సాక్షిణే=శోధించు పరమశక్తిగల (నీ) వానికొఱకు.

దివ్యతరసప్తాశ్వరథినే ·—

(I) (దివ్యతర, సప్త+అశ్వ, రథినే) దివ్యతర=అన్నిటికంటె మిక్కిలి ప్రకాశించు, సప్త=ఏడు అశ్వ=గుఱ్ఱములుగల (పూన్చిన), రథినే=రథముగల వాని కొఱకు.

(II) (దివ్యతర, సప్తాశ్వ, రథినే) దివ్యతర=అన్నిటికంటె మిక్కిలి ప్రకాశించు, సప్తాశ్వ='సప్తాశ్వ'మను పేరిటి (యొంటి) గుఱ్ఱమును బూన్చిన, రథినే=రథముగలవాని కొఱకు - [అని ఈ రెండర్థములు పురాణప్రసిద్ధములు]

(III) (పాఠాంతరము) దివ్యతర సప్తస్వరరథినే.

దివ్యతర, సప్త, స్వర, రథినే - దివ్యతర=కడుంగడు పైకెగయు, సప్త స్వర = ఏడు షడ్జాది (స, రి, గ, మ, ప, ధ, ని - అను) స్వరముల (యొక్క), రథినే=మూలస్థానము (కలవాని) ననుండు వాని కొఱకు—

[ఇది కేవలము నాదబ్రహ్మోపాసకుల పాఠము. దీనిం దెలియ నీ క్రింది శ్లోకములు అనువైయుండును :—

శ్లో॥ ఆత్మా వివక్షమాణోఽయం మనః ప్రేరయతే, మనః।
దేహస్థవహ్నిం మాహంతి స ప్రేరయతి మారుతం॥

*　　*　　*

శ్లో॥ బ్రహ్మగ్రంథిస్థితో నాదః క్రమా దూర్ధ్వపదే చరేత్ ।
నాభిహృత్కంఠ మూర్ధ్నాస్యే ష్వావిర్భవతి స ధ్వనిః॥

* * *

శ్లో॥ నకారం ప్రాణనామానం దకార మనలం విదుః ।
జాతః ప్రాణాగ్ని సంయోగాత్ తేన నాదోఽభిధీయతే॥]

సౌరాష్ట్రార్ణమంత్రాత్మనే —

(సౌరాష్ట్ర + అర్ణ, మంత్ర + ఆత్మనే) (1) సౌరాష్ట్ర (సురాష్ట్రలు = యోగులు, సౌరాష్ట్రము=యోగుల హృదయము) = యోగులయెడలన్, అర్ణ = భక్తియనెడి సంద్రమునన్ మంత్ర=రహస్యమైన (దాగిన) ఆత్మనే = రూపము గలవానికొఱకున్ [భగవానుఁడు భక్తినిరూఢమైన యోగిహృత్ ధ్యానగమ్యుఁడని ప్రసిద్ధి]

(11) సౌరాష్ట్ర+అర్ణ - అర్ణ=సముద్రమువలె (విశాలమైన) సౌరాష్ట్ర= శ్రీగిరికి దక్షిణప్రాంతమున గలవారికి, మంత్రాత్మనే=మంత్ర స్వరూపుడైనవాని కొఱకున్.

[భారతావని భాగములు సౌర, సావన, చాంద్రములని దైవజ్ఞుల మతము. అందుసౌరము శ్రీగిరికి దక్షిణప్రాంతము. ఇందువ్యవహారసిద్ధము సౌరమానము - గోదావరికి దక్షిణము శ్రీగిరికి నుత్తరమునగల ప్రాంతము 'చాంద్రము' - ఇందు వ్యవహారమున గలది చాంద్రమానము. ఇట్లే ఔత్తరాహులది-'సావనప్రాంతము'- యజ్ఞయాగాదుల కనువగు ప్రాంతమని సనాతన ప్రసిద్ధి వడసినది. ఇందు బార్హస్పత్యమానము ప్రజలకు వాడికలో గలదు.]

సౌవర్ణ స్వరూపాత్మనే —

(సౌవర్ణ, స్వరూప+ఆత్మనే) సౌవర్ణ=మంచి వన్నెగల (పద్మద్యుతిగల) స్వరూప=నిజరూపమునన్, ఆత్మనే=(అ సంమంతాత్ తమతీతి ఆత్మా - తస్మై) అంతట వ్యాప్తిజెందువాని కొఱకున్, (శబ్దవృత్తినిబట్టి ఈ యర్థము.)

భారతీశ హరిహరాత్మనే —

(భారతీ+ఈశ, హరి, హర+ఆత్మనే) భారతీ=భా=ప్రకాశముగలట్టి, రతి=తనకు రమింప స్థానమైనట్టిదియూ నగుజగమునకు (ను),-సరస్వతికి(ని), ఈశ= వ్యాపింప) (వెలయింప) సమర్థుఁడైన సత్త్వనిష్ఠుఁడు, భారతీశుఁడు = బ్రహ్మ,

హరి=రజోగుణ నిష్ఠుడై పాపాద్యనిష్టముల హరించు(చుఁ జగమునకు స్థిత్యన్నతికర్తయగు) వాఁడు - హరి (విష్ణువు)

హర=తమోగుణనిష్ఠుడై జగముం దన రౌద్ర ప్రభావముచే గప్పి పుచ్చు వాఁడు - హరుఁడు (రుద్రుఁడు)-

ఇట్లు భారతీశ (బ్రహ్మ) హరి (విష్ణు) హర (రుద్రు)డు (అయి), ఆత్మనే= అంతట వ్యాప్తి బొందినవాని కొఱకుఁ.

[ప్రాతఃకాలమున సూర్యుడు బ్రహ్మ స్వరూపి, మధ్యాహ్నమున హర స్వరూపుఁడు, సాయంసమయమున (విష్ణు) హరి స్వరూపుడని శ్రుతిస్మృతులు]

భక్తిముక్తివితరణాత్మనే —

భక్తి=(లోకమునకు) భగవంతుని గొల్చు సంకల్పాదికార్యములను
ముక్తి=అనిష్టసంసార బంధములనుండి వీడుకోలును,
వితరణ = ప్రసాదించునెడ, ఆత్మనే = మనస్కరించువాని (మనస్సుగల వాని) కొఱకుఁ,

## ౩. ఆత్మార్పణము

తే = ఇట్టి నీకొఱకు
నమః = నమస్కారము.

## తాత్పర్యము

పల్లవి —

లోకమును మేల్కొలిపి ప్రాణికోటిని తమ తమ వ్యాపారములందు ప్రేరేపించువాఁడవు. చీకటిని, అజ్ఞానమును, పోద్రోలి వెలుఁగును, సమ్యక్ జ్ఞానమును, లోకమునకుఁ బ్రసాదించు శక్తిస్వరూపుఁడవు; శ్రీ సూర్యభగవానుఁడవు - ఇట్టి స్వరూపునికి నీకు నమస్కారము.

అనుపల్లవి —

తా. యజ్ఞయాగాది క్రతువులే కాక జనుల (ప్రాణుల) సమస్త కార్యములు గలుగఁజేయు నాదికారణమవు; నీవు గలుంగఁజేసిన కార్యకలాపమున లోకమును (జగమును) వెలయించి యేడించువాఁడవు; వాలఖిల్యాది ఋషులెల్లంగి

స్తుతించు నీ ముత్తెఱంగులగు శక్తిని ఉపాసకులకు స్ఫురింపఁజేసి (=తోషించి) వారి ఆధి వ్యాధి సంకటములఁ బోకార్చి ఆరోగ్యాది భోగముల గల్పించువాఁడవని లోకఖ్యాతి నందినవాఁడా!

చరణము :—

తా. కమలముల వికసింపఁజేయువాఁడవు; హంసనామకుఁడవు; సమస్త భూతములయెడ స్నేహము పాటించి, జగము నెల్లెడఁ నీ ప్రభావమును వెలుంగును సెఱపువాఁడవు; దానశౌండుని జగదేకవీరుని కర్ణుని తండ్రివియై, స్వయముగ నుపాసకుల తాపత్రయాదులం జెండాడి, ప్రసన్నుఁడవై వారికి ముక్తిసుఖ ప్రదాతవైనవాఁడా!


పాపమూర్తులఁ నిగ్రహించి లోకమునఁ బుణ్యుల నిల్పువాఁడవు; నగ్నికీలలచే ననిష్టములఁ (కల్మషాదులఁ) దహించువాఁడవు; నిర్ధూతకల్మషులైన ప్రాజ్ఞుల హృదయ సీమలందు వికాసమందు పరంజ్యోతీ!

పండిత వర్గముచేత స్తుతింపఁబడువాఁడవు; వైదికకర్మలకు యోగ్యమైనట్టి మేఘచ్ఛన్నముగాని దినమున నాకసమున మణివలె వెలుంగువాఁడవు; చంద్రుం దొట్టి గ్రహములకు తలమానికమైనవాఁడా!

కనుక, దృఢసంకల్పులచేత పూజలందునట్టియు; సకలలోక కర్మఫలముల శోధించు పరమశక్తిగలట్టియు; ("కడుంగడు పైకెగయు నేడు షడ్జాది స్వరములకు మూలస్థానమున నుండునట్టియు" అనునది నాదోపాసకుల పారమునకు తాత్పర్యము). శ్రీగిరికి దక్షిణ ప్రాంతమున (సౌరాష్ట్రమున) నుండువారికి మంత్రమూర్తియైనట్టియు; (భక్తి నిరూఢులైన) యోగుల వికాల హృదయములఁ డాగిన రూపముగలట్టియు; పద్మద్యుతిగల నిజరూపముతో నంతట వ్యాప్తినొందినట్టియు; జగమును వెలినిడు (సృజించు) బ్రహ్మరూపమును ప్రాతఃకాలమునను, పాలించు విష్ణుస్వరూపమును సాయంతనమునను, హరించు రుద్రమూర్తిని మధ్యాహ్నమున నంతటఁ వ్యాప్తిం బడసినట్టియు; లోకమునకు, భగవంతుని గొల్చు సంకల్పాది కార్యములను, (యజ్ఞయాగాదిక్రతువులు తపోనిష్ఠాదులను), అనిష్టములనుండి సంసారబంధములనుండి వీడుకొల్పును, ప్రసాదించునట్టి నీకొఱకు నమస్కారము.

$^{*}$ని = కైసికినిషాదము (అన్యస్వరము)

| $1_4$ | 0 | $1_4$ | $1_4$ |
|---|---|---|---|
| పల్లవి | | | |
| దె 1 వే 2 ద్రే 3 ద్రే | దె ఉ | దె 1 ద్రే 2 ద్రే 3 ద్రే | దె 1 ద్రే 2 ద్రే 3 ద్రే |
| 1. ప మ - ద ప - ప మ - గ మ | మ గ సా - రీ | రి గ - రి స స ని సా రి స | ని స - స ని ధా - ధ ని* ధ ప |
| సా . . . ర్య . మా . | . . . . . | రే . . . న . మో . | . . స్తు . . తే . . . |
| ధా - నీ - సా రి స - ని స రి స | రీ - ; | గా - ; - మా, ద - సా, మ | మ గ సా - రీ - స రి - గ మ |
| సు ం . ద . . ర . . | . . | ఘా . యా . , | ధి . . ప తే . . |
| 2. పా, ద - ద నీ* ద - పా, మ - గ మ | మ గ సా - రీ | రి గ - రి స - స ని - సా రి స | ని స - స ని ధా - ధ ని* స ప |
| సా . . . . ర్య మా . | . . . . | రే . . . న . మో . . | . . స్తు . . తే . . . |
| ధా - నీ - సా రి స - ని స రి స | రీ - ; | గా ; - మా, ద - ద పా మ | మ గ సా - రీ - స రి - గ మ |
| సు ం . ద . . ర . . | . . | ఘా . యా . . . . | ధి . . ప తే . . . |
| పా, ద - ద నీ* ద - పా, మ - గ మ | మ గ సా - రీ | రి గ - రీ - సా - ; | ; - , - ; - , ॥ |
| సా . . . . ర్య . ము . | . . . . | రే . . . . | . - ; - ; - ; ॥ |
| అనుపల్లవి | | | |
| మా - , గ - మా, ప - గ మ | మ గ సా - రీ | మా, గ - మా - పా - ప మ | ని* ద - పా - ; - పా, ద |
| కా . ర్య . కా . | . . . ర | జా . . త్మ క | జ . గ త్ప్రి . |



| $1_4$ | 0 | $1_4$ | $1_4$ |
|---|---|---|---|
| ద 1 ద్రు 2 ద్రు 3 ద్రు | ద ఉ | ద 1 ద్రు 2 ద్రు 3 ద్రు | ద 1 ద్రు 2 ద్రు 3 ద్రు |
| ప పు - ద ప - ప మ - గ మ<br>నూ. . . రి . జ . | మ గ సా - రీ<br>నే . . . | మ గ - మా - పా దా<br>డి . త సు ది | ని సి సి ని దా - ద నీ ద-పా<br>న . మ . . ణే . . . |
| గా - ; - మా -, ప<br>సో . . . | మ గ సా - స రి<br>ది . . . | గా - మా - పా- ప మ దా<br>గ హ శి ఖా | ;-స ని గి రి - రి సి సా- ;<br>. మ . . ణే . . |
| రి సి - రీ - సా - , ని<br>ధీ . . రా . . | రి రి-సా<br>ర్చి . త | ద రి సి ని - దా - రీ - సా రి సి<br>క . . . . ర్మ సా . . | ని సి - సి ని దా- ద నీ ద-పా<br>. . క్షి . . ణే . . . |
| ప మ - ద ప - ప మ - గ మ<br>ది . . . వ్య . త | గ స - రీ<br>ర . . | ని స - ; స ని - ధా - ని స<br>స . . స్తా . . శ్వ . | రీ - రి ప మ ప - మ గ సా - రీ<br>ర ది . . . నే . . . |
| మధ్యమకాలసాహిత్యం | | | |
| సా - స ని ధా - రి స - రి / స<br>సా రా . . ప్టార్ ణ మ | రి గ - మ గ<br>న్ / తా . త్మ | మా, ప - మ గ సా - రీ - రీ<br>నే . సా . . వ ర్ణ | గ మ - , ప -, ద - పా<br>స్వ రూ పా త్మ నే |
| దా - రి సి -, రి - సి రి<br>భా ర తీ శ హరి | గి షు రీ - , సి<br>హ . రా త్మ | సిని దా-దాదరి-సా / సని-దాపా<br>నే . . భు . . క్తి / ము . . క్తి | మ ద - ప / ప ప - మ గ రీ - గ మ<br>వి త ర / ణా . . . త్మ నే<br>(సూర్య॥) |

శ్రీః

# ౨. "చంద్రం భజ"

అసావేరిరాగము - మఠ్యతాళము.

పల్లవి : చంద్రం భజ మానస - సాధుహృదయ సదృశం ॥

అనుపల్లవి . ఇంద్రాది లోక పాలేడిత తారేశం

మద్యమకాల సాహిత్యం : ఇందుం షోడశకలాధరం నిశాకరం
ఇందిరా సహోదరం సుధాకర మనిశం ॥ (చంద్రం)

చరణం శంకరమౌళి విభూషణం - శీతకిరణం చతుర్భుజం
మదన ఛత్రం క్షపాకరం వెంకటేశ నయనం
విరాణ్మనోజననం - విధుంకుముద మిత్రం
విధి గురుగుహ వక్త్రిం

మద్యమకాల సాహిత్యం శశాంకం - గీష్పతే శాపానుగ్రహపాత్రం -
శరచ్చన్ద్రికా ధవళప్రకాశగాత్రం
కంకణకేయూర హార మకుటాదిధరం -
పంకజరిపుం రోహిణీ ప్రియకరచతురం ॥
(చంద్రం)

చంద్రం :—లోకము నాహ్లాదపఱచువానిని, చంద్రుని.

భజ —కొల్వుము.

మానస .—ఓ మనసా!

సాధుహృదయసదృశం —

సాధు = సత్సంకల్పుల (పుణ్యుల) హృదయ = డెందముతో, సదృశ = సమానమైనవానిని, అనగా సత్సంకల్పములపలన హృదయము నిష్కల్మషమై వెలుంగునట్లు కన్పించువానిని,

ఇంద్రాదిలోకపాలేడితం .—

(ఇంద్ర+అది, లోకపాల+ఈడితం) ఇంద్ర = దేవేంద్రుడు, అది=మొదలగు, లోకపాల=దిక్పాలురచే, అనగా అగ్ని, యముడు, నైర్ృతుడు, వరుణుడు, వాయువు, కుబేరుడు, ఈశానుడు - అనువారిచేత, ఈడితం = స్తుతింపబడువానిని (పూజలందువానిని), (తమ కమృతము, ప్రాశింపనిడునుఁ గాన)

తారేశం —

(తారా+ఈశం) (I) తార=తారలలో (అనగా చుక్కలలో) ఈశం = పెద్దయైనవానిని, సమర్థుడైనవానిని,

(II) తారా=బృహస్పతి (దేవతల గురువైనవాని) భార్యతారకు-ఈశం = అధినాథుఁడైనవానిని, (చంద్రుఁడు గురుతల్పగుండని పురాణ ప్రసిద్ధి.)

ఇందుమ్ ·—

మంచున లోకమును దడుపువానిని,

షోడశకళాధరం ·

(షట్+దశ, కళాధరం), షోడశ=పదునాఱు, కళా=కళలను, ధరం= పూనినవానిని,

నిశాకరం —

(నిశా + ఆకరం), నిశ = లోకంపు వ్యాపారముల నన్నింటిని సన్నగిలఁ జేయునది, రాత్రి ; రాత్రికి, ఆకరం = ఆశ్రయమైనవానిని,

ఇందిరా సహోదరం .—

(ఇందిరా, సహ+ఉదరం) ఇందిరా = లక్ష్మికి, సహోదరం = తోఁబుట్టువైనవానిని-(దేవదానవులు పాలకడలిం ద్రచ్చునపు డమృతము పుట్టుటకు ముందు లక్ష్మియు, చంద్రుడు మొదలైనవారును పుట్టిరను పురాణ ప్రసిద్ధినిఁబట్టి, శ్రీ మహాలక్ష్మికి చంద్రుఁడు సహోదరుఁ డైనాఁడు.)

నిశాకరం —

(నిశా+కరం) నిశా=స్వప్నములను, కరం = కల్గించువానిని,

శంకరమౌళి విభూషణం —

(I) శంకర=శివుని, మౌళి=జటాజూటమందు, విభూషణం=అలంకారమైన వానిని, (సముద్రమథనావసరమునం దొల్త నుద్భవించిన హాలాహలమును శివుడొడిసిపట్టి తన యంతర్బహిర్లోక ప్రజారక్షణ దీక్షఁ మ్రింగి కుత్తుకం జేర్చి పెట్టెను. తద్విషాగ్ని జ్వాలల తాపమడంచుటకో యన దేవతల కోరికఁ చంద్రుడాతని మౌళిఁ గంగకు సహచరుండై తలమానికమై నిల్చెనని, పురాణగాథ)

(II) శం = నెమ్మదిని (శాంతిని) కర = కూర్చునట్టి యన్నింటను, మౌళి విభూషణం=తలమానికమైనవానిని,

శీతకిరణం —

(I) శీత=చల్లని, కిరణం=కిరణములు (మయూఖములు) గలవానిని.

(II) శీత = చల్లందనమును (మంచును) కిరణం = (లోకమంతటఁ) వెదజల్లువానిఁ.

చతుర్భుజం ·

(చతుర్+భుజం) చతుర్=నాల్గు, భుజం=భుజములు (హస్తములు) గలవానిఁ - [ఈ నాల్గింట నొక్కటి తన్ను గొల్చువారికి వరదమైనది (వరములొసంగునది), రెండవది గదఁ బూని వారి భయముల హతమార్చునది; తక్కుంగల రెండును దండమును (దుడ్డుకఱ్ఱను) పట్టినవి]

మదనఛత్రం —

(I) మదన=మన్మథునికి, ఛత్త్రం = అధికారలాంఛనమైన తెల్లగొడుగైన వానిఁ.

(II) మదన=(తన యుపాసకులఁ) తొందరపెట్టు మన్మథునికి, ఛత్రం=కప్పిపుచ్చు (మఱుగుపఱచు) సాధకమైన (ఆ మన్మథుని బారినుండి రక్షించు) వానిఁ-

క్షపాకరం .—

క్షపా=వెన్నెలరాత్రిని, కరం=కల్గించువానినిన్.

వేంకటేశనయనం —

(వేం,కట + ఈశ నయనం). వేం = పాపమును, కట=అడంచువారిలో, ఈశ = మేటియైన (సమర్థుడైన) వానికి, నయనం = కన్నుగా నుండువానినిన్, [వేంకటేశుడు భగవానుడు పరమపురుషుఁడు - చంద్రసూర్యు లాతని రెండు కండ్లనియు, భక్తులన్, పాపౌఘముల నుగ్రమైన సూర్యనేత్రమున నిర్దహించి, చల్లని చంద్రకటాక్షమున నాదరించుచుండు నని శ్రుతి ]

విరాణ్మనోజననం —

(విరాట్ + మనః+జననం). విరాట్=విరాట్స్వరూపియగు నా పరమ పురుషునికి, మనః = మనస్సునందు, జననం = పుట్టుకకలవానినిన్. [చంద్రుఁడు పరమ పురుషునికి మనస్సునుండి పుట్టెనని శ్రుతి పురుషసూక్తము.]

విధుం —

వి=విశేషముగ, (దేవతలచే) ధుం = పానముజేయబడు వానినిన్, ..... [అమృతమయుఁడు చంద్రుఁడు. అమృతము దేవతల ఓగిరము. కాన వారీతనిని పానముజేయుదురని పురాణప్రసిద్ధి.]

కుముదమిత్రం .—

(I) కుముద = కలువలకు, మిత్రం = హితుడైనవానినిన్. [చంద్ర దర్శనమున కలువలు వికసించుట స్వభావసిద్ధము.]

(II) కుముద - కు = కుత్సితమైన, ముద = (విప్రలంభులుకాక) శృంగార రసానుభావితులైన స్త్రీ పురుషులకు; మిత్రం=స్నేహితుఁడైనవానిన్. [శృంగార రసోద్దీపనుఁ డౌటన్ జేసి.]

విధిగురు గుహావక్త్రం —

(I) విధి = పూర్వకర్మఫలరూపమున [అనగా తనకు బృహస్పతి యిడిన శాపఫలమున] నేర్పడిన గురు = (తారకాసురుం జంపి దేవతానీకముం బ్రోచి) గొప్పవాఁడైన, గుహావక్త్రం —గుహ = షణ్ముఖుని, వక్త్రం = తెల్లనికళ కళలాడు ముఖమువంటి ముఖము గల వానినిన్; గురుతల్పగమనమున శాపము; అందున వెలవెలలాడిన మోముగలవానిన్. [అనగా షణ్ముఖుని ముఖమువలె చంద్రుని మోము గూడ శ్వేతిమమని యెఱుంగనగును.]

శశాంకం —

(శశ + అంకం) శశ = కుందేటి, అంకం = మచ్చగలవానిని [చంద్ర బింబమున కుందేటిమచ్చ ప్రత్యక్షసిద్ధము.]

గీష్పతిశాపానుగ్రహపాత్రం —

(గీ . + పతి, శాప+అనుగ్రహ పాత్రం] గీష్పతి = బృహస్పతియొక్క, శాప = శాపమునకును, అనుగ్రహ = ఆదరమునకును, పాత్రం = తగినవానిని [చంద్రుడు గురుతల్పగతుండై శాపము వడయుటయు, మఱల తపశ్చర్యచే ననుగృహీతు డౌటయు పురాణ ప్రసిద్ధమైన గాథ.]

శరచ్చంద్రికాధవళప్రకాశగాత్రం —

శరత్ - శరదృతువుస, ఆకసమున మబ్బులాడని కాలమున, చంద్రికా = వెన్నెలవలె (చేత) ధవళ = తెల్లని, ప్రకాశ = వెలుంగుగల, గాత్రం=శరీరము గలవానిని,

శరచ్చంద్రికా ధవళగాత్రం —

చంద్రుని గాత్రధవళిమను నిరూపింప, 'శరచ్చంద్రిక' ఉపమానము కవి చమత్కృతి.

కంకణకేయూరహార మకుటాదిధరం.—

కంకణ = ముంజేతి కడియములును, కేయూర = రెట్టకడియములు, హార = మెడలోని దండలు, మకుట = తలమీది కిరీటమును, ఆది = మొదలైనవి (ఆభరణముల) ధరం = తాల్చినవానిని,

పంకజరిపుం.—

[1] పంకజ = పద్మములకు, రిపుం = శత్రువైనవానిని [చంద్రోదయమగుడు పద్మములు ముకుళించుట స్వభావసిద్ధము.]

(II) పంక = పాపమున, జ = పుట్టినవారికి (రక్కసులు, దొంగలు విప్రలబ్ధులు మున్నగువారు - వీరికి) రిపుం = పగయైన వానిని. [వెన్నెలలో దొంగల దుండగముల కెడముండదు. జ్యోత్స్న (వెన్నెల) విప్రలబ్ధులకు మన్మథ సంతాపకారిణి, దేవతల కమృతపాన మిడుటంజేసి, వారిని హతమార్పఁ జూచు రక్కసుల యాటలు సాగవు - కాన చంద్రుడు 'పంకజు'లగు వీరికి పగయైన వాడు.]

రోహిణీప్రియకరచతురం —

(i) రోహిణీ = (దక్షుని కూతులు తన భార్యలలోనెల్ల ఒక్క) రోహిణి (కి)ని, ప్రియకర =(ప్రీతిగూర్చుటలో) ప్రీతి గొల్పుటలో, చతురం=నేర్పుగల వానిని,

(ii) రోహిణీ = (భూమినుండి) పెరుగుచుండు వానికి (సస్యాదులకు), ప్రియకర = హితవు గూర్చుటలో (పెరుగునట్లు చేయుటలో) చతురం = నేర్పు గలవానిని- [సస్యాదులు పగటి సూర్యరశ్మిని వలసిన పదార్థముల గాలినుండియు భూసారమునుండియు సేకరించుకొని, రాత్రులందు సేకరణ లేనందున, ఎదుగుదలను బొందుచుండుననుట వృక్షశాస్త్రము.

సస్యాధిపతి చంద్రుడని జ్యోతిషము.

చంద్రం - ఇట్టి చంద్రుని, హేమానస = ఓ మనస్సా ! భజ = కొల్వుము.

## ౨. చంద్రగ్రహము

## తాత్పర్యము

పల్లవి :—

ఓ మనసా ! - లోకము నాహ్లాదపఱచువానిని చంద్రుని, సత్సంకల్పుల (పుణ్యుల) డెందములవలె నిష్కల్మషమై యుండువానిని కొల్వుము.

అనుపల్లవి :—

తా. ఇంద్రుఁడాదిగగల దిక్పాలురచే స్తుతింపఁబడునట్టియు చుక్కల ఱేడైనట్టియు, బృహస్పతిభార్య నేలినట్టియు, లోకమును మంచునఁ దడుపు నట్టియు, పదునాఱు కళలం బూనినట్టియు, లోకవ్యాపారముల సన్నగిలఁజేయు రాత్రియే తన కాశ్రయముగఁ గన్నట్టియు, పాలకడలిని దేవదానవులు ద్రచ్చిన తఱిఁ దానును లక్ష్మియు నం దుద్భవించుటం జేసి లచ్చికి తోఁబుట్టువైనట్టియు, స్వప్నముల నుత్పాదించు రాత్రిని కలుగఁజేయునట్టివాని నెల్లపుడో మనసా కొల్వుము.

చరణము :—

తా. శివుని జటాజూటమున నలంకారమై యొప్పునట్టియు, మనమునకు శాంతినిడు పదార్థము లన్నింటను ప్రధానమై నట్టిదియు, చల్లందనమును లోక మెల్లెడ వెదచల్లునట్టియు, నాల్గు భుజములు గలట్టియు, కాముకులయెడ మన్మథుని

యేలుబడిం బ్రకటించు వెల్లగొడుగైనట్టియు, కాముకులు గాని తన యుపాసకులను మదన వికారమునుండి మఱుగుపఱచునట్టియు, వెన్నెలరాతిరి నిడునట్టియు, పాపములను తన చల్లని చూపున నశింపఁజేయు వెన్నుని కన్నైనట్టియు, విరాడ్విగ్రహ రూపుని పరమపురుషుని మనమునఁ బుట్టినట్టియు, అమృతమయూఖం డౌటన్, దేవతలచేత విశేషముగఁ బానము చేయబడునట్టియు, శృంగార రసానుభావితులకు హితుఁడైనట్టియు, పూర్వకర్మ ఫలమునను, దక్షప్రజాపతి బృహస్పతుల శాపహతిన్ తెల్లబడి విరిసిన (=వికసించిన) మోము గలట్టి చందురు నో మనసా కొల్వుము.

## మధ్యమకాల సాహిత్యము ——

తా. కుందేటిమచ్చ గలట్టియు, గురుతల్పగమన దోషమున కాగ్రహించి బృహస్పతి శాపమిడినను, మఱల నాతని యనుగ్రహమునకు పాత్రుఁడైనట్టియు, శరత్కాలపు వెన్నెలవలె తెల్లగ వెలుంగునట్టి శరీరముగలట్టియు, ముంజేత వలయములు, రెట్టఁ గడియములు, తలం బాపిడికయు సింగారించుకొని నట్టియు, పద్మములకు శత్రువైనట్టియు, పాపుల (రక్కసులు, జారులు చోరులు మున్నగు వారల) ఆటలను సాగనీక అరికట్టు పగతుఁడైనట్టియు, తన భార్యలైన దక్షప్రజాపతి పుత్రికలలో నొక్క రోహిణినే ప్రీతిగొల్పు చతురుఁడైనట్టియు, పెర్గుచుండు సస్యాదుల పెంపెసలారఁజేయు నేర్పరియైనట్టి చంద్రుని నో మనసా కొల్వుము.

8 వ మేళమగు
హనుమతోడిజన్యము

$\overset{*}{\text{రి}}$ = చతుశ్శ్రుతి రిషభము

ఆరో : సరిమపదస
అవ సనిసపదమపరి$\overset{*}{\text{గా}}$రిస



| | 1₄ | | | | 0 | | 1₄ | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | పల్లవి | | | | | | | | | |
| | ద | 1 ద్రు | 2 ద్రు | 3 ద్రు | ద | ఈ | ద | 1 ద్రు | 2 ద్రు | 3 ద్రు |
| 1. | స రి – | ప మ | – పా | – ; | ప ద ప ద – | మ పా , | మ పా మ – | గా – | ౖ రి – | రి స |
| | చ ం | . . | ద్ర | ం | భ . . . | జ . | మా . . | . | న | స . |
| | ద సా , – , రి | | – ద సా ప | – ధా | సా – రి ప | | ప మ రీ – | గా – | గ రి – | రి గ సా |
| | సా | . | ధు . . | వ్యా | ద | య . | స . . | దృ | శ ం . | . . . |
| 2. | స రి – | రీ ప మ | – పా | – పా ద ని | ప ద ప ద – | మ పా , | స ప మ ద – | ప మ రీ – | గ రి – | రి స |
| | చ ం | . . | ద్రం | . . . | భ . . . | జ . | మా . . . | . . . | న . | స . |
| | ద సా , – , రి | | – ద సా ప – | ధా | సా – రి ప | | ప మ రీ – | గా – | గ రి – | రి స సా |
| | సా . | . | ధు . . | వ్యా | ద | య . | స . . | దృ | శ ం | . . . |
| | స రి – | రీ ప మ | – పా – | పా ద ని | ప ద ప ద – | మ పా , | ; – ; | – | , | – , ॥ |
| | చ ం | . . . | ద్ర ం | . . . | భ . . . | జ . | . . | | . | . ॥ |

| | $1_4$ | 0 | $1_4$ |
|---|---|---|---|
| | అనుపల్లవి | | |
| | ద 1 ద్రే 2 ద్రే 3 ద్రే | ద ఉ | ద 1 ద్రే 2 ద్రే 3 ద్రే |
| 1. | సా - ; - పా - ప ద | పా - మ ప | ప మ - ప ద ద ద - మ పా , - ; |
| | ఇం ద్రా . . | ది లో | . . క . . . పా . . |
| | పా - ద ప - దా - సా | రి - గ రి | సా - రి ని - స ని - సా |
| | శే . . డి త | తా . . | రే . . శ ం . |
| 2. | ని స సా - పా - ప ద | పా - మ ప | ప మ - ప ద ద ద - మ పా , - ; |
| | ఇం ద్రా . . | ది లో | . . క . . . పా . . |
| | పా - ద ప - దా - సా | ని స రి గ - , రి | సా రి స - స రి ని - స ని - సా |
| | శే . . డి త | తా . . . . | రే . . . . . శ ం . |
| | మధ్యమకాలసాహిత్యం | | |
| | సా - రి గ - రీ - స ని | రి స స రి - ని / ని | స ప - ప ద - , ద - రి స ని స |
| | ఇం దుం షో డ శ | క . లా . . ధ | రం ని శా క రం . . |
| | గ రి - స ని స - స ప ద ప - ప మా గ | గ రి సా - , ద | పా - రీ ద ప - మ రి గా - గ రి రి స ॥ |
| | ఇం ది రా . . . స . హో . . | ద . రం సు | ధా క ర . మ . ని శ ం . . ॥ |

(చంద్రం)

| $1_4$ | 0 | $1_4$ |
|---|---|---|
| చరణం | | |
| ద 1 ద్రే 2 ద్రే 8 ద్రే | ద ఉ | ద 1 ద్రే 2 ద్రే 3 ద్రే |
| సాం - ; - నీ - సరిసరి | సని - సప | దా - పా - మప - పమ |
| శం . క ర . . . | మా . . . | శి వి భూ . . . |
| పా - దని - దప - పమ | పా - దప | మపదప - పమరీ - గరి - రిసా |
| ష ణం . . శి . | . త . | కి . . . ర . . ణం . . . |
| రీపమ - మరిగా - ; - రీ | సా - ; | నీ - సరిసరి - నిసధా - ధా |
| చ . . . . తు . ర్భు | జం . | మ ద . . . న . . . |
| సా - రిస - రీ - పమ | పదపద - మపా , | , మ - పదపద - మపా , - ; |
| ఫ . . త్రం . . | తు . . . పా . | . . క . , . రం , |
| దప - దమ - మా - పద | పదసాం - సాం | రిసాం - రిని - సని - సాం |
| వెం . . క టే . | . . . శ | న . య . నం . |
| , రి - సాం , రి - గాం - రీ | సాం - ; | నీ - సరిసరి - నిసపా - దా |
| . వి రా . . ణ్మ | నో . | జ న . . . నం . . |

| $1_4$ | 0 | $1_4$ |
|---|---|---|
| దె 1 ద్రే 2 ద్రే 3 ద్రే | దె ఉ | దె 1 ద్రే 2 ద్రే 3 ద్రే |
| ప ద - మ / ప - ; - దా<br>ని . . ధు ం న | సా - రీ<br>ము ద | రి స - రి ని - స ని - సా<br>మి . . . త్ర ం . |
| స మ - మా - , ప - ద ని<br>ని . ధి . గు రు . | ప ద - పా<br>గు , హా | మ ప ద ప - ప మ రీ* - గ రి - స / స ♦<br>వ . . . . . . క్షి ం . / శ |
| మధ్యమకాలసాహిత్యం | | |
| రి గ - రి స - గా - రి స -<br>శా ం క ం గీ ష్ప తే | , రి - స రి<br>. శా పా . | ని స - ప ద - ప ద - సా<br>ను . గ్ర హ పా . త్ర ం |
| రి స - రి మ - ప ద - ద ప ప మ<br>శ ర . శ్చ . . ద్రి కా . . . | ద ప - దా<br>ధ ప శ | ద ప - మ ప - ప ద ప ద-మ పా ,<br>ప్ర కా . శ గా . . . త్ర ం |
| ద ప - ద స - సా - రి<br>క ం క ణ కే యూ | రి / గా రి<br>ర / హా ర | స స - స రి నీ - ని స పా - దా<br>మ ను టా . . ది . ధ ర ం |
| గా - రి స - స రి స రి-నీ / ని స<br>ప ం క జ రి . పు ం . రో | ప ద - మా<br>. హి ణీ | పా ద ని - ప ద మ ప-మ రి* గా<br>ప్రి య . క . ర . చ . తు<br>గ రి రి స ॥<br>ర ం . ॥ (చంద్ర) |

♦ "శశాంకం" అనుచోట "శ" అతీత గ్రహములో ఆరంభించబడుచున్నది.

శ్రీః

# ౩. "అంగారకం"

## సురటిరాగము - రూపకతాళము

పల్లవి : అంగారకమాశ్రయామి - వినతాశ్రితజన మందారం
మంగళవారం - భూమికుమారం - వారం వారం ॥

అనుపల్లవి : శృంగారక మేషవృశ్చిక రాశ్యాధిపతిం
రక్తాంగం రక్తాంబరాదిధరం - శక్తి శూలధరం॥

మధ్యమకాల సాహిత్యం : మంగళం కంబుగళం - మంజుళతరపదయుగళం -
మంగళదాయక మేషతురంగం మకరోత్తుంగం ॥ (అంగా)

చరణం : దానవ సురసేవిత - మందస్మిత విలసితవక్త్రం
ధరణీప్రదం భ్రాతృకారకం - రక్తనేత్రం
దీనరక్షకం పూజిత వైద్యనాథక్షేత్రం
దివ్యౌఘాది గురుగుహ కటాక్షానుగ్రహపాత్రం

మధ్యమకాల సాహిత్యం : భానుచంద్ర గురుమిత్రం - భాసమాన సుకళత్రం
జానుస్థం హస్త చిత్రం - చతుర్భుజ మతివిచిత్రం ॥

(అంగా)

అంగారక మాశ్రయామ్యహం :—

అంగారకం+ఆశ్రయామి+అహం)

అంగారకం = I. సంచరించువానిని

II. శరీరముల పీడించువానిని

III. నిప్పువంటి (యెఱ్ఱని) వర్ణముగలవానిని

అహం= నేను, ఆశ్రయామి=ప్రాపుగొనుచున్నాను (అండగొనుచున్నాను.)

వినతాశ్రితజనమందారం —

(వినత+ఆశ్రిత, జనమందారం) - వినత=(తనకు) లొంగినట్టియు, ఆశ్రిత జన=(తన్ను) అంతటను అండగొనిన లోకులకు, మందారం = కోరిన కోర్కెల నిడు మందారమను కల్పవృక్షమువంటివానిని [మందారము - ఎఱుపు; అంగారకుని దేహచ్ఛాయయు నెఱుపే - కాన నీ యుపమ.]

మంగళవారం —

(I) మంగళ = ఆశ్రితులకు సుఖముల నిచ్చునవి, శుభములు - అట్టి, శుభ ముల, వారం = ప్రోవైనవానిని.

(II) వారమున తృతీయదినము 'మంగళవారము' - మంగళవారమును తన పేరగలవానిని.

[అనాశ్రితుల కమంగళకరుడైనను స్వాశ్రితుల కీడులం బోనడంచి శుభ ప్రదుం డగునని తాత్పర్యము.]

భూమికుమారం —

(I) భూమికి కొడుకైనవానిని [అంగారక గ్రహమునకు 'పృథివి' (భూమి) అధిదేవత - అని సాంప్రదాయము]

వారం వారం —పదే పదే (తేప తేపకు)

అహం —నేను, ఆశ్రయామి = ప్రాపుకొనుచున్నాను, అండగొను చున్నాను.

శృంగారక మేషవృశ్చిక రాశ్యాధిపతిం .—

శృంగారక = సుందరరూపుడైనట్టియు, మేషవృశ్చికరాశి + అధిపతిం - మేషము, వృశ్చికము - అను రాసులకు అధిపతియైన వానిని - (నియామకుండైన వానిని)

రక్తాంగం —(రక్త+అంగం)-రక్త=ఎఱ్ఱనైన, అంగం=శరీరముగల వానిని

రక్తాంబరాదిధరం :—

(రక్త+అంబర+ఆది, ధరం) రక్త=ఎఱ్ఱనైన, అంబర=వస్త్రము, ఆది = మొదలైనవి (అనగా మాల్యములు, అనులేపనము. ప్రవాళాభరణములు) ధరం= తాల్చువానిని.

[అంగారకునికి పూలదండలు, మైపూత, కట్టుగుడ్డలును ఎఱ్ఱవి. ఇదు నాభరణములు ప్రవాళములు ప్రవడంపు నగలు అని సాంప్రదాయము].

శక్తి శూలధరం —

(i) శక్తిని, శూలమును (ఈ రెండును ఆయుధములు) దాల్చినవానిని

(ii) శక్తిని, శూలము అను గ్రహయోగమును (విష్కంభాది గ్రహయోగములలో 'శూల' అనునది ఒకటి) ధరం= దాల్చినవానిని.

['శూల' అను గ్రహయోగమునకు ఫలప్రాప్తి విషయమున అంగారక గ్రహమునకు వలెనే యని యెఱుంగనగును.]

(iii) శక్తినే, శూలముగ (తన టెక్కెముగ) దాల్చినవానిని.

మంగళం —

మంగ=సుఖములను, ళం=ఇచ్చువానిని.

కంబుగళం —

కంబు=శంఖమునుబోలు, గళం= మెడ (కంఠము) గలవానిని.

[అనగా, వళిత్రయము గల కంఠము కంబుకంఠము. కంఠమున నీలత్రణముంట సౌభాగ్యకరమని సాముద్రికుల మతము ]

మంజుళతరపదయుగళం —

మంజుళతర=మిక్కిలి (మనోహరమైన) లలితమైన (లేక) సుకుమారమైన, పదయుగళం=చరణం ద్వయము కలవానిని.

మంగళదాయక మేషతురంగం —

మంగళ=సుఖముల నీను సంవిధానములను, దాయక = కల్పించునట్టియు, మేష=గొఱ్ఱెయే, తురంగం = (త్వరితముగ నడచు) వాహనముగ గలవానిని.

మకరోత్తుంగం .—

(మకర + ఉత్తుంగం) మకర = మకర రాశివలన (అనగా, మకరరాశిగతుఁడైన యపుడు) ఉత్తుంగం = ఉచ్చస్థానము నధిష్ఠించువానిని,

[కటకరాశి కర్కాటకరాశి ఈతనికి నీచస్థానము.]

దానవసురసేవిత మందస్మిత విలసితవక్త్రం ,—

దానవ = రక్కసులచేతను, సుర = దేవతలచేతను, సేవిత = కొలువఁబడువాడు, (కనుక) మందస్మిత = చిఱునవ్వు, విలసిత = చిందులాడు, వక్త్రం = మోముగల వానిని.

ధరణీప్రదం —

(1) ధరణీ = భూమిని, ప్రదం = ఒసంగు వానిని.

[అంగారకుఁడు భూస్థితికారకుడని ప్రసిద్ధి.]

(11) ధరణి = భూమివలన, ప్రదం = (లోకమునకు) ఒసంగబడినవానిని అనగా భూదేవికి బుట్టినవానిని.

భ్రాతృకారకం —

భ్రాతృ = అన్నదమ్ములను, కారకం = అభివృద్ధిపఱచువానిని.

రక్తనేత్రం —

రక్త = ఎఱ్ఱని, నేత్రం = కన్నులు గలవానిని.

దీనరక్షకం —

దీన = దిక్కులేని (తన యుపాసకు లగు) వారిని, రక్షకం = కాపాడువానిని.

'పూజిత వైద్యనాథ క్షేత్రం —

(1) పూజిత = సత్కరింపబడు వైద్యనాథ = మేటివెజ్జుని (శస్త్రచికిత్సకుని) క్షేత్రం = స్థానము (నలంకరించువానిని) కలవానిన్ —

[వైద్యనాథ పదవి నధిష్ఠించు వానినిన్]

'(11) పూజిత = సత్కరింపబడిన, వైద్యనాథ = వెజ్జులకు ఏలికయైనట్టి (తన యందు నుద్భవించు నోషధుల నిడి వారి నేలునట్టి) క్షేత్రం = భూమిని (భూదేవిని) తల్లిగ గలవానిని - [కుమారుడు తల్లిని పూజించుట విధి]''

దివ్యౌఘాది గురుగుహ కటాక్షాను గ్రహపాత్రం —

(దివ్య + ఓఘ + ఆది గురు, గుహ కట + అక్ష + అనుగ్రహ, పాత్రం) - దివ్య = దేవతల, ఓఘ = (సమూహము) బృందమునకు, ఆదిగురు = మొదటి గురువైన, గుహ = స్కందుని (షణ్ముఖుని) కటాక్ష = క్రేగంటి చూపునను, అనుగ్రహ = ఆదరమునకు పాత్రం = తగిన వానిని.

[అంగారక గ్రహమునకు, తల్లి పృథివి అధిదైవతము. గుహుండు (స్కందుడు) ప్రత్యధిదైవతమని సాంప్రదాయము].

భానుచంద్ర గురు మిత్రం —

భాను=సూర్యునికిని, చంద్ర=చంద్రునికిని, గురు=బృహస్పతికిని, మిత్రం=గ్రహమైత్రి కలవానిని.

భాసమాన సుకళత్రం —

భా=సూర్యుని వెలుంగుతో, సమాన=సాటియైన (అనగా, అగ్నివలె దరి జేరు పగతుర తపింపజేయు) సు=పటిష్ఠమైన, కళత్రం=కోటగలవానిని, (ఆవరణముగలవానిని).

జానుస్థం హస్తచిత్రం —

జాను=పిక్కలను, స్థం=ఉండెడు [అనగా పిక్కల నంటెడు] హస్త చిత్రం=చిత్రమైన వింతయైన (పొడుగాటి) చేతులు గలవానిని.

చతుర్భుజం —

(గదాఖడ్గ శూలశక్తుల దాల్చిన) చతుర్=నాల్గు, భుజం=భుజములు గల వానిని. (ఇందును బట్టియే)

అతివిచిత్రం —

చాల వింతయైన వానిని అంగారక గ్రహము, భ్రాతృభృత్య, భూమి, బల, శస్త్ర వైద్య కారకుడని ప్రతీతి.

అంగారక మాశ్రయామ్యహం.

## ౩. అంగారకగ్రహము

## తాత్పర్యము.

పల్లవి —

నిప్పువంటి వర్ణముఁ గలవానిని, శరీరమును పీడించువానిని సంచరించు వానిని అంగారకుని నేను ప్రాపుగొనుచున్నాను.

తనకు లొంగి తన్నెల్లెడీ నండగొనిన లోకమునకు కోరిన కోర్కెల దీర్చునట్టియు, నెత్తని మైచాయ గలట్టియు, అనాశ్రితుల కమంగళ ప్రదుండైనను స్వాశ్రితుల కీడులం బోనడంచి శుభప్రదుడైనట్టియు, భూదేవికి కొడుకైనట్టి అంగారకుని తేపతేపకు నాశ్రయించుచున్నాను.

అనుపల్లవి —

తా. స్వయం స్ఫురద్రూపుఁ డైనట్టియు, మేషవృశ్చికములను నక్షత్ర రాసుల నేలునట్టియు, అందమైన యెఱ్ఱని మైచాయ, కట్టుపుట్టములు, మైపూత, పువ్వులు, నగలు గలట్టియు, శక్తిని తనవలెనే ఫలప్రాప్తిని గల్గించు 'శూల'యను గ్రహయోగమును పూనిన అంగారకునే నాశ్రయించుచున్నాను.

మధ్యమకాల సాహిత్యం —

తా. శుభముల నిడునట్టియు, సౌభాగ్యచిహ్నమగు వళిత్రయము కంఠమున గలట్టియు (శంఖముబోలు గళముగలట్టి అందమై సుకుమారమైనట్టి చరణద్వయము గలట్టియు, సుఖముల నీను సంవిధానముల కల్పించునట్టియు, సెఱ్ఱని గొఱ్ఱెఁ బూన్చిన రథము గలట్టియు, మకరరాశి గతుడగు తఱి నుచ్ఛస్థానము నలంకరించు నట్టి అంగారకు నే నాశ్రయింతును.

చరణము —

తా. దేవదానవుల సేవ గైకొనువాఁడు కానఁ జిఱునవ్వు పెదవులం జిందు నట్టియు, భూదేవివలన బుట్టినట్టియు, కొల్చువారికి భూసంపదను అన్నదమ్ముల సంపత్తిని పెంపొందించు నట్టియు, సెఱ్ఱని కనుంగవ గలట్టియు, దిక్కు లేనివారిని కాపాడునట్టియు, స్వయముగఁ దాను శస్త్రవైద్య విఖ్యాతుఁడుగాన, వెజ్జుల నోషధులొసంగి యేలు భూదేవిని (తనతల్లిని) పూజించునట్టియు, వెజ్జుల పూజ లందునట్టియు, దేవతాగణముల నాది గురుండైనడపి తారకాసురుబారిం దప్పించిన షణ్ముఖుని యాదరమందినట్టియు, సూర్య చంద్ర బృహస్పతులకు మిత్రుఁ డైనట్టి సూర్యుని తేజమున కెనయై, దరిఁజేరు పగఱ దపింపజేయ దృఢమైన కోట గలట్టియు, పిక్కల నంటు వింతయైన పొడుగుచేతులు గలట్టియు, గదా ఖడ్గ శూలశక్తులం బట్టిన నలుకేలులు గలట్టియు, ఇట్టి లక్షణాలంకృతుఁడు కాన విచిత్రుడైన అంగారకుని నే నాశ్రయింతును.

28_వ మేళమగు
హరికాంభోజి రాగ జన్యము

" అంగారక "
సురటి రాగము _ రూపక తాళము

ఆరో : సరిమపనిసే
అవ : సనిదపమగపమరిసె

| | 0 | $1_4$ | 0 | $1_4$ |
|---|---|---|---|---|
| | పల్లవి | | | |
| | ద ఉ | ద 1 ద్రే 2 ద్రే 3 ద్రే | ద ఉ | ద 1 ద్రే 2 ద్రే 3 ద్రే |
| 1. | ; రి మ | పా ద ని - ద ని సా - ; ని ద - పా | ; మా | ; ని ద-ప మ మా-మ గ రీ - రి రి |
| | . అం | గా . . . . . ర . క | . మా | . శ్రీ . యా . . . . . . |
| | మ స - ని స | రీ - ; - ; - ని స | రీ మా | , ప - నీ/- , సే - రీ |
| | . . మి . | . . . వి న | తా . | . శ్రీ త జ న |
| | ; సా | నీ - ; సరిమరి-సనినీ | నీ - ని రి స రి | సనినీ-దని పా-పమ పసనిద |
| | . మన్ | దా , . . . . రం . | మం గ . శ . | వా . . రం . భూ . మి . వ . |
| | పదపద-పమ మా | మా, గ - పమ మా-మ గ రీ- రి రి | | |
| | మా . . . రం . | వా . రం . వా . . రం | | |
| 2. | మ స - రి మ | పా ద ని - ద ని సా- ; ని ద- పా | ; మా | ; ని ద-పమ మా-మ గ రి రి రి |
| | . . అం | గా . . . . . . ర . క | . మా | శ్రీ . యా . . . . . . . |
| | మ స - ని స | రీ - ; - ; ని స | రీ మా | , ప - నీ/- , సే - రీ |
| | . . మి . | . . . వి న | తా . | . శ్రీ త జ న |
| | ; సా | నీ - ; - సరిమరి-సనినీ | నీ - ని రి స రి | సనినీ-దని పా - పమ పసనిద |
| | మన్ | దా . . . . రం . | మం గ . శ . | వా . . రం . భూ . మి . వ . |

| 0 | $1_4$ | 0 | $1_4$ |
|---|---|---|---|
| ద ఉ | ద 1 ద్రు 2 ద్రు 3 ద్రు | ద ఉ | ద 1 ద్రు 2 ద్రు 3 ద్రు |
| ప నీ ద_ ప మ మా | మా, గ_ప మ మా_మ గ రీ_ రి రి | | |
| మా . ర ం . | వా . ర ం . వా . . ర ం | | |
| మ స/_ రి మ | పా ద ని_ద ని సా_; ని ద _ పా | ప రి _ రి మ పా | ; ని ద_ ప మ మా_మ గ రీ _ రి రి |
| . . అ ం | గా . . . . . . ర . క | . . మా. . | . శ్రీ . యా. . . . . . |
| మ స ని స | రీ _ ; _ ; _ స ని | నీ _ సా | ; ; ; ; \|\| |
| . . మి . | . . . . . | . . | . . . . \|\| |
| | అనుపల్లవి | | |
| ; సా | సా ; _ సా _ నీ | సా _ , ని | ని రి _ స ని _ నీ _ సా |
| శ్యా ం | గా . ర క | మే . | ప . శ్యా . . . |
| స ని _ స రి | నీ _ సా _ స ని _ స రి మ రి | స ని _ నీ | ద ని _ పా _ ని మ _ పా |
| శ్చి . క . | రా . శ్యా . . . | ధి . ప | తి ం . . . . |
| ; _ ప మ | పా _ నీ _ సా _ రీ | రి గ రి ప _ మ గ రీ | రి మ రి మ_రి స సా_స రి స రి_ స ని నీ |
| . ర . | క్షా ం గ ం . | ర . . . . . . | క్షా . . ం బ . . రా . . ది . . |
| సా _ రి స / స ని | నీ _ ద ని _ పా _ ప మ | ప స _ ; స ని | ని ద _ ప మ మా_మ గ _ రి స |
| ధ . . ర ం | . శ . . కి . | శూ. అ . | . . ధ . . ర ం . . |

| 0 | | 1₄ | | | | 0 | | 1₄ | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ద | ఉ | ద | 1 ద్రు | 2 ద్రు | 3 ద్రు | ద | ఉ | ద | 1 ద్రు | 2 ద్రు | 3 ద్రు |
| | | మద్యమకాలసాహిత్యం | | | | | | | | | |
| పా - | ని స | ; - | సా - | ని ని - | సా | స ని - | స రి | స ని - | రి స - | ని ద - | పా |
| మం గ | అం | . | కం | బుగ | అం | మం | జాళ | తర | పద | యుగ | అం |
| పమ పా- | గ రి | సా - | ని ద - | పా - | ద మ | ప స - | ని ద | పా నిద- | పమ మా- | మ గ రీ - | రి రి |
| మం . | గ శ | దా | యక | మే | చతు | రం | గం | మక . | రో . . | త్తుం . | గం |
| మ స | ‖ | | | | | | | | | | |
| . . | ‖ (అంగా) | | | | | | | | | | |
| | | చరణం | | | | | | | | | |
| ; - | పా స ని | ని ద - | పా - | , మ - | ప ద | పా / - | మ ప | మ/- | ద ప - | మా - | ; మా |
| . | దా . . | . న | వ | . సు | రా . | . | సే . | . | వి . | త | . మణి |
| మ గ - | మ ప | మ రి - | రి మ - | రి మ | రి న | రి ని - | సా | స రి - | ద మ - | ని ద | పా |
| ద . | . . | . స్మి | త . | . . | వి ల | సి . | త | వ . | . . | క్త్రం | . |
| ; - | రి మ | ప ద - | ప ద ని ద- | పా / | ద ప-మా | ; - | రీ ప మ | మ రి - | సా - | రి ని - | స |
| . | ధ ర | ణీ . | . . . | . . | ప్ర . దం | . | భ్రా . . | . తృ | కా | ర . | కం |
| ; - | రి | , ని - | , ద - | ప మ మా - | ; | పమా మా- | రి మ | స రి - | , స - | ; - | ; |
| . | ర | . క్రా | , | నే . . | . | త్రం . | . . | . . | . | . | . |

| 1₄ | | | |
|---|---|---|---|
| దృ | 1 ద్రు | 2 ద్రు | 3 ద్రు |
| పా – | ; – | ని మ – | పా |
| పూ – | . | జి . | త |
| నీ – | సా – | సా – | ; |
| త్రి | ం | . | . |
| ని ద – | ప ద – | ప మ మా–, గ | |
| గు . | హా . | క . . | . |
| పా, ద – ప మ | మ గ –రి మ – | | రి స |
| పా . | . . . . | త్రిం | . . |

| 0 | |
|---|---|
| దృ | ఉ |
| ని సే – | ని ద |
| కం | . . |
| సా రి స–స ని | |
| శ్రే . . . . | |
| ప మ – | ప స |
| గు . | రు . |
| స ని నీ – దా | |
| గ్ర . . | హా |

| 1₄ | | | |
|---|---|---|---|
| దృ | 1 ద్రు | 2 ద్రు | 3 ద్రు |
| నీ – | నీ – | ; – | ని ద |
| న | ర | . | త్మ . |
| సా – | ని స – | రీ – | ; |
| ద్య | వా | థ | . |
| సా – | ; – | ని స ని రి – | స ని దా |
| వ్యా | . | ఘూ. . . | ది . . |
| మా – | ప మ – | ప స – | ని ద |
| త్మా | . . | ను . | . . |

| 0 | |
|---|---|
| దృ | ఉ |
| ; | నీ |
| . | దీ |
| , – | ప స |
| . | వై . |
| స ని – | స రి |
| ది . | . . |
| రీ – | మ రి |
| టా | . . |

మధ్యమకాలసాహిత్యం

| 1₄ | | | |
|---|---|---|---|
| ద ప / – మ ప – | ని ద – | | ని స |
| , న | సు క | అ . | త్రిం |
| ని ద – | పా ద ప –మ గ – | | రి రి |
| జ మ | తి వి . చి . | | త్రిం |

| 0 | |
|---|---|
| పా – | స / ని – |
| భా | స మా |
| ప మ పా–, స | |
| చ . తుర్ భు | |

| 1₄ | | | |
|---|---|---|---|
| , రి / – ని రి – | స ని – | | ద ప |
| ద్ర / గు రు | మి . | | త్రిం |
| రి / స , ని – | ద ని – | | పా |
| స్థ / హా . స్త | చి . | | త్రిం |

| 0 | |
|---|---|
| పా – | రి స |
| భా | ను/చన్ |
| స ని – | సా |
| జా . | ను |
| మ స ॥ | |
| . . ॥ | (అంగా) |

శ్రీః

# ४. "బుధమాశ్రయామి"

## నాటకురంజిరాగము - ఝంపెతాళము

పల్లవి : బుధమాశ్రయామి సతతం - సురవినుతం చంద్ర
తారాసుతం॥

అనుపల్లవి : బుధజనైర్వేదితం భూసురైర్మోదితం

మధ్యమకాల సాహిత్యం : మధురకవితాప్రదం మహనీయ సంపదం ॥ (బుధ)

చరణం : కుంకుమ సమద్యుతిం గురుగుహముదాకృతిం కుజవైరిణం
మణిమకుట హారకేయూర కంకణాదిధరణం
కమనీయతర మిథున కన్యాధిపం పుస్తకకరం నపుంసకం

మధ్యమకాల సాహిత్యం : కింకరజన మహితం - కిల్బిషాదిరహితం
శంకరభక్తహితం - సదానంద సహితం ॥ (బుధ)

---

బుధమాశ్రయామిసతతం :—

(బుధం+ఆశ్రయామి సతతం) బుధం = (i) సర్వము నెఱింగినవానిని (ii) బుధగ్రహమును, సతతం = ఎల్లపుడును, ఆశ్రయామి = ప్రాపుగొనుచున్నాను.

సురవినుతం :—

సుర = దేవతలచేత, వినుతం = విశేషముగ నుతింపబడు (స్తోత్రముచేయబడు) వానిని.

చంద్రతారాసుతం :—

చంద్ర = చంద్రునికి (చలివెలుంగునకు), తారా=(బృహస్పతి భార్యయైన) తారయందు (గల్గిన) సుతం = బుట్టినవానిని (కొడుకును).

బుధజనై ర్వేదితం —

(బుధజనైః+వేదితం) - బుధజనైః = ప్రాజ్ఞులచేత, వేదితం = (తనపుట్టుక యొక్క పూర్వోత్తరములు) తెల్పబడినట్టి వానిని, (కాని)

భూసురై ర్మోదితం —

(భూసురైః+మోదితం) భూసురైః = బ్రాహ్మణులచేత, మోదితం=సంతోష పెట్టబడిన వానిని.

మధుర కవితాప్రదం :—

మధుర = తియ్యని, ఇంపైన, కవితా = కవిత్వమును, ప్రదం = ధారాళముగ నొసంగువానిని.

మహనీయ సంపదం .—

(1) మహనీయ = గొప్ప, సంపదం = సంపదగలవానిని

(11) (తాను సంపన్నుడు గాన) మహనీయ=గొల్చువారికి, సంపదం=సంపత్కరు డైనవానిని

కుంకుమాద్యుతిం :—

కుంకుమ = కుంకుమతో, సమ = సమానమైన, ద్యుతిం = దేహచ్ఛాయ గల వానిని (ఎఱ్ఱని మైచాయ గలవానిని)

గురుగుహాముదాకృతిం —

(1) గురు = బృహస్పతికిని, గుహ = షణ్ముఖునికిని, ముద్ =ఆనందము (నిడు) ఆకృతిం = ప్రోత్సహించుట, గలవానిని (ప్రోత్సహించువానిని).

(11) గురు = జగద్గురుండైన విష్ణువు (ఈ గ్రహాధి దైవతము) యొక్కయు, గుహ = (ఈ గ్రహమునకు ప్రత్యధిదైవతంబైనట్టియు, షణ్ముఖుని అంతర్యామియై నట్టియు) నారాయణుని యొక్కయు, ముదా = ఆనందమే, ఆకృతిం = రూపముగ గలవానిని - (జ్ఞానానందమయుని)

కుజవైరిణం —

కుజ = అంగారకునకు, వైరిణం = శత్రువైన వానిని

మణిమకుటహార కేయూర కంకణాదిధరణం ——

(i) మణిహార = (మెడలో) కెంపుల దండలు, మణిమకుట = (శిరమున) కిరీటమును,

(ii) మణి మకుట = (శిరమున) కెంపులు పొదిగిన, కిరీటమును, హార = దండలు, (భుజములందు) కెట్టకడియములును, కంకణ = (ముంజేతులన్) కంగు కంగుమని మ్రోయు కడియములు, ఆది = మొదలైన (సొమ్ములను). ధరణం=దాల్చిన వానిన్.

కమనీయతర మిథున కన్యాధిపం ——

కమనీయతర = అన్నింటను ఇంపైన, మిథున = మిథునము, కన్య = కన్య అను రెండు రాసులకు (ను) అధిపం = ఏలికయైనవానిన్ (ఏలువానిన్)

పుస్తకకరం :——

పుస్తక = పొత్తము, కరం = చేతగలవానినిన్

['ఖడ్గ చర్మపుస్తక వరదచిహ్న చతుర్హస్తం' - అని గ్రహమఖ కల్పమున]

కింకరజన మహితం ——

(i) కింకరజన = పరిచారకుల చేత, మహితం = గొప్పజేయ బడినవానినిన్,

(ii) కిం = నీచంపుపనుల, కర = చేయు, జన = లోకులకు, మహితం = (శివుని) శూలమువంటివానిన్-

కిల్బిషాది రహితం ——

(కిల్బిష + ఆది రహితం), కిల్బిష = (ఆధివ్యాధిరూపమైన) రోగములు ; ఆది = మొదలైనవి (సంకటములు) రహితం = లేనివానిన్-

శంకర భక్తహితం ——

(i) శంకర = శివుని, భక్త = కొల్చువారికి, హితం = మేలొనర్చు వానిన్ [సూర్యునికి ఈశాన దిక్కున బుధగ్రహమునకు స్థానమైనందున ఈశానుని ( = శివుని) భక్తులయెడ బుధుఁడు హితుఁడు కాకపోడు]

(ii) శం = నెమ్మదిని, కర = కలుఁగఁజేయువాఁడు, కనుక, భక్త = (తన్ను) కొల్చువారికి, హితం = మెలొనర్చువానిన్.

సదానంద హితం ——

(సదా + ఆనంద హితం), సదా = ఎల్ల వేళలన్, ఆనంద=ఆనందమయుఁడగు నారాయణమూర్తి (తన ప్రత్యధిదైవతముగ) హితం = ధరింపబడిన వానిన్-

[సదానందుని నారాయణమూర్తిని ప్రత్యధిదైవతముగ దాల్చిన వానిన్.]

బుధ మాశ్రయామి సతతం = బుధు నెల్లపుడుం బ్రాపుఁగొనుచున్నాడను

# ౪. బుధగ్రహః

## తాత్పర్యము

పల్లవి :—

సర్వము నెఱింగినవానిని బుధగ్రహము నెల్లపుడు ప్రాపుఁ గొనుచున్నాను. దేవతలచేత విశేషముగ స్తోత్రము జేయఁ బడునట్టియు, చలివెలుంగునకు బృహస్పతి భార్యయైన తారయందుఁ బుట్టినవానిని బుధుని నెల్లపుడుఁ బ్రాపుఁ గొనుచున్నాఁడను.

అనుపల్లవి :—

తా. ప్రాజ్ఞులచేత తన పుట్టుకయొక్క పూర్వోత్తరములు తెల్పఁబడినట్టియు, కాని బ్రాహ్మణులచేత సంతోషపెట్టఁబడినట్టియు, తియ్యని మనోహరమైన కవితాశక్తిని ధారాళముగఁ బెంపొందించునట్టియు, తాను సంపన్నుఁడు గాన గొల్చువారికి సంపత్కరుండైనట్టి బుధుని నెల్లప్పుడుం బ్రాపుఁగొనుచున్నాను.

చరణము :—

తా. ఎఱ్ఱని మైచాయగలట్టియు, బృహస్పతికిని షణ్ముఖునికిని ఆనందము ప్రోత్సహించు (గల్గించు) వానికి, (తన కధిదైవతము) జగద్గురుండైన విష్ణుని యొక్కయు, (తనకు ప్రత్యధిదైవతము) షణ్ముఖుని యంతర్యామి యైన నారాయణుని యొక్కయు ఆనందమయరూపముఁ గలట్టియు, అంగారక గ్రహమునకు శత్రువైనట్టియు, మెడలో కెంపులదండ, శిరమునఁ గిరీటము, భుజములకు కెట్టకడియములను, ముంజేతులకు కంకణములును మొదలైనవి దాల్చినట్టియు; నక్షత్రరాసులన్నింటను మనము నెక్కుడుగ నాకర్షించు మిథునకన్యల నేలునట్టియు, పుస్తక హస్తుని బుధుని నెల్లపుడుం బ్రాపుఁగొనుచున్నాను.

మధ్యకాల సాహిత్యము —

తా. నీచంపు పనులు సేయువారలకు శివుని శూలమువంటివాఁ డైనట్టియు, తన యుపాసకులచే గొప్పజేయబడునట్టియు, శివభక్తులకు మేలొనర్చునట్టియు, ఆధివ్యాధి రూపమైన రోగములు సంకటములు లేనట్టియు, నెమ్మదిఁ గలుగజేయువాఁడు గనుక తన భక్తులకు మేలొనర్చునట్టియు, ఆనందమయుం డగు నారాయణ మూర్తికి హితుఁడైనవానికి బుధు నెల్లపుడు నాశ్రయించుచున్నాను.


28-వ మేళకర్తయగు హరికాంభోజి రాగ జన్యము

"బుధమాశ్రయామి"

నాటకురంజి రాగం - ఝంపెతాళం.

ఆరో : సరిగమదనిస
అవ : సనిదమగస

| | $1_7$ | ∪ | 0 |
|---|---|---|---|
| | పల్లవి<br>దె 1 వ్రే 2 వ్రే 3 వ్రే 4 వ్రే 5 వ్రే 6 వ్రే | దె | దె ఉ |
| 1. | సా మా - మ గ గా - మా ; - ; ; పా ; - ప మ గా - మ గ రీ | సా ; | ; ధా - నీ రీ |
| | బు . ధ . . మా . . . శ్ర యా . . . . . | మి | . స త . |
| | సా నీ - సా ; - ధా నీ - సా రీ - సా ; - ధా నీ - సా స ని | ని ద ధా | నీ సా - రీ గా |
| | త ం . సు ర వి ను త ం చ ం ద్ర తా . | . . రా | . సు త ం |
| 2. | సా మా - మ గ గా - మా ; - ; నీ - ని ద మా - గా మ వ - గ మ రీ | సా ; | ; ధా - నీ రీ |
| | బు - ధ . . మా . . . శ్ర . . యా . . . . . | మి . | . స త . |
| | సా నీ - సా ; - నీ సా - రీ గా - మా ; - గ ప మ గ - సా స ని | ని ద ధా | నీ సా - రీ గా |
| | త ం . సు ర వి ను త ం చ ం . . ద్ర తా . | . . రా | . సు త ం |
| 3. | సా మా - మ గ గా - మా నీ - ద ని సరి - స స ని ని - ద ద మ మ - గ గ సా | స ని స ని | ద ద ధా - నీ రీ |
| | బు . ధ . . మా . . . . . శ్ర . . . యా . . . . . . . | మి . . . | . . స త . |
| | సా నీ - సా ; - నీ సా - రీ గా - మా ; - గ వ మ గ - సా స ని | ని ద ధా | నీ సా - రీ గా |
| | త ం . సు ర వి ను త ం చ న్ . . ద్ర తా . | . . రా | . సు త ం |



| $1_7$ | ∪ | 0 |
|---|---|---|
| మధ్యమకాలసాహిత్యం | | |
| దె 1 వ్రే 2 వ్రే 3 వ్రే 4 వ్రే 5 వ్రే 6 వ్రే | దె | దె ఉ |
| దా నీ - నీ సా - మ గ సా - ; స ని - ని ద ని స-ద స ని ద-ద ద గ ప | మ గ స ని | ధా / ని సా / రి గా |
| మ ధు ర క వి . తా . ప్ర . ద ం . . మ . హా . నీ . . . | య . స ం | . / ప . / ద ం . (బుధ) |
| చరణం | | |
| సా ; - ; ; - రీ గా - మా ; - పా ; - ప మ గా - మ గ రీ | సా ; | నీ ; - ; ; |
| క ం . . క . మ . స మ . . . . . | ద్యు . | తి ం . . |
| నీ రీ - సా ; - నీ ; - ధా ; - నీ పా - ధా ; - ; ; | నీ రీ | సా నీ - సా ; |
| గు . రు గు హ ము . దా . . . | కృ . | తి ం . . |
| సా ; - సా ; - సా ; - సా నీ - గా రీ - రీ సా - ; ; | సా మా | గా ; మా ; |
| క జ వై . . రి . ణ ం . . | మ . | ణి మ |
| దా ; - దా ; - మా దా - దా మా - మా,ప - గా మా - రీ ; | సా నీ | ధా నీ - సా ; |
| క ట హా . . . ర . కే . . . | యూ . | . . ర |

| $1_7$ | ◡ | 0 |
| --- | --- | --- |
| ద 1 ద్రే 2 ద్రే 3 ద్రే 4 ద్రే 5 ద్రే 6 ద్రే | ద | ద ఊ |
| గా సా – ; ; – సా ; – నీ సా – ; ; – నీ ; – దా ; | నీ పా | దా నీ – సా ; |
| క ం . . క ణా . . . ది ధ | ర . | ణ ం . |
| ని రి – సా ; – సా నీ – సా నీ – దా ; – దా ; – నీ పా | దా ; | నీ ; – సా ; |
| క . మ నీ . . . య త ర . | మి | ధు న |
| గా సా – ; ; – రి గ మ గ – గ ప మ గ – సా ; – సా నీ – సా నీ | దా ; | నీ పా – దా ; |
| క . . . న్యా . . . . . . . ది ప ం . . | పు . | . . స్త |
| ని స రి – స ని దా – మా ద ని – దా మా – మా గా – సా నీ – ధా నీ | సా గా | గా సా – ; ; |
| క . . క . . ర ం . . . న . పు ం . . | స . | క ం . . |
| మద్యమకాలసాహిత్యం | | |
| సా ; – నీ దా – నీ పా – ద ని ద ని – ప దా , – దా నీ – సా స ని | దా నీ | సా మ గ – సా ; |
| క ం క ర జ న మ . హి . త ం . . క . ల్బి షా . | . ది | ర . హి . త ం |
| ధా నీ – సా నీ – సా ; – సా స ని – ని ద ని స – ద స ని ద – ద స ని ద | మ ద మ గ | స ని దా ని సా , రి గా , ॥ |
| క ం – క ర భ క్త హి . త ం . . స . దా . . . న ం | . . ద . | స . . హి . త ం ॥ |

శ్రీః

# ౫. "బృహస్పతి గ్రహః"

## అఠాణరాగము - త్రిపుటతాళము

పల్లవి : బృహస్పతే తారాపతే బ్రహ్మజాతే నమోస్తుతే ॥ (బృహ)

అనుపల్లవి : మహాబలవిభో గీష్పతే మంజుధనుర్మీనాధిపతే
మహేంద్రాద్యుపాసితాకృతే - మాధవాది వినుతధీమతే॥
(బృహ)

చరణం : సురాచార్యవర్య వజ్రధర - శుభలక్షణ - జగత్త్రయగురో
జరాదివర్జితాక్రోధకచ జనకా శ్రితజన కల్పతరో
పురారిగురుగుహసంమోదిత పుత్రకారక దీనబన్ధో
పరాదిచత్వారివాక్యరూపప్రకాశక దయాసిన్ధో

మధ్యకాల సాహిత్యం ; { నిరామయాయ నీతికర్త్రే నిరంకుశాయ విశ్వభర్త్రే
నిరంజనాయ భువనభోక్త్రే నిరంశాయ సుఖప్రదాత్రే ॥

---

బృహస్పతే :—

(i) దేవతల(కు)ను, (ii) వేదమంత్రముల(కు)ను, ప్రభూ, నడపువాడా!

తారాపతే :—

తారాదేవికి, పతే=మగడా!

బ్రహ్మజాతే :—

బ్రహ్మ=బ్రహ్మవలన, జాతే=పుట్టినవాడా!

[బ్రహ్మకు మానసపుత్రుఁ డంగిరసుఁడు - అంగిరసుని కొడుకు బృహస్పతి - కనుక బృహస్పతి బ్రహ్మజాతుఁడు - ఈ గ్రహమునకు బ్రహ్మ ప్రత్యధిదైవతము]

నమోస్తుతే :—

(నమః+తే+అస్తు) తే=నీకు, నమః=నమస్కారము, అస్తు=అగునుగాక!

పరాదిచత్వారి వాక్యరూపప్రకాశ —

(1) (పర+ఆది, చత్వారి, వాక్యరూప, ప్రకాశ) పరాది = పరబ్రహ్మ మొదలైనట్టి చత్వారి = నల్వురిం (పరబ్రహ్మ, శివుఁడు, నారాయణుఁడు, ఇంద్రుఁడు - వీరి నల్వురం) గూర్చిన, వాక్య = పల్కులు, రూప = యాథార్థ్యమును, ప్రకాశక- ప్రకటించువాఁడా! (లోకములకుం జాటువాఁడా!)

దయాసింధో —

సింధువువలె (సముద్రమువలె) నపారమైన, దయగలవాఁడా! ఉదార కరుణామయా!

## ౨. ధ్యానము

నిరామయాయ —

నిర్ + ఆమయాయ - ఆమయములు (=ఆధివ్యాధి రూపములైన జాడ్యములు) లేనివానికొఱకు

నీతికర్త్రే —

నీతి = లోకంపు నడవడి, కర్త్రే = విధించు (వృద్ధిపఱచు) వానికొఱకు, ('బృహస్పతి నీతిశాస్త్రము' ఒకటి గలదని ప్రతీతి.)

నిరంకుశాయ —

(నిస్+అంకుశాయ) అడ్డులేనివానికొఱకు, స్వచ్ఛందుఁడైనవానికొఱకు,

విశ్వభర్త్రే —

విశ్వ=జగము (నంతయును) భర్త్రే=(జ్ఞానదానమున) పోషించువానికొఱకు,

నిరంజనాయ —

(నిస్ + అంజనాయ) (ఇట్లుండినను) (విశ్వభర్తయైననుంగూడ) అంజనము అంటుసొంటు, లేనివానికొఱకు,

భువనభోక్త్రే :—

భువన = లోకములను, భోక్త్రే = అనుభవించువానికొఱకు -

['స్వయం తీర్త్వా పరాన్ తారయతి' అను న్యాయముంబట్టి బృహస్పతి తా ననుభవించిగాని, ఇంద్రాది లోకపాలుర కితవు, నిడఁజాలువాడుకాడు గదా!]

నిరంశాయ —

'భువనభోక్త' తానైననుంగూడ అం దావంతయేని (అంశ) పాలులేని వానికొఱకు - [ఈతని భోక్తృత్వము నిష్కామ్యమని ధ్వని.]

సుఖప్రదాత్రే —

సుఖ = సుఖములను, (ఆశ్రితులకు) ప్రదాత్రే = అవారికి నొసంగువాని కొఱకు.

## ౩. అర్పణము

తే=ఇట్టి నీకొఱకు నమః=నమస్కారము, అస్తు=అగునుగాత!

## ౫. బృహస్పతిగ్రహః

## తాత్పర్యము

పల్లవి —

దేవతలను వేదమంత్రములను నడుప సమర్థుఁడైనట్టియు తారాదేవికి మగం డైనట్టియు, బ్రహ్మవలనఁ బుట్టిన బృహస్పతీ! నీకు నమస్కారము.

అనుపల్లవి —

తా. ఇంద్రునివలె (లేక) వాయువుం బోలిన శక్తిసామర్థ్యములు గలట్టియు, వాక్కుల కధినాథుండైనట్టియు, మనోహరములగు ధనుర్మీనములను నక్షత్రరాసులు రెంటికి నేలిక గన్నట్టియు, దేవేంద్రాది దిక్పాలురచే శుశ్రూషింపఁ బడునట్టియు, ప్రకృతిని ద్రోసి (యతిక్రమించి) స్వస్వరూపానంద మనుభవించు వారిచే ప్రశంసింపఁబడు ప్రజ్ఞావంతుఁడవైన బృహస్పతీ నీకు నమస్కారము.

చరణము —

దేవతలచే నాచార్యపట్టమున కెన్నుకొనబడఁదగినట్టియు, నీ కధిదైవతమైన యింద్రుని వజ్రాయుధము ధరించినట్టియు, (స్వయంప్రకాశమైన వజ్రమణిం దాల్చినట్టియు), శుభలక్షణుఁడవౌటను ముల్లోకములకు సర్వార్థములను వచించు నట్టియు, పుట్టుట, పెరుగుట, చచ్చుటలు అను నీ సంసృతి (సంసారము) లేనట్టియు, క్రోధ మెఱుంగని కమనికి తండ్రివైనట్టియు, చేరి కొల్చువారి కోర్కెలనిడు కల్పభూజమవైనట్టియు, నసురవిజయ సందర్భమున శివుని చేతను షణ్ముఖుని చేతను నభినందనముల నందగల్గినట్టియు, పుత్రసంతాన సంపత్తిని బెంపొందించునట్టియు, దిక్కులేనివారికి మట్టమువైనట్టియు, బ్రహ్మ, విష్ణు, రుద్రేంద్రులం గూర్చిన పల్కుల (వేదమంత్రముల) యాథార్థ్యముం బ్రకటించునట్టియు, అపారమైన దయగల యో బృహస్పతీ! నీకు నమస్కారము.

29-వ మేళము ధీరశంకరాభరణ రాగ జన్యము

"బృహస్పతే"
అఠాణ రాగము - త్రిపుట తాళము

ఆరో : సరిమపనిస
అవ : సనిదాపమపగారిస

ని* = కైశికి నిషాదము

| | $1_3$ | | | 0 | | 0 | |
|---|---|---|---|---|---|---|---|
| | పల్లవి | | | | | | |
| | ద | 1 వ్రే | 2 వ్రే | ద | ఉ | ద | ఉ |
| 1. | సా సని - | దా సని - | సా ; | ; ని* స - | ని* పదని* | పా / ని* ని* - | పమపా |
| | బృహా . | . స్ప . | తే . | . తా . | . . రా . | . ప . | తే . . |
| 2. | సా సని - | దా సని - | సరిస | సా / నిసరిస - | ని* పదని* | పా / ని* ని* - | పమపా |
| | బృహా . | . స్ప . | తే . . | . తా . . . | . . రా . | . ప . | తే . . |
| 3. | సా సని - | దా సని - | సరిస | సా / నిసరిమ-రిస | నిపదని* | పా / ని* ని* - | పమపా |
| | బృహా . | . స్ప . | తే . . | . తా . . . | . . . . రా | . ప . | తే . . |
| | పా,స - | దసదాపమ- | పాని* పమప | పమగా ; - | గాగమ | పాని* ప - | మపని* స |
| | బ్ర . | హ్మ . . జా . | . . . . . | తే . . . | నమో . | . స్తు . | తే . . . |
| 4. | రిమరిసారిసనిససని - | దా సని - | సరిస | సా / నిసరిమ-రిసనిపదని* | | పా / ని* ని* - | పమపా |
| | బృ . . . . . . . హా . | . స్ప . | తే . . | . తా . . . . . . . రా . | | . ప . | తే . . |
| | మపాస - | దసదాపమ- | పాని* పమప | పమగా ; - | గాగమ | పాని* ప - | మపని* స |
| | బ్ర . . | హ్మ . . జా . | . . . . . | తే . . | నమో . | . స్తు - | తే . . . |

| $1_8$ | | | 0 | | 0 | |
|---|---|---|---|---|---|---|
| డ | 1 వే | 2 వే | డ | ఉ | డ | ఉ |
| రీమ రి సా రి స ని స స ని - దా | స ని - | స రి స | సా ; - | ; ; | ; ; - | ; ; ॥ |
| బృ. . . . . . . . హ. | . స్ప . | తే. . | . . | . . | . . | . . ॥ |

అనుపల్లవి

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| పా ని మ - | పా/సా - | స ని దా స ని | సా ; - | ; స ని దా | స ని స ని - | స రీ స |
| మ హా . | . బ | ల . . వి . | భో . | . గి . . | . . వ్వ . | తే . . |
| ; సా - | స ని ని రి - | సా, ని | రి స రి ని - | ని స ని ప | ని ప ని ప - | ద నీ ప |
| . మం | జు . థ . | ను . | ర్మి . . . | నా . . . | ధి . ప . | తే . . |
| పా ని మ - | పా మ రి - | రి మ రీ | సా, ని - | ని రి సా రి స్ | దా ద రి - | స ని సా |
| మ . హే | ం ద్రా . | . . ద్యు | పా . | సి . తా . . | . కృ . | తే . . |
| ; ద రి - | స రి ని స - | ని ద దా | ద ప స ని - | రి స ని ప | ని ప ప మ - | మ ప ని స ॥ |
| .మా. | ధ . వా . | . . ది | వి . ను . | త . ధీ . | . . మ | తే . . . ॥ |

(బృహా)

ఇచ్చట పల్లవియొక్క 4 వ సంగతిని పాడుకొనవలెను.

| 1₈ | 0 | 0 |
|---|---|---|
| చరణం | | |
| దె 1 త్రే 2 త్రే | దె ఊ | దె ఊ |
| దా దా - ; ద ప - సీ ద దా<br>సు రా . చా . . . ర్య | దా, ని సా - సా పా<br>వ . . ర్య వ | ; సీ ద - ద ప ప మ<br>. త్రజ . ధ . ర . |
| ప మ ప మ - పా ద సీ దా - పా మా<br>శు . భ . ల . . . క్ష ణ | మ పా ప మ - గా గ మ<br>జ . గ . . త్ర . | పా ని ప - ద సీ ప<br>య గు . రో . . |
| మ ప ప మ గా - ; మా - పా, మ<br>జ . రా . . . ది వ . | ద ప దా - ; దా<br>రి జ . తా . . క్రో | ; దా - ద ప సీ ద<br>. ధ క . చ . |
| దా / ద ని సీ రీ - సా ; - సీ రీ ని సీ<br>. జ . న . శా . . . శ్రిత | ; సీ ని దా దా - ద ని స రీ స రీ సీ ని<br>. జ . . న క . . . . . . ల్ప . | పా ని ప - ద సీ ప<br>. త . రో . . |
| ప స సా - ; రీ - రీ ప మ - మా ద వ<br>పు . రా . రి గు . . రు . . | ప సీ దా దా - ద ప సీ ని<br>గు . . హ సం . . | సా, ని - రీ సా<br>మో . ది త |
| రీ రీ మ - రీ సా - , ని ని రీ<br>పు . . త్రకా . . ర . | సీ రీ / ని సీ - ని ద దా -<br>క . దీ . . . న | ప ద ప రీ - సీ ని సా<br>బ న్ . ధో . . |

| 1₈ | | | 0 | | 0 | |
|---|---|---|---|---|---|---|
| దె | 1 వ్రే | 2 వ్రే | దె | ఉ | దె | ఉ |
| పా రీ - | రి మ రీ - | సా, ని | రీ, మ - | రి స సా సా | , ని ని రీ - | సా, రి |
| ప రా | . . ది | చ . | త్వా. | రి . . వా | క్ స్వ. | రూ . |
| ని స ని ద - | నీ స రి స రి ని స - | ని ద దా | ప ద ప *ని - | సా రి స *ని స | పా *ని ప మ ప - | రీ మ మ రి స |
| ప . . . | ప్ర. . . . కా. | . . . శ | క . ద . | యా. . . . | సి న్. . . | ధో. . . . |
| మద్యమకాల సాహిత్యం | | | | | | |
| *ని సా రి - | మా ప/ *ని - | ప ప/ (*ని ప | దా/ ద ద - | , రి సా | స/ స ని దా ద - | పా సా |
| ని రా మ | యా య నీ | . తి క . | శ్రే ని ర | ౦జ శా | య వి . . శ్వ భ | శ్రే |
| *ని సా స - | మ రి స/ రి - | స రి సా | స ని స రి/ స ని స రి - | స రి స ని దా దా | ద దా ప - | ద ప ప మ మ ప ని *స |
| ని రం జ | నా. య భు | వ న భో | శ్రే. . . ని . రం | . . శా. . య | మ ఖ ప్ర | దా. . . త్రే. . . |
| | | | | | | (బృహ) |

శ్రీః

## ౬. "శ్రీ శుక్రభగవంతం చింతయామి"

### ఫరజురాగం - అటతాళము

పల్లవి : శ్రీ శుక్ర భగవంతం। చింతయామి సంతతం సకల
తత్త్వజ్ఞం ॥

అనుపల్లవి : హే శుక్రభగవన్ మా మాశు పాలయ
వృషతులాధీశ। దైత్య హితోపదేశ ॥
కేశవ కటాక్షైక నేత్రం, కిరీటధరం, ధవళగాత్రం ॥
శ్రీ శుక్ర ॥

చరణం : వింశతి వత్సరోడు దశవిభాగ మష్టవర్గం
కవికళత్రకారకం రవి నిర్జరగురువైరిణం
నవాంశ హోరాద్రేక్కాణాది వర్గోత్తమావసరసమయం
వక్రోచ్చ నీచ స్వక్షేత్ర వరకేంద్ర మూలత్రికోణం ।
త్రింశాంశ షష్ట్యంశైరావతాంశ పారిజాతాంశ గోపురాంశ
రాజయోగకారకం రాజ్యప్రదం గురుగుహాముదం ॥
శ్రీ శుక్ర ॥

---

శ్రీ శుక్రభగవంతం :—

(శ్రీ, శుక్ర, భగవంతం). శ్రీ = సంపద్యుక్తుఁడైన, శుక్ర=శుక్రనామకుఁడైన (i) తెల్లనివర్ణముగల (ii) రుద్రుని రేతస్సువలన పుట్టిన (iii) శుక్=దుఃఖమును ర=(దేవతలకు) ఇచ్చునట్టి

భగవంతం = పూజ్యుని

జగత్ప్రాణుల ఉత్పత్తి (పుట్టువు) ఆయతి (ప్రభావము) ఆగతి (రాక) గతి (పోక) వీనిని, విద్యను అవిద్యను దెలిసినట్టివాఁడు భగవంతుఁడు (భగవానుఁడు) పూజ్యుఁడు. శుక్రున కట్టిఎఱుక గలిగియుండినందున పూజ్యుడు

శ్లో. ఉత్పత్తి మాయతించైవ భూతానా మాగతిం గతిమ్, వేత్తి విద్యా మవిద్యాంచ సవాచ్యో భగవానితి.

సకలతత్త్వజ్ఞం —

(సకల తత్త్వజ్ఞం) సకల=సంపూర్ణముగ, తత్త్వ = తత్త్వములను [ఇవి ఈ తత్త్వములు పంచవింశతి (౨౫).—ప్రకృతులు ౮ (ఎనిమిది) వికారములు ౧౬ (పదునాఱు), పురుషుఁడు ౧ (ఒకడు) చేరగా ఇఱువదియైదు తత్త్వములు] జ్ఞం = తెలిసినవానిన్.

సంతతం —ఎడ తెరపిలేక

చింతయామి —ధ్యానించుచున్నాడను.

హేశుక్రభగవన్ —ఓ పూజనీయుడైన శుక్రుఁడా.

వృషతులాధీశ —(వృషతుల + అధీశ).

వృష=వృషభము, తుల=తుల [అను నీ రెండు నక్షత్రరాసు]లకు (ను), అధీశ= ఏలికా! (ఏలువాఁడా!)

[అనుబంధము C]

దైత్య హితోపదేశ —

(దైత్య హిత+ఉపదేశ) దైత్య=దితి సంతతివారికి (రక్కసులకు) తన శిష్యులకు [శుక్రుఁడు రాక్షసుల కాచార్యుఁడు]. హిత = మేలుగలిగించు విషయములను ఉపదేశ = బోధించువాఁడా !

మామాశుపాలయ —

[మామ్+ఆశుపాలయ). మామ్=నన్ను, ఆశు=శీఘ్రముగన్, పాలయ = ఏలుకొనుము.

కేశవ కటాక్షైక నేత్రం —

(కేశవ కటాక్ష+ఏక నేత్రం) కేశవ=శ్రీమహావిష్ణుని (అవతారమైన వామనుని) కటాక్ష=(కట+అక్ష) క్రీకంటిచూపువలన్, అనుగ్రహమునన్ (1) ఏక నేత్రం ఏక=ఒక్కటియే, నేత్రం=కన్నుగలవానినిన్ [శుక్రుఁడేకాక్షి అని పురాణప్రసిద్ధి.

వామనునికి మూడడుగుల నేలను దైత్యనాథుడు బలిచక్రవర్తి ధారాదత్తము చేయనుండెను. అట్టితఱి నాచార్యుఁడు శుక్రుఁడు, ఆవచ్చిన బుద్ధవామనుఁడు చక్రవర్తి బలిని నిగ్రహింప నరుదెంచియున్న శ్రీమహావిష్ణుఁడని యెఱింగి, దానమీఁద గదని బలికెంత చెప్పినను ఆచక్రవర్తి వినడయ్యెను. అయ్యెడ, శుక్రాచార్యుఁడు సూక్ష్మరూపియై ధారాపాత్ర కంఠమున నడ్డముగఁ దానిచ్చెను. జలధార సాగనీయ కుండుటకు కారణమును వామనుఁడు (వెన్నుఁడు) తెలిసి ఆగ్రహించుటకు మాఱుగ ననుగ్రహించి (దయదాల్చి) శుక్రుని వీక్షణప్రభావము తగ్గకుండ పుల్లతో ధారాపాత్రలోనికిం గ్రుచ్చి శుక్రుని కంటినొక్కటి లొట్టపుచ్చి నీరు పాత్రనుండి జలజల గురిపించెను. శుక్రుని నాటి నిషేధప్రయత్న మానాడు తనకే యనర్థము గల్గించెనని యైతిహ్యము కాని వెన్నుని యనుగ్రహపాత్రుఁడై అట్లు వెలయుటంజేసి 'శుక్రగ్రహము' ఉపాసితవ్యుడని ధ్వని.

(1) (ii) ఏక=ప్రధానమైన, నేత్రం=వీక్షణ ప్రభావముగలవానినిఁ

కిరీటధరం ——

కిరీట=(శిరమున) బొమిడికను, ప్రభావముగల వానినిన్ ధరం=దాల్చినవానిఁ

ధవళగాత్రం ·——

ధవళ=తెల్లని (శుభ్రమైన), గాత్రం=శరీరము గలవానిఁ.

వింశతి వత్సరోడు దశవిభాగం ——

(వింశతి వత్సర+ఉడుదశ విభాగం)

వింశతివత్సర = ఇఱువదేండ్లు ; ఉడుదశ = (నరుని పూర్ణాయువునందు) నక్షత్రదశలలో, విభాగం = పాలుగలవానిఁ.

[నరునకు పూర్ణాయువు 'ఖాశ్వీచంద్రాబ్ధా (0,2,1) అనగా 120 (నూట ఇఱువది) సంవత్సరములు. ఈ 120 సంవత్సరాలలో ——

సూర్యునికి 6, చంద్రునికి 10, కుజునికి 7, రాహువునకు 18, గురువునకు 16, శనికి 19, బుధునకు 17, కేతువునకు 7, శుక్రునకు 20–వెరసి 120 సంవత్సరములు అని ఆయాగ్రహములకు 'ఉడుదశలు' విభాగింపబడినవని తెలియనగును. ఇందు శుక్రగ్రహమునకు 20 ఉడుదశలు గాంచనగును]

అష్టవర్గం ——

(తాను గొల్చువారికి సమస్తభోగభాగ్య ప్రదాత ఇతఁడుగాన) అష్ట=ఎనిమిది విధములైన, వర్గం=ఐశ్వర్యవర్గము గలవానిఁ.

[అణిమ, మహిమ, గరిమ, లంఘిమ, ప్రాప్తి, ప్రాకామ్యము, ఈశత్వము, వశిత్వము—ఈ ఎన్మిదియు నైశ్వర్యవర్గము శుక్రుఁడు తానే ఐశ్వర్యవర్గము గలవాఁడౌటంజేసి తన దశకలవారికి కామప్రదుండగు చున్నాఁడు]

కవికళత్రకారకం —

(కవికళత్రకారకం) కవి=(I) చాతుర్యముచేత (లోకనీతి) వర్ణించువానికిన్ [శుక్రప్రోక్తమని 'శుక్రనీతి' యనుగ్రంథము ప్రచారమున గలదు.]

(II) తనదశగలవారిని) కవి=కయిత జెప్పువారినిగను, కారకం = చేయువానికిన్.

కళత్ర=భార్యాభోగము గలవారినిగ, కారకం = చేయువానికిన్.

రవి నిర్జరగురు వైరిణం —

(రవి నిర్జరగురు వైరిణం) రవి=సూర్యునకును, నిర్జరగురు=దేవతల యొజ్జయైన బృహస్పతికిని, వైరిణం = శత్రువైనవానికిన్.

రవి శుక్రుల కన్యోన్యవైరము శాస్త్రదృష్టము, కాని నిర్జర (దేవతల) గురువ (ఒజ్జ)కు, బృహస్పతికిని, శుక్రునకుగల వైరము పరస్పరము (అన్యోన్యము) గాదు, బృహస్పతి శుక్రునెడఁ బగఁ బాటించు నేగాని, శుక్రునకు మాత్రము దేవగురు నెడ (బృహస్పతియెడ) పగలేమి పురాణప్రసిద్ధము. ఇందువనే, బృహస్పతి సుతుని, 'కచుని' శుక్రుఁడు దన శిష్యునిగఁజేకొని తన స్వత్వముగ నుండిన 'మృతసంజీవని' విను కళను 'దేవయాని' అను తనకన్న కూతు నా కచున కొసంగి అనుగ్రహించి పుచ్చెనని యైతిహ్యము]

నవాంశ హోరాద్రేక్కాణాది వర్గోత్తమావసర సమయం —

(1 నవాంశహోరా ద్రేక్కాణ+ఆది వర్గ+ఉత్తమ+అవసర సమయం)

నవాంశ = (మకరతులాంశలందు) నవాంశమునకును, హోరా=(వృషభలో ప్రథమమును, తులలో ద్వితీయమునునగు చంద్ర) హోరాకును,

ద్రేక్కాణ = (వృషభమున ద్వితీయమును, తులలో ప్రథమమును నగు) ద్రేక్కాణములకును,

ఆది=(ఇవి) మొదలైన [అనగా, 4 ద్వాదశాంశ (వృషభతులలో ద్వాదశాంశములకును 5. త్రింశాంశలలో వృషభతో మొదటి, తులలో కడపటి పంచాంశములకును 6. లగ్నమున వృషభతులా లగ్నములకును]

వర్గ=[ఈపై 6 (షట్)] వర్గులయందు ఉత్తమ = శుభకరమైన, అవసర = (ఆధిపత్య) స్థానములు, సమయం = నియామకము(గ) (ఏర్పాటుగ) కలవానికిన్ - [అనుబంధము A.]

వక్రోచ్చ నీచ స్వక్షేత్ర వరకేంద్ర మూలత్రికోణం ——

(వక్ర+ఉచ్చ నీచ స్వక్షేత్ర వరకేంద్ర మూలత్రికోణం) వక్ర = (కన్యలో 27 భాగమున) వక్రమును,

ఉచ్చ=(మీనరాశిలో) ఉచ్చమును,

నీచ=(మీనకు ఏడవదియగు కన్యలో) నీచమును,

స్వక్షేత్ర = (తులారాశిలో కడపటి మూడుభాగములు) స్వక్షేత్రమును,

వరకేంద్ర=(మీనరాశిలో 27 వ ఇఱువదియేడవ భాగము) వరకేంద్రమును,

మూలత్రికోణం = (తులారాశిలో మొదటి 27 ఇఱువదియేడు భాగములు) మూల త్రికోణమును - అను వీనిని (ఈవివిధగతులను) గలవానిని

[అనుబంధము B]

త్రింశాంశ షష్ట్యంశైరావతాంశ పారిజాతాంశ గోపురాంశ రాజయోగాంశ కారకం ——

(త్రింశాంశ, షష్ట్యంశ + ఐరావతాంశ, పారిజాతాంశ, గోపురాంశ - రాజయోగాంశ కారకం)

త్రింశము, షష్టి, ఐరావతము, పారిజాతము గోపురము అను (వివిధశుభకరములైన ఈ), అంశ=అంశలుగల రాజయోగాంశ=రాజయోగమును (ఫలప్రాప్తిని) కారకం = కలుగజేయువానిని.

రాజ్యప్రదం ——

రాజ్యలాభము నభివృద్ధిపఱచువానిని

గురుగుహాముదం.——

(కనుక) (ఇట్లు తా నుపాసితులకు)

(I) గురు=గొప్ప, గుహా=రక్షణమున (అగుటలో),

ముదం=సంతసము గలవానిని తానై సంతసపడువానిని

(II) గురు=(తనను శత్రువుగ జూచు) దేవగురువు బృహస్పతియొక్క, గుహా= అంతరంగమున (ప్రకటముగఁ గాకపోయినను) ముదం = (తనయెడ) సంతసముగల వానిని - [బృహస్పతి శుక్రుని సద్భావమునకు లోలోన సంతసించు ననని భావము]

శ్రీ శుక్రభగవంతం సంతతం చింతయామి.

— o —

పల్లవి —

తా. సంపద్యుక్తుఁడ వైనట్టియు, రుద్రశేతోద్భవుం డైనందున, దేవతలకు సుఖప్రదుండవైనను పూజ్యుండవును, సకలతత్త్వముల నెఱింగిన శుక్రనాముండ వగు నిన్నెడ తెఱపి లేక ధ్యానించుచున్నాఁడను.

అనుపల్లవి —

తా. పూజ్యుఁడైన శుక్రుఁడా! వృషతులలను రెండు నక్షత్రరాసుల కెలు బడి గన్నట్టియు, శిష్యులగు దైత్యులకు మేలుగల్గు విషయముల బోధించునట్టి నీవు శీఘ్రమె నన్నేలుకొనుము.

వామనమూర్తియైన వెన్నుని అనుగ్రహమున, నొంటికంటె వాఁడవై (నను నీ వీక్షణప్రభావము తగ్గనట్టియు) తలఁ బొమిడికఁ దాల్చినట్టియు, శుభ్రమైన శరీరముగలట్టియు, తెల్లని మైచాయ అమరియున్నట్టి నిన్నెడ తెఱపిలేక ధ్యానించుచున్నాఁడను.

చరణము —


తా. నరులకు పరిపూర్ణాయువైన ౧౨౦ (నూటయిరువది) యేండ్లలో ఇరువ (౨౦) దేఁడులు నీదశాభోగము గలట్టివారికి సమస్త భోగభాగ్య ప్రదాతవైనందున అష్టైశ్వర్యములు గల్గినట్టియు, భజించువారికి భార్యాసంపత్తిని పెంపొందించునట్టియు, సూర్యునికిని దేవతల గురుడైన బృహస్పతికిని శత్రుడవైనట్టియు, నవాంశము, హోర, ద్రేక్కాణము మొదలగు షడ్వర్గనందు శుభకరమైన ఆధిపత్య స్థానముల నియామకము (ఏర్పాటు) గలట్టియు, వక్రము, ఉచ్చము, నీచము, స్వక్షేత్రము, వరకేంద్రము, మూలత్రికోణము—అను నీ వివిధగతులు గలట్టియు; అంశలలో త్రింశము (ముప్పది 30) షష్ఠి (అఱువది-౬౦), పారిజాతము, గోపురము అను వీనితో గూడిన రాజయోగమును (ఫలప్రాప్తిని) గల్గించునట్టియు; రాజ్యలాభమును పెంపొందించునట్టియవాడవు, గనుకనే, ప్రకట శత్రువైన బృహస్పతి కంతరంగమున సంతసముం గల్గించు నిన్నెడ తెఱపిలేక ధ్యానించుచున్నాఁడను.

15-వ మేళము
మాయామాళవ గౌళ రాగ జన్యము

"శ్రీ శుక్రభగవంతం"
ఫరజు రాగము - అట తాళము

ఆరో సగామపదనిస
అవ సనిదపమగరిస

| | 1₅ | | | | | 0 | | 0 | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| | పల్లవి | | | | | | | | |
| | ద | 1 వే | 2 వే | 3 వే | 4 వే | ద | ఉ | ద | ఉ |
| 1. | నీ - | ని ని - | సా, రి - | స ని పా - | దా | | | | |
| | శ్రీ | . . | శు . | . . . | . | | | | |
| | ద పా ద - | నీ - | సా - | స రి స ని - | ప ద | పా ద ని - | ద ప మా | గ రి - | గా |
| | త్ర . . | . | భ | గ . . . | . . | వ న్ . | . . . | తం | . |
| | , గ - | మ గ - | మ ని ని ప - | దా - | ; | | | | |
| | . చి | న్త . | యా. . | . | . | | | | |
| | పా, ని - | ద ప మ ద - | ప మ గా - | ; - | గ రి స ని | సా, రి - | గ గ | మా, ని - | ద ప మా |
| | . . | . . . . | | | మి . . . | స ం | . . | త . | . . . |
| | మ గ రీ - | మ గ ప మ - | గ రీ, - | ; - | రి స | | | | |
| | తం . | . . . . | . . | . | . . | | | | |
| | ద ప - | ద ని - | స రి స రి - | స ని పా - | ద ప | మా ప ద - | ప మ గా | గ మ - | ప ద |
| | స . | క . | ల . . | త . . | . . | త్వ . . | . . . | జ్ఞం | . . |



| | $1_s$ | | | | | 0 | | 0 | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| | ద | 1 వ్రే | 2 వ్రే | 3 వ్రే | 4 వ్రే | ద | ఉ | ద | ఉ |
| 2. | ప ద ని ద- | ప మ మా - | , గ - | మా - | ; | | | | |
| | షే. . . | . . . | . | శు | . | | | | |
| | పా - | ; - | ప ద - | ప ద నీ - | ని ద | పా ని ద - | ద మ | మా - | పా |
| | క్ర | . | భ . | గ . . | . . | వా . . | . న్ | మా | ం |
| | పా - | సా - | ; - | రి స సా - | ; | | | | |
| | అ | . | . | శు . . | . | | | | |
| | నీ - | ; - | గ రి - | సా - | ని స | స ని దా - | ని రి | స ని దా - | దా |
| | పా | . | ల . | య | వృ . | ష . . | తు . | లా . . | . |
| | ద ప - | గా - | మా - | ద ప | ద ప | | | | |
| | ధీ . | . | శ | ధై . | . . | | | | |
| | ద ని - | సా - | స ని - | గ రి - | సా | ని స - | స ని దా | ద ని - | సా |
| | త్యా - | హి | తో . | . . | ప | దే . | . . . | . . | శ |

మద్యమకాలసాహిత్యం

| | | | | | |
|---|---|---|---|---|---|
| | నీ - . | రి స - | సా స ని - | ద / ని - | స ని |
| | కే | శ వ | క టా . | షై | . క |

| 1₅ | | | | | 0 | | 0 | |
|---|---|---|---|---|---|---|---|---|
| ద | 1 ద్రే | 2 ద్రే | 3 ద్రే | 4 ద్రే | ద | ఉ | ద | ఉ |
| పా ని ద –<br>నే . . | పా –<br>త్రం | పా ద ప –<br>కి రి . | , మ –<br>ట | మ గ మా<br>ధ . రం | ; మ గ –<br>. ధ . | రి స<br>వ ళ | గ మ –<br>గా . | దా ‖<br>త్రం ‖ (శ్రీ) |
| | | చరణం | | | | | | |
| పా –<br>విం | ; –<br>. | ; –<br>. | దా –<br>శ | పా<br>తి | | | | |
| పా –<br>వ | , మ –<br>. | దా –<br>త్స | పా ద ప –<br>ల్యో . . | మా<br>. | గా మ గ –<br>డు . . | మా ప మ<br>ద . . | గ రి –<br>శా . | గా<br>. |
| మా –<br>వి | గా మ ప –<br>భా . . | మా, ప –<br>. . | గ రి –<br>గం | గా<br>. | | | | |
| స ని̣ –<br>అ . | ధ̣ ని̣ –<br>. . | సా –<br>ష్ట | మ గ –<br>శ . | రి ప<br>. . | ప మ మా –<br>ర్గం . | ;<br>. | 1. ; –<br>2. ; – | ;<br>గ మ<br>క . |
| ప ద –<br>విం | ని సా –<br>. . | ని ద –<br>క . | ద ప –<br>శ . | ద ప –<br>. . | | | | |
| ద మ –<br>త్రి . | మ గ ప మ –<br>కా . . . | రి –<br>. | ; – | ప మ<br>ర . | గ రి –<br>కం | , స<br>. | ; –<br>. | సా రి గ<br>ర . . |

| 1ద | | | | | 0 | | 0 | |
|---|---|---|---|---|---|---|---|---|
| ఆ | 1 వ్రే | 2 వ్రే | 3 వ్రే | 4 వ్రే | ఆ | ఊ | ఆ | ఊ |
| రి స నీ - | సా, రి - | గా - | గా - | గా | | | | |
| వి . . | ని . | . | రజ | ర | | | | |
| గ రి - | గా - | మా, ద - | పా, ద - | మ ప | గ మ - | గ రి | , స - | సా |
| గు . | రు | వై . | . . | రి . | ణ ం | . . | . | న |
| సా - | ; - | సా - | సా | ; | | | | |
| వాం | | శ | హా | . | | | | |
| రి సా ని - | నీ - | సా - | ; - | ని సా రి | సా, రి - | ని సా | ని ద - | ద ని |
| రా. . | . | త్రే | . | కా... | . . | ణా. | . . | ది . |
| ని సా - | ని ద - | ద ప - | ద ప - | మా ప ద | | | | |
| వ . | . . | ర్గో. | . . | త్త . . | | | | |
| ప మ మా - | , గ - | మ ప - | , గ - | మా | దా - | నీ | సా - | ; |
| మ . . | . | అ వ | స | ర | స | మ | యే | . |
| నీ - | ; - | సా ని - | గ రి - | సా | | | | |
| వ | . | క్రో. | . . | చ్ఛ | | | | |

| 1₅ | | | | | 0 | | 0 | |
|---|---|---|---|---|---|---|---|---|
| దె | 1 వ్రే | 2 వ్రే | 3 వ్రే | 4 వ్రే | దె | ఉ | దె | ఉ |
| ని సి – | ని ద – | ని రి – | సీ / – | ద ని | దా / – | పా ద ప | పా – | మా |
| సీ . | . . | చ . | . | స్వ . | . | షే . . | . | త్ర |
| మ గ – | రి స నీ | సా, రి – | గా – | గా | | | | |
| వ . | ర . . | కే . | న్ | ద్ర | | | | |
| మా, ద – | పా, ద – | ప మ మా – | , గ – | ప మ | గ రి – | ప మ | గ రి – | , స |
| మూ . | . . | ల . | త్రి | . . | క్షో . | . . | ణే . | . |

మధ్యమకాలసాహిత్యం

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| రి స – | సా – | స / ప – | సి సి – | , సి | | | | |
| త్రిం | శాం | శ ష | . ష్టాం | శై | | | | |
| ని గి – | రి సి – | ని ద – | ద / ద – | గ మ | పా – | దా, ని | నీ – | ద ద |
| . రా | . వ | తాం | శ పా | . రి | జా | తాం శు | గో | . పు |
| ని ద – | ప / గ – | , మ / – | ప ద – | నీ | | | | |
| రాం | శు రా | జ | యో . | గ | | | | |
| స రి నీ – | ద ప – | , / ప – | మ ప – | గ మ | , / గ – | మ ప | ద మ – | ద ని ॥ |
| కా . . | ర కం | రా | . జ్య | ప్ర దం | . గు | రు గు | హ ము | దం ॥ (శ్రీ) |

శ్రీః

# "౭. శనైశ్చరగ్రహః"

యదుకులకాంభోజి - ఆదితాళము

పల్లవి : దివాకర తనూజం శనైశ్చరం ।
ధీరతరం సంతతం చింతయేఽహం ॥

అనుపల్లవి : భవాంబునిధౌ నిమగ్న జనానాం ।
భయంకరం అతిక్రూరఫలదం
భవానీశ కటాక్షపాత్రభూత
భక్తిమతా మతిశయ శుభఫలదం.

చరణం : కాళాంజన కాంతియుక్త దేహం
కాల సహోదరం కాకవాహనం
నీలాంశుక పుష్పమాలాకృతం
నీలరత్న భూషణాలంకృతం
మాలినీ వినుత గురుగుహముదితం ।
మకర కుంభరాశినాథం । తిలతైల మిశ్రితాన్న దీపప్రియం॥
దయాసుధాసాగరం । నిర్భయం ।
కాలదండ పరిపీడిత జానుం కామితార్థఫలద కామధేనుం ।
కాలచక్ర భేద చిత్రభానుం
కల్పితఛాయా దేవీసూనుం ॥

దివాకరతనూజం —

దివాకర = సూర్యుని, తనూజం = ఆత్మజును, కొడుకును

శనైశ్చరం —(శనైః+చరం) శనైః=మెల్లగ, చరం = నడమవానిని

ధీరతరం .—

అందరికంటె నిబ్బరము గలవానిని.

సంతతం —

ఎల్లప్పుడును, అహం=నేను, చింతయే=ధ్యానింతును.

భవాంబునిధౌ —

(భవ+అంబునిధౌ) భవ=సంసారమను, అంబునిధౌ=సాగరమునను (అనంతమైన సంసారమునను)

నిమగ్నానాం —

మునింగినట్టి, జనానాం=జనులకు, భయంకరం=భయముగొల్పు వానిని,

అతిక్రూరఫలదం —

(అట్టివారికి) అతిక్రూర=మిక్కిలి ఘోరమైన (భయంకరమైన, ఫలదం=ఫలముల (అనుభవముల) నొసంగువానిని.

భవానీ కటాక్షపాత్రభూత భక్తిమతామ్ —

(భవానీ+ఈశ) భవానీశ= పార్వతీపతియైన శివుని, కటాక్ష = అనుగ్రహమునకు, పాత్రభూత=యోగ్యులైన, భక్తిమతామ్=భక్తి సంపన్నులకు.

అతిశయ శుభఫలదం —

అతిశయ = మిక్కిలి, శుభఫలదం = మేలొనర్చు ఫలముల (భోగముల) నొసంగువానిని.

కాలాంజన కాంతియుక్త దేహం —

(కాల=అంజన, కాంతి యుక్తదేహం) కాల=నల్లని, అంజన=కాటుకవంటి, కాంతి=మైచాయతో, యుక్త=కూడిన, దేహం=శరీరము గల వానిని.

[శని, ఛాయాదేవి కొడుకు, నీడవలె తల్లినిబోలి నల్లని దేహము గలవాఁడు ఇందున ఇతనికి 'కాళు' డనియు, 'అసిగు' డనియు నామాంతరములు]

కాల సహోదరం —

కాల=యమునికి, సహోదరం=తోబుట్టువైన వానిని.

[సూర్యునికి ఛాయాదేవియందు శనియు, యముడును పుట్టిరని పురాణ ప్రసిద్ధి].

కాకవాహం —

కాక=వాయసము (కాకి) వాహం=వాహనముగన్ (తన్ను మోయునదిగన్) గలవానిన్.

[ఈతని వాహనము 'గృధ్రము', నల్లని గ్రద్ధయని గ్రహముఖ కల్పకారుడు].

నీలాంశుక పుష్పమాలావృతం —

(నీల+అంశుక, పుష్పమాల+ఆవృతం) నీల=నల్లని, అంశుక=కట్టుపుట్టముల తోను, పుష్పమాలా=పూదండలతోను, ఆవృతం = కప్పబడినవానిన్, చుట్టబడిన వానిన్.

నీలరత్న భూషణాలంకృతం —

నీలరత్న = నీలములను మణులు పొదిగిన భూషణ = నగలతో, అలంకృతం= పరిష్కృతుండైనవానిన్, [నీలమణులు చెక్కిన సొమ్ములు దాల్చినవానిన్]

మాలినీవినుత గురుగుహాముదితం —

మాలినీ = (అజ్ఞాతవాసము నడపుకొనుతఱి సైరంధ్రియై) మాలిని యని పేరిడుకొనిన ద్రౌపదిచే, వినుత = స్తుతింపఁబడినట్టివాడు, (కాన) గురు = సర్వార్థ ముల వచింపువాడై, గుహ = దన్ను గొల్చిన ద్రౌపదిని సంరక్షించినవాడు, (కనుక) ముదితం = సంతసించినవానిన్ -

[ద్రౌపది విరటుని మందిరమున నుండుతఱి శనిగ్రహము నుపాసించి ఇష్టసిద్ధిం బడసెనని యైతిహ్యము.]

మకర కుంభ రాశినాథం —

మకర = మకరము, కుంభ = కుంభము అను రాశి = రాసులకును (రెంటికి) నాథం = అధిపతియైనవానిన్ (నడపువానిన్)

తిలతైలమిశ్రితాన్న దీపప్రియం —

(తిలమిశ్రిత + అన్నప్రియం) (తైలదీపప్రియం) - తిలమిశ్రిత = నువ్వులు కల్పిన, అన్న = ఓగిరము, ప్రియం = ప్రియమైనవానిన్ (అపేక్షించువానిన్),

తిలతైల = నువ్వులనూనె (చేవెలుంగు) దీప = దీపము, ప్రియం = అపే క్షించువానిన్ -

[శనిగ్రహశాంతికి నువ్వులు కల్పిన అన్నము, నువ్వులనూనెతో దీపారాధ నయు ప్రియములని భావము.]

దయాసుధాసాగరం —

(తన భక్తులయెడ) అపారమైన అచ్ఛంపు (సుధవలె నిష్కల్మషమైన) దయగలవానిన్.

నిర్భయం —

భీతిలేనివానిన్. [లోక విరావణుడైన రావణ బ్రహ్మనుంగూడ తిరస్కరింపగల నిర్భయుఁడు శని యని వాడిక-రావణుఁడు గ్రహములన్నిటిని దన సింహాసన సోపానముల బోరగించి పడవైచి వారి వీపులం ద్రొక్కుచు సింగపు గద్దియ నధిరోహించుచో, శనైశ్వరు డొక్కఁడు, వీపున మోముగలాడు గాన, రక్కసు నెదిరించి దన ప్రభావమున నాతని కనిష్ట మల్పకాలముననే పొసగఁ గలఁదని మందలించిన నిర్భయుడను సాంప్రదాయ సిద్ధము]

కాలదండ పరిపీడితజానుం :—

కాలదండ=యముని బడిశమున, పరిపీడిత=మెరపఁబడిన, జానుం=పిక్కలు గలవానిన్, [కనుకనే గమనము మందగించినవాడు శనైశ్వరుఁడు—ఈతనికి 'మందుడు' అనునది పర్యాయనామము].

కామి తార్థఫలద కామధేనుం —

(కామిత+అర్థ) కామిత=(భక్తులు) కోరిన, అర్థ=కోర్కెలను, ఫలద=ఫలింపఁజేయునట్టి, (ఈడేర్చునట్టి) కామధేనుం=వేల్పు గిడ్డివంటివానిన్ [సకలాభీష్టముల నిచ్చునది కామధేనువు]

కాలచక్రభేద చిత్రభానుం —

కాలచక్ర=భాగప్రవిభాగములై చను కాలగతిని, భేద=చీలదీయుటయందు, చిత్ర=వింతయైన, భానుం=ప్రకాశము (ప్రభావము) గలవానిన్.

కల్పిత ఛాయాదేవి సూనుం —

కల్పిత=ఉపాసింపబడు, ఛాయాదేవి = (సూర్యుని భార్యలలో మొదటిది యగు) ఛాయాదేవికి, సూనుం=పుట్టినవానిన్, కొడుకున్.

చింతయే అహం=నేను ధ్యానించుచున్నాను.

# ౭. శనైశ్చరగ్రహః

## తాత్పర్యము

పల్లవి —

సూర్యుని కొడుక వైనట్టియు, మెలమెల్లగ నడుచునట్టియు, గ్రహము లన్నిఁటికంటె కడు నిబ్బరముగల ని న్నెల్లపు డేను ధ్యానించుచున్నాను.

అనుపల్లవి —

తా. సంసారసాగరమునఁ గ్రుంకులిడువారిని భీతిగొల్పుటకై కుడువరాని కట్టిడి కష్టములఁ గడుంగడు కల్పించునట్టి వాడవైనను, పార్వతీపతియైన శివుని అనుగ్రహమునకుం దగిన భక్తిసంపన్నులకు దండిగ మేలొనర్చు ని న్నెల్లపు డేను ధ్యానించుచున్నాడను.

చరణం —

తా. కాటుకవంటి కటికినల్లని మైచాయ గలిగి, జమునతోఁబుట్టువై, కాకి (గ్రద్ద) స్వారిచేయునట్టియు, నీలమణుల్ దీర్చిన తొడవులం దాల్చినట్టియు, పాండవు లజ్ఞాతవాససమయముం బాటించు తఱి 'మాలిని' యని మాఱుపేరం బరగిన సైరంధ్రి ద్రోపది స్తుతింప నామెను సంరక్షించుటలో నెక్కుడు సంతసించుచుండినట్టియు, మకరకుంభము లను రెండు నక్షత్రరాసుల నడుపునట్టియు, నువ్వుల నూనె దివ్వెయు, నూవులు గల్పిన యోగిరము నపేక్షించునట్టియు, భక్తుల యెడ నపారమైన యచ్చంపు దయగలట్టియు, ముల్లోక విద్రావణుండైన రావణ బ్రహ్మనుంగూడ తిరస్కరింపగల నిర్భయుఁడైనట్టియు, యముఁడు దన బడిశమున మోరగా పిక్కలదరి నడకమందగించి నట్టియు, కోరినకోర్కెల భక్తుల కొసంగు వేల్పుగిడ్డికరణి నుండునట్టియు, కాలచక్రముం గూడఁ జీలఁదీయు ప్రభావము గలట్టియు, భక్తులచే నుపాశింపఁబడునట్టియు, (సూర్యుని భార్యయైన) ఛాయాదేవి కొమరుండవైన ని న్నెల్లపు డేను ధ్యానించుచున్నాఁడను.

28_వ మేళవగు
హరికాంభోజి రాగజన్యము

"దివాకరతనుజం"
యదుకులకాంభోజి రాగము _ ఆదితాళము

ఆరో సరిమపదసే
అవ సేనిదపమగరిస

| | $1_4$ | | | | 0 | | 0 | |
|---|---|---|---|---|---|---|---|---|
| | పల్లవి | | | | | | | |
| | ద | 1 ద్రే | 2 ద్రే | 3 ద్రే | ద | ఉ | ద | ఉ |
| 1. | సా దా_ | ; దా | దా సేదదప_ | పమ పా దసే | పా ; _ | పా పమ | మ పా మ గా_మ గ మరి | |
| | ది వా | , క | ర . . త . | ను . . . . | జ ం | శ నై . | . . . . శ్చ ర ం . . | |
| 2. | రి స దా _ | ; దా _ | దా రిసేసా;దప_ | పదసేద దరిసేసే | ద పా, , ప_ | పమ పా దప | మ పా మ గా_మ గ మరి | |
| | ది , వా | . క | ర . . . త . | ను . . . . . . | జ ం | శ నై . . . . | . . . . శ్చ ర ం . . | |
| | రీరీమగ గా;_ | , రి సా _ | రి గ రి స రీ _ | సా, రి మా | , గ / మ ప_, మ | / పా, ద | సేదపసగా,స_స రి ద ప | |
| | ధీ . . . . | . ర | త . . . ర | స ం | . త . | . త ం | . . . . . . చి న్త . | |
| | పపమగ గామరి_రీ ; _ | | సా, రి రిమ రీ_ | సా ; | ; ; _ | ; ; | , ; _ | ; ; ॥ |
| | యే. . . . . . . | | హ ం . . . . | . | . . | . . | . | . . ॥ |
| | అనుపల్లవి | | | | | | | |
| | ని ద దా, మ_ | పా పా _ | పమ మ పా మ_ | గా / గా మ ప | గా ; _ | మాపగ గాపురి | రి స రి ప _ | పమ గా మా |
| | భ , వా . | ం బు | ని . ధా . . | . ని . . | మ | గ్న . . జ . . | నా. . . | నా. . ం |

| 1₄ | | | | 0 | | 0 | |
|---|---|---|---|---|---|---|---|
| దె | 1 ్రవే | 2 ్రవే | 3 ్రవే | దె | ఊ | దె | ఊ |
| మ గ మ రి - | రీ మ గ - | సా ; - | స ఫ ధా | ; సా - | ; రీ | ప మ పా - | ద ప దా |
| భి . యం | . క . | ర ం | అ . తి | . కృా | ర | ఫ . ల | ద ం . |
| | మద్యమకాల సాహిత్యం | | | | | | |
| ప దా సే -, | సే/ద రి -, | రి / రి మ - | గ / రి గ రి | ద ద స రి - | సా / పా ద స | ద ప మ గ - | రి మ గ స॥ |
| భ వా నీ | శ క టా | క్షు పా . | త్రి భూ . త | భ క్తిమ | తాం అ తి . | శ య శు భ | ఫ ల ద ం॥ |
| | | | | | | | (దివా) |
| | చ ర ణ ం | | | | | | |
| సా ; - | రీ ప మ - | పా దా - | ని ద ని ప | పా / ప మ - | మ పా మ గా | మ గ మ రి - | రి రి మ గా స |
| కా | లా. ం | జ న | కా. . . | త్రి యు. | . . . క్ర | దే . . . | హం. . . |
| ,, | | | ,, | | ,, | మ గ మ రి - | సా రి గ రీ |
| ,, | | | ,, | | ,, | దే . . . | హం . . |
| ; స రి - | రీ రీ - | మ గ మ రి - | మ గ రి స సా | ; స స - | ధా ధా | స రి ద ప - | ప మ మా ; |
| కా . | ల స | హో. . . | ద . రం . | . కా . | . క | వా . . | హం . |
| ; ప మ గా - | గా ప మ - | పా దా - | ని ద ద ని | దా / పా - | ; ప మ | మ పా మ గ ద - ప మ పా | |
| నీ . . | లా . ం | శు క | పు . . . | ష్ప మా | . లా . | . . . . వృ తం . | |

| 1₄ | | | | 0 | | 0 | |
|---|---|---|---|---|---|---|---|
| ద . | 1 వే | 2 వే | 3 వే | ద | ఉ | ద | ఉ |
| ; ద ప – | ప ద సే ద – | సో సో – | సో, ని ని సో ని | దా / ని ద – | ని ప పా ద సే | దపమా / దప– | దా ; |
| నీ . | ల . ర | . త్న | భూ . . . . | ష ణ . | . . ల ం . | . . . కృ. | తం |
| పా ; – | పా ని ద – | ద ప మ గ – | రి గ గ స | సా, రి మా – | మా మ గ | రీపమపాదసే– | పా ; |
| మా . | ని ని . | . . వి . | ను త . | గు . రు | గు హా . | ము . ది | . తం |
| , మ ప – | ద ప ద ద – | సో సే ద – | సో, రి గ సే | రీ ; – | సే రి రి సే సే ద | సో ; – | , సే ద |
| మ క | ర . కు ం | . భ . | రా . . . | శి | నా . . . . . | ధ ం | . తి ల |
| రీ ; – | రి ద సో – | ; సో – | సో, ని ని సో ని | దా / ని ద – | ని ద పా ద సే | దపమాదప– | దా ; |
| త్రై. | ల . మి | . శ్రి | తా . . . . | గ్న దీ . | . . . . . | . . . ప్రి. | య ం . |
| ద ప దా – | ; ద రి – | సో ; – | మ మ ప ద సో | సనిదానిదాని–పా | / మ పా మ | గా, రి – | మ గా, సా |
| ద యా. | . సు . | ధా . | సా . . . | గ . ర ం . | . ని . . | . ర్భ | య ం . |

మధ్యమకాలసాహిత్యం

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| సా రి / మ – | మ ప ద – | మ ప ద ప – | ప మ గా మ గ మ రి | రి మ మ / ప– ద ద | / ప ద | స / ద స ద – | స రి రీ |
| కా ల ద | ణ్డ ప రి | పీ . డి త | జా. . ను ం . . | కా. మి తా . | ర్ధ ఫల | ద కా. ము | ధే . నుం |
| స రి రి / మ – | గ రి / రి మ – | రి గా, సా, ప– | దా సో | మ మ ప ద– | సో, రి సే ని దా | దనిపామగ– | రి మ గ స ॥ |
| కాల | చ . క్ర భే . | ద . చి త్ర | భా నుం | క . ల్పిత | ఛా . యా . | దే. . వీ . | సూ. నుం ॥ |

(దివా)

శ్రీః

# ౮. రాహుగ్రహః

## రామప్రియ (లేక) రామామనోహరి - రూపకం

పల్లవి : స్మరామ్యహం సదా రాహుం
సూర్యచంద్రావీక్ష్యం వికృతదేహం

అనుపల్లవి : సురాసురం రోగహరం సర్పాది భీతిహరం
శూర్పాసన సుఖకరం శూలాయుధ ధరకరం।

చరణం : కరాళవదనం కఠినం కయానార్ణక రుద్రాపాంగం
చతుర్భుజం ఖడ్గఖేటాది ధరణం

మధ్యమ కాల సాహిత్యం } చర్మాది నీలవస్త్రం, గోమేధికాభరణం
శనిచక్రమిత్ర గురుగుహ సంతోషకరణం॥

---

స్మరామ్యహం సదారాహుం :—

(స్మరామి+అహం, సదా, రాహుం, అహం = నేను, రాహుం = సూర్య చంద్రులను గబళించి మరల విడుచువానిన్, (ii) రాహువను గ్రహమునున్, సదా=ఎల్లప్పుడున్, స్మరామి=జ్ఞప్తియం దుంచుకొందును.

సూర్యచంద్రా వీక్ష్యం :—

(సూర్యచంద్ర+ఆవీక్ష్యం) సూర్య చంద్ర = సూర్య చంద్రు లిద్దరిచేతను, ఆ=అన్నియెడలన్ (అంతటన్) వీక్ష్యం=గమనింపబడ దగినవానిన్ [భగవానుడు నారాయణమూర్తి మోహినీరూపమున దేవదానవుల ప్రత్యేకముగ బారులు దీర్చి కూర్చుండ నియమించి యమృతమును పంచుతఱి, రాహువు తన రక్కసుల బంతి వీడి దేవతలరాజిం జేరియుండగా నాతనిన్ సూర్యచంద్రు లెల్లెడన్ గనిపట్టి యుండిరి - అందున రాహువునకిష్టార్థసిద్ధి కాదయ్యె - దానంజేసి సూర్యచంద్రుల నిర్వుర నీతడెడనెడ గబళించి విడుచుచుండునని యైతిహ్యము]

వికృతదేహం —

వికారమైన దేహము గలవానిని. [తల నాల్గుచేతులును మాత్రమే ఇతని శరీరము - రాహువు నియమవిరోధియై సురలబంతిని సుధందాచవిగొనెనను కినుకన్, వెన్నుడు దన చక్రాయుధమున వాని కాయముం ద్రుంచి వైచెను - అందు పూర్ధ్వభాగము శిరము చతుర్భుజములు, మున్నె యమృతసిక్తములై యుండి నందున ఘాతవేగమున చెంత నర్ణమునంబడి ఈదంబోడంగ ముఖ్య గుర్తింపున నయ్యది రాహువు పేరంబరగె ఇక అధఃకాయము సర్పాకృతిని కేతువున్ (టెక్కెమును)బోలి మింటికెగసెను ఇయ్యది 'కేతువు' పేరం రూఢికెక్కెను. గ్రహరాశిలో నిది రాహువుకంటె భిన్నమైన గ్రహము నాఁబరగియున్నది. అర్ధాత్తు ఈ రెండు గ్రహములును ఒక్కవ్యక్తి (రాహువను రక్కసుని) శరీర భాగములే యని ప్రసిద్ధినందినవి.

సురాసురం —

(సుర+అసురం). సుర=సుధం గ్రోలి సురుండైన (దేవత్వ మందినవాఁడైన) అసురం=(స్వభావసిద్ధముగ) అసురుడైనవానిని.

రోగహారం —

రోగ=రుజలను (ఆధివ్యాధి రూపములైన సంకటములను) హారం = పోద్రోలువానిని.

శూర్పాసన సుఖకరం —

(శూర్ప+ఆసన సుఖకరం) శూర్ప = చేటయే (తనకు) ఆసన = కూర్చుండు నెలవైనను, సుఖకరం=తన్ను గొల్చువారికి సుఖము నభివృద్ధిజేయువానిని.

శూలాయుధ ధరకరం —

(శూల+ఆయుధ ధరకరం)-శూల=ఈటెను, ఆయుధ=యుద్ధసాధనముగ, ధర=పూనిన, కరం=చేయి గలవానిని - అనగా శూలాయుధము చేపట్టినవానిని.

కరాళవదనం —

కరాళ = భయంకరమైన (సూర్యచంద్రుల మ్రింగగల్గినంత విశాలమైన) వదనం = మోముగలవానిని.

['వ్యాఘ్రవదనం' - అని (ఈతనిని) నవగ్రహమఖ కల్పము వర్ణించు చున్నది—]

కరినం —

క్రూరుఁడైనవానిఁ - [తన యకృత్యముం బసిపట్టి తనను చేటుమూడ్చిరని లోక కల్యాణసంధాయకుల జగద్బాంధవుల సూర్యచంద్రుల వ్యర్థముగరా గబళించుకంటె కారిన్యమేమి వేరుగలదే!]

కయానార్ణకం —

(క, యాన+అర్ణకం) క=తలతో, యాన=(తన) పయనముకొఱకు (అయిన) అర్ణకం=సముద్రము గలవానిఁ.

[చక్రఛిన్నోర్ధ్వకాయుడు చెంత సంద్రమునం బడి ఈదువానిఁ - అని తాత్పర్యము.

రాహువునకు శ్రుతిసూక్తములలో 'కయాన' అని పర్యాయపదము ప్రయుక్తమై యున్నది.

రుద్రాపాంగం —

(రుద్ర+అపాంగం) (రుద్ర=లయకర్తయగు) రుద్రునిఅపాంగం = క్రీకంటి చూపువంటి చూపుగల వానిఁ (భయంకరమైన చూపుగల వానిఁ)

ఛతుర్భుజం—నాల్గుచేతులు గలవానిఁ

ఖడ్గఖేటాదిధరణం —

ఖడ్గ=కత్తి, ఖేట=చర్మరూపమైన డాలు, ఆది = మొదలైనవి [అనగా శూలము, వరదచిహ్నముఁ ముద్రఁ] ధరణం=(ఒక్కొక్క చేత) దాల్చినవానిఁ

[''ఖడ్గ చర్మశూల వరదచిహ్న చతుర్హస్తం'' అని నవగ్రహ మఖకల్పము.]

చర్మాది నీలవస్త్రం —

(చర్మ+ఆది నీలవస్త్రం) చర్మ=చర్మము, ఆది=మొదలైనవి, నీల = నల్లని, వస్త్రం=ఉడుపులు గలవానిఁ - [నల్లని చర్మాదుల నుడుపులుగ దాల్చువానిఁ.

గోమేధికాభరణం —

(గోమేధిక+అభరణం) గోమేధిక=గోమేధిక మణులు పొదిగిన ఆభరణం+సొమ్ములు గలవానినిఁ.

శని చక్ర మిత్ర గురుగుహ సంతోషకరణం —

(I) శనిచక్ర=శనిగ్రహము భ్రమణచక్రమునకు, మిత్ర=నెయ్యమైనవాఁడు (పొరుగుననుండువాడు)నై. గురు=(ఉపాసకుల) సర్వార్థములు వచింపువాడునై గుహ=(వారిని) (అనర్థములనుండి) రక్షించువాడు (అగుటంజేసి) సంతోషకరణం=(వారలకు) సంతసము గలుగఁ జేయువానికి— [గ్రహమండలమున శనైశ్చరునికి దక్షిణమున రాహువునకు స్థానము].

(II) శని=శనైశ్వరగ్రహమునకును చక్ర (శక్ర)=ఇంద్రునికిని, మిత్ర=సూర్యునికిని, గురు=దేవతల ఆచార్యుడైన బృహస్పతికిని, గుహ=దేవతాసేకముల అధినేతయైన (కార్తికేయునికిని (షణ్ముఖునికిని), సంతోష=(తాఁబడినపాట్లవలన) సంతసమును, కరణం=గల్గించువానినికి—

[స్వభావత అసురుడు రాహువు, తాను సురుడౌటకుందలపడి, సమయమున మోహినీరూపధరుండైన విష్ణునిచే ఖండితుడై వికృతినంది పాట్లుబడుట దేవతలకును దైవాంశసంభూతులకెల్లరుకును సంతోషదాయకమని దెలియనగును.]

స్మరామ్యహం సదా రాహుం —

నే నెల్లప్పుడు రాహువును జ్ఞప్తియందుంచుకొందును.

## ౮. రాహుగ్రహః

## తాత్పర్యము

పల్లవి —

సూర్యచంద్రులకు గబళించి మఱల విడుచు రాహువను గ్రహము నెల్లప్పుడు డేను స్మరించుచున్నాడను. (జప్తియందిడుకొను చున్నాడను).

అనుపల్లవి —

సూర్యచంద్రునిచే నన్నియెడలం గనిపట్టి యుండదగినట్టియు, కేవలము, తలయు నాల్గుచేతులే శరీరమునకు శేషించియుండుటం జేసి వికారదేహుండయి నట్టియు; అమృత-సేకమున సురుండైనను సహజముగా నసురుడయినట్టియు రుజల పోఁద్రోలు నట్టియు, తాఁగూర్చుండు నెలవు చేటతనకు సుఖకరము కాకున్నను

దాని నొసంగి గౌరవించు భక్తులకు సుఖము నిడునట్టియు, శూలాయుధముం జేతఁ బట్టిన రాహువను గ్రహము నెల్లపు డేను స్మరించుచున్నాఁడను.

చరణం.—

తా. సూర్యచంద్రులు మ్రింగగల విరివియైన బెబ్బులి నోటివానిన్, క్రూరునిన్ తొల్లి ఎరిగి చెంతనుండిన సంద్రమునం బడి తేలుచుండిన శిరోహస్త మాత్రమైన విచిత్రదేహున్, కాలరుద్రుని చూపువంటిచూపుగలవానిన్ ఈటె కత్తి డాలులన్ వరద చిహ్నముం బూనిన నాల్గు చేతుల రాహుగ్రహము నెల్లపు డేను స్మరించుచున్నాడను

మధ్యకాల సాహిత్యము —

తా. చర్మము మొదలైన నల్లని యుడుపులన్ దొడిగి, గోమేధికమణుల్ పొదిగిన సొమ్ములు దాల్చినట్టియు, సహజముగ నసురుఁడయ్యు సురుండగుటకుం దలపడి సహాయమున మోమినీ రూపుడగు వెన్నునిచే ఖండితుఁడై తాపడిన పాట్ల వలన దైవాంశసంభూతులైన శని శ(చ)క్ర(ఇంద్రుఁడు బృహస్పతి షణ్ముఖుఁడు-వీర లకు సంతసమిడిన రాహుగ్రహము నెల్లపుడు స్మరించుచున్నాఁడను.

52-వ మేళరాగము { సరిగమ పదనిస / సనిదప మగరిస }

“ రామప్రియ ”

రమామనోహరి రాగము (రామప్రియ రాగము) - రూపక తాళము

| | 0 | $1_4$ | 0 | $1_4$ | 0 | $1_4$ | 0 | $1_4$ |
|---|---|---|---|---|---|---|---|---|
| | | పల్లవి | | | | | | |
| | ద ఉ | ద 1 వే 2 వే 3 వే | ద ఉ | ద 1 వే 2 వే 3 వే | ద ఉ | ద 1 వే 2 వే 3 వే | ద ఉ. | ద 1 వే 2 వే 3 వే |
| 1. | పా ప మ | గా మా పా ; | పా ద ని | దని / దపపామా | | | | |
| | స్మరా . | . మ్య హ ం | స దా. | . . రా. . హుం | | | | |
| 2. | ప ద ని / ద ప | మ గా, మా పా ; | పా ద ని | సని / రిసనిదపమ | పదనిద | పమ గ మ గ రి సా | గ రి స / ని | దప / రిసని / దపమ |
| | స్మ. . / రా. | . . మ్యహం | స దా. | . . / రా. . .హుం | సూ. . . | ర్య. చన్ . . ద్ర | వీ . . క్ష్యం | . . / వికృత / దేహం |
| | ప ద ని / ద ప | మ గా, మా ప ద నీ | దా ; | ; ; ; ; | పా ; | ; ; ; ; | ; ; | ; ; ; ; ‖ |
| | స్మ. . / రా. | . . మ్య హం . | . | . . . . | . . | . . . . | . . | . . . . ‖ |
| | | అనుపల్లవి | | | | | | |
| 1. | పా దా | ; సనినిద దా | పదనిద | ప మ పా - దా నీ | సా ; | ; ; ; ; | ; ; | ; ; ; ; |
| | సు రా | . సు . ర ం . | రో . . | గ . హ ర ం | రీ . | . . . . | . . | . . . . |
| | ” | ” | ” | ” | సా ; | సనిరిసనిదపమ | ప ద నీ | దా / ద ని - సా ; |
| | ” | ” | ” | ” | స | ర్వా. . . ది | భీ . . | తి / హ . రం . |

| 0 | $1_4$ | 0 | $1_4$ | 0 | $1_4$ | 0 | $1_4$ |
|---|---|---|---|---|---|---|---|
| | మధ్యమకాల<br>సాహిత్యం | | | | | | |
| ద ఉ<br>రీ, స<br>శూ ర్వా | ద 1 వే 2 వే 3 వే<br>, రి / స ని ద ని సా<br>. స / న సు ఖ క ర ం | ద ఉ<br>నీ, ద<br>శూలా | ద 1 వే2 వే3 వే<br>, ద / పమగరిగమ॥<br>యు / ధధరకరం॥ | ద ఉ<br>(స్మరా) | ద 1 వే2 వే3 వే | ద ఉ | ద 1 వే2 వే3 వే |
| | చరణం | | | | | | |
| పా ప మ<br>క రా .<br>; ద ప<br>పా . | గా రీ సా రీ<br>. శ వ ద<br>మా పా దా ;<br>. ం గ ం | సా ,<br>న ం<br>దనీ / స<br>చ. తు | రి స ని ద నీ ;<br>క . రి . న ం<br>నీ / రీ సా ;<br>ర్ భు జ ం | సా రీ<br>క యా<br>స రీ గ<br>ఖ . డ్గ | ; గా మా మా<br>. నా . ర్ణ<br>, మ రీ సా ;<br>. ఖే టా | పా ద ని<br>క రు .<br>రి సా ని<br>ది . ధ | ని ద దా పా ;<br>ణా . . ర్ద్రి<br>, ద / ప ద పా ;<br>. ర . ణం |
| | మధ్యమకాల<br>సాహిత్యం | | | | | | |
| ప ద మా<br>చ ర్ మా | ప / నీ ద ప మ పా<br>ది / నీ ల వ . స్త్రం | గమపా<br>గో. మే | , ద పా_ద ని సా<br>ధ కా భ ర ణం | స ని సా<br>శ ని శు | రిగగరి సనిదని<br>కమి. త్రగురుగుహ | సా, ని<br>సన్ తో | , ద / పమగరిగమ॥<br>. వ / కరణం . .॥<br>(స్మరా) |

శ్రీః

# ౯. కేతుగ్రహః

## చామరరాగము - (షణ్ముఖప్రియ) - రూపకతాళము.

పల్లవి  మహాసూరం కేతు మహం
భజామి ఛాయాగ్రహవరం

అనుపల్లవి.  మహావిచిత్ర మకుటధరం,
మంగళ వస్త్రాదిధరం

మధ్యమకాల సాహిత్యం } నరపీఠస్థితం సుఖం నవగ్రహయుతం సుఖం॥

చరణం  కేతు కృత్వాన్మన్త్రిణం క్రోధనిధి జైమినం
కుళుతాది భక్షణం। కోణధ్వజ పదాకినం

మధ్యమకాల సాహిత్యం } గురుగుహ చామరభరణం గుణదోష విచారణం
గ్రహణాది కార్యకరణం గ్రహాపసవ్య సంచారిణం.

---

మహాసూరం —

బృహద్భానునిన్ [ఉపరాగ సమయమున సూర్యుని తేజమును డిందుపడఁ జేయువాఁడు, కనుక సూర్యునికంటె నెక్కుడు మహత్త్వము గలవాడు కాన 'మహాసూరు'డనియు 'బృహద్భానుఁ'డనియు కేతువునకు పర్యాయ నామములు]

కేతుం —

కేతు నామకగ్రహమును - [ఈ గ్రహమునకు తలగాని భుజములు గాని లేవు. మొండెము సర్పాకృతిన్ ధ్వజపటమును బోలియుండుటన్ జేసి 'కేతు'వను పేరు రూఢియైనది]

ఛాయాగ్రహ వరం —

(1) ఛాయాగ్రహ=ఛాయా స్వరూపులైన గ్రహములలో, వరం = మేటి యైనవానిన్

(II) ఛాయాదేవివలన బడసిన గ్రహములలో వరం=శ్రేష్ఠుడైన వానిని.

అహం —

నేను, భజామి=కొల్చుచున్నాను.

మహావిచిత్రమకుటధరం —

మహావిచిత్ర (I) మిక్కిలివింతయైన (II) గొప్పదియు వింతయైనదియునగు, మకుట=కిరీటమును, ధరం తాల్చినవానిని.

[తలను కిరీటముండుట సహజము. ఈ గ్రహమునకు నిజమైన తలలేదు మొండెము మాత్రమే కలదు. ఈ మొండెము సర్పాకృతి నుండుటంజేసి దీనిపై దాల్పవలసిన కిరీటము విశాలమును విచిత్రమును గాకమానదని ఎఱుంగనగును].

["కేతవు "బహురూపో విచిత్రకృత్" అనిగూడ ప్రసంగాంతరమున వర్ణింపబడి యున్నాడు]

మంగళవస్త్రాధిధరం —

మంగళ=సుభముల నిచ్చునట్టి, (వస్త్ర+ఆది) వస్త్ర=వలువలు ఆది=మొదలైనవి. (భూషణానులేపములను) ధరం=తాల్చువానిని.

నరపీర స్థితం సుఖం —

(I) సుఖం(యథాతథా)=సుఖముగ, నరపీరస్థితం, నర=మనుష్యుడే పిర=(తన) ఆసనముగ, స్థితం=ఉండినవానిని. [నరవాహనుం డితడని ప్రసిద్ధి]

(II) (తానుస్వయముగ సర్పశరీరుడైనను) సుఖం=సుఖముగ నర=మానవుని వలె, పీర=ఆసనమున, స్థితం=నిల్చియుండువానిని-

నవగ్రహాయుతం —

నవగ్రహా=తొమ్మండ్రు గ్రహములలో, యుతం=చేరియుండువానిని.

సఖం —

(ఇతరగ్రహములతో) (I) సమానప్రతిపత్తి గలవానిని ఇతరగ్రహములకు (II) స్నేహితునిని.

కేతుకృణ్వాన్మన్త్రిణం —

"కేతుం కృణ్వన్న కేతవే పేశో మర్యాఅపేశసే—" ఇత్యాది వేదమంత్రముచే నావాహింపబడువానిని

[పూజార్థమై ఈ గ్రహము నావాహనమున "కేతుంకృణ్వన్ అను వేద మంత్రము ప్రయోగింపబడును ]

క్రోధనిధిజైమినం —

క్రోధనిధి=క్రోధమునకు (కోపమునకు) నిధియైనవాడు (=నెలవైనవాడు.) ను అతికోపనుడును, జైమినం=జైమినిఋషి గోత్రమున బుట్టినవానిన్.

['కేతువు' జైమినిగోత్రజుం'డని నవగ్రహమఖకల్పము.]

కుళుత్థాదిభక్షిణం —

కుళుత్థ=ఉలవలు, ఆది=మొదలైనవి, భక్షిణం=తిండిగగలవానిన్ —

కోణధ్వజపదాకినం —

(I) కోణధ్వజ=కొడుపుకంబపు, పతాకినం=టెక్కెము గలవానినిన్

కోణధ్వజపదాకినం —

(II) (కోణధ్వజ+పద+అకినం) కోణధ్వజ=కొడుపువలె తలక్రిందైయుండు టెక్కెముగలవానిని, (పద+అకినం ) పద=కాళ్లతో (కానరానికాళ్లతో) అకినం= జర్గువానిన్ —

గురుగుహ చామరభరణం —

గురు=గ్రహములలో, గొప్పదగుసూర్యుని, గుహ=(ఉపరాగ సమయమున) కప్పిపుచ్చుటలో చామర (ఆకృతి) భరణం-చామర=వింజామరవంటి, ఆకృతి =రూపమున భరణం=నిండియుండువానినిన్ - [చామరభరణం (పూర్ణుడైనవానిన్)]

['చామరభరణం' - ఇది చామర (ఆకృతి) భరణం అని మధ్యమ పదలోపి సమాసము.]

గ్రహణాది కార్యకారణం .—

(గ్రహణ+ఆది, కార్య, కారణం) గ్రహణ=సూర్యచంద్రులను గ్రసించుట, ఆది=మొదలైన, కార్య=కార్యములకు పనులకు, కారణం=హేతువైనవానిన్.

[సూర్యచంద్రుల గ్రసనమేకాక, మానవులకుంగూడ ననిష్టఫలముల గల్గ జేయుటకును కేతువు కారణము. ధూమకేత్వాదులు రాజాధిరాజుల కరిష్టదాయకము లనుట జగత్ప్రసిద్ధము]

గ్రహాపసవ్య సంచారిణం —

(గ్రహ+అపసవ్య, సంచారి ణం) గ్రహ = తోడిగ్రహములకు, అపసవ్య = ప్రతికూలమైన, సంచారిణం=సంచారము (గమనము) గలవానిన్.

కేతుం=కేతుగ్రహమును, అహం=నేను, భజే=గొల్చుచున్నాను.

## ౯. కేతుగ్రహః

## తాత్పర్యము

పల్లవి —

ఉపరాగసమయమున (గ్రహణకాలమున) సూర్యుని తేజమును డిందుపడం జేయువాఁడవు గనుక మహత్త్వమున సూర్యుని మించి 'బృహద్భానుఁ'డవని ఖ్యాతి వడసియు అస్సలు తలయేలేక సర్పాకృతిన్ ధ్వజపటముంబోలి కేతువని రూఢి కెక్కిన ఛాయాస్వరూపులైన గ్రహములలో మేటియైన కేతువున్ గొల్చుచున్నాను.

అనుపల్లవి —

తా. ఇతఁడు "బహురూపో విచిత్రకృత్తని, [అనేకరూపుఁడు, వింత లొనర్చువాడు] పేర్వడసి గొప్పదియు వింతైనదియు కిరీటము దాల్చినట్టియు, సుఖకరములైన వలువలు సొమ్ములు మయిపూతలు గలట్టియు, తాను స్వయముగ సర్పశరీరుఁ డయినను మనుష్యునివలెనే సౌఖ్యముగ పీటనలంకరించునట్టియు, నరవాహనుండయినట్టియు, తొమ్మండ్రు గ్రహములలో దానొకండయి చేరి యా గ్రహములతో సమానప్రతిపత్తి గల్గి వానికి నెయ్యమైనట్టియు, "కేతుంకృణ్వన్" అను మంత్రముతో నుపాసింపఁబడునట్టియు, అమిత కోపనుంగును జైమిని గోత్రమునఁ బుట్టినట్టియు, ఉలువలు మొదలైనవి మెసవునట్టియు, పతాకమును దలక్రిందుగఁ బట్టినట్టియు, ఉపరాగ (గ్రహణ) సమయమునఁ బెనుగ్రహమును సూర్యునిఁ గప్పిపుచ్చుటలో వింజామరమువంటి యాకృతిఁ బూనునట్టియు, సూర్య చంద్రులే కాక మానవులన్ గూడ పూని వారికి పీడన్ గల్గఁజేయు పనులకు మూలమైనట్టియు, నితర గ్రహములకు ప్రతికూలముగ తిరుగువానిని కేతువను గ్రహమును నే గొల్చుచున్నాను

56-వ మేళరాగము

"మహాసురం"

చామరరాగము (షణ్ముఖప్రియ) రూపకతాళము

సరిగమపదనిస
సనిదపమగరిస

| | 0 | $1_4$ | 0 | $1_4$ | 0 | $1_4$ | 0 | $1_4$ |
|---|---|---|---|---|---|---|---|---|
| | | పల్లవి | | | | | | |
| | ద ఉ | ద 1 ద్రు 2 ద్రు 3 ద్రు | ద ఉ | ద 1 ద్రు 2 ద్రు 3 ద్రు | ద ఉ | ద 1 ద్రు 2 ద్రు 3 ద్రు | ద ఉ | ద 1 ద్రు 2 ద్రు 3 ద్రు |
| 1 | పా ప మ | గా రీ సా ; | గా రీ | గా మా పా ; | ప ద ని ద | పమ/పా ద ని సని | సా ; | ; ని నీ ద ప మ |
| | మ హా . | . సు రం . | కే . | తు మ హ ం | భ . జా. | . . మి ఛా. . . | యా . | . గ్రహ కర ం |
| 2 | ప మ ద ప | మ గ రీ సా ; | ప మ గ రి | గా మా పా ; | పదని/ద | ప మ/పా ద ని సా | ని సరీ | సా/ని నీ దప మ |
| | మ . హా. | . . సు రం | కే . . . | తు మ హ ం | భ. . జా | . . మిఛా. . | యా . . | . గ్రహ కర ం |
| | పా ప మ | గా రీ సా ; | గా రీ | గా మా పా మా | దా ; | ;; ద ప మా | పా ; | ;; ;; // |
| | మ హా . | . సు రం | కే . | తు మ హ ం | రీ . | . . . . . | . . | . . . . // |
| | | అనుపల్లవి | | | | | | |
| | ప మ ని ద | పమ/పా దా నీ | దా నీ | సా నీ సా ; | ; ద గ | , రి గా- గ రి రీ | సా ; | రీ రి స ని ద ప మ |
| | మ . హా. | . . వి చి త్ర | మ కు | ట ధ రం . | . మ ం | గ ళ వ . . | స్తాఽ | ది ధ . రం . . |
| | | మధ్యమకాల సాహిత్యం | | | | | | |
| | ని ద ప మ | గా/పమా/ని దా | ని సాగ | రినిసా-;రిస-దా॥ | | | | |
| | న ర పీ . | ర/స్థితం/సు ఖం | న వ గ్ర | హయుతంస. ఖం॥ | (మహా) | | | |

| 0 | $1_4$ | 0 | $1_4$ | 0 | $1_4$ | 0 | $1_4$ |
|---|---|---|---|---|---|---|---|
| | చరణం | | | | | | |
| దె ఉ | దె 1 ద్రే 2 ద్రే 3 ద్రే | దె ఉ | దె 1 ద్రే 2 ద్రే 3 ద్రే | దె ఉ | దె 1 ద్రే 2 ద్రే 3 ద్రే | దె ఉ | దె 1 ద్రే 2 ద్రే 3 ద్రే |
| పా, ప | మ రి గా, రీ, | సా ; | స్రీ రీ సా ; | గా రీ | గా మా పా మా | ప ద రి స | ని ద దా పా ; |
| కే తుం | . . కృ ణ్యాన్ | మ న్ | . త్రి ణ ం | క్రో . | . ధ ని ధి | జై . . . | . . మి నం . |
| ప ద ప/ ద | రిస/ నీ, ద ప ద | ద ని సా | నీ రీ సా ; | ద గా/ రి | గా/ రి స రీ; | ని స రీ గ రి | స ని రి స ని ద ప మ |
| క . ./ లు | . ./ ధ్ధా ది . . | భ . . | . క్షు ణ ం | కో ./ ణ | . / ధ్వ . జ | ప . తా . . | . . కి . నం . . |
| | మద్యమకాల సాహిత్యం | | | | | | |
| ని ద ప మ | ప మ గ రి గ మ పా | ప మ ని ద | రి స దా ని ని స ని | స రీ గ | గ రి స/ దా ని స రి | సా ని ద | పమ/ నిదపమగమ॥ |
| గురుగుహ | చా మర భ ర ణం | గు ణదో. | ష జి దా భ ర ణం గ్ర * | హ ణా ది | కా.ర్య కా ర ణం గ్ర * | హ ప స | .వ్య/ సం.చా.రిణం (మహా) |

* గ్రహణాది కార్యకారణం గ్ర హాప సవ్యసంచారిణం :— ఈ రెండు చోట్లయందు "గ్ర" అతీత గ్రహములోనున్నది. జాగ్రత్తగా గమనించి "గ్ర" అను అక్షరమును ఒత్తి పాడవలయును.

ఆఖరి పంక్తియందు "చామర" రాగము ద్వంద్వార్థముతో ఇమడ్చబడినది.

## ఈ గ్రంథమున ఉపయోగింపబడిన రాగములయొక్క లక్షణములు.

# ౧. సౌరాష్ట్రి రాగము

17 వ మేళకర్త రాగమైన సూర్యకాంతములో జన్యము.

ఆరోహణము :— స రి గ మ ప ద ని సే

అవరోహణము :— సే ని దా ప మ గ రీ స

స్వరములు :— షడ్జమము, శుద్ధరిషభము, అంతరగాంధారము, శుద్ధమధ్యమము, పంచమము, చతుశ్శ్రుతి దైవతము, కైసికినిషాదము, కాకలినిషాదము.

సంపూర్ణరాగము. భాషాంగ రాగము. కైసికినిషాదము అన్యస్వరము. ఈ అన్యస్వరము 'పదనిదప' అను సంచారములో మాత్రము ఉపయోగపడును.

సర్వస్వరగమక వరికరక్తిరాగము. 'సదాపామ'—ఇది విశేష ప్రయోగము. రిషభము, గాంధారము, దైవతము, నిషాదములు రెండును రాగచ్ఛాయా స్వరములు. ఎల్లప్పుడు పాడదగిన రాగము. మంగళకరమైన రాగము. ప్రాచీన గ్రంథములలో కూడ ఈ రాగమును కానవగును.

మతంగ మహామునుల చట్టప్రకారము దీనిని ఛాయాలగ రాగములో చేర్చబడినది.

కొందరు విద్వాంసులు దీనిని 15 వ మేళకర్త అయిన మాయా మాళవగౌళ జన్యముగా నుడివిరి. కాని అది సరికాదు. ఏలన శుద్ధ దైవతము ఎక్కడను ఉపయోగపడదు. అందువల్ల ఇది సూర్యకాంతము యొక్క జన్యమేయని నిర్ధారణము.

సంచారము :

గ మ పా ; పా ; ద *నీ ద ప – మా ప ద ప మ గ రి – గ మ ప ద ని
సా ; సా ; సా రి సే ని ద / ద ని స రి గ మ రి ; సా రి సే ని ద – ద *నీ
ద ప – మా ; పా ద ని సా ని ద ద *నీ ద ప – మా ప ద – ప ద ని *ద ప
మా ప దా ప మ గ రీ / సా రీ ప మా ప గ మా గ రీ ; / రి గ రి స సా
ని ధ – ధ *నీ ధ ప మ / ధా ని స ని రీ సా ; ॥

కొన్ని ప్రసిద్ధరచనలు :—

| నెం. | రచన | ఆరంభము | తాళము | వాగ్గేయకారుడు |
|---|---|---|---|---|
| 1 | వర్ణము | వలచి | అట | పొన్నయ్యపిళ్లై |
| 2 | కృతి | శ్రీగణపతిని | ఆది | త్యాగయ్య |
| 3 | దివ్యనామకృతి | వినయమునను | చాపు | ,, |
| 4 | కృతి (వారకృతి) | సూర్యమూర్తే | ధృవ | ముత్తుస్వామిదీక్షితులు |
| 5 | కృతి | నిన్నుజూచి | ఆది | పట్నం సుబ్రహ్మణ్య అయ్యరు |
| 6 | అష్టపది | నిందతిచందన | ఆది | జయదేవ |
| 7 | తరంగం | శరణంభవ | ,, | తీర్థనారాయణస్వాములు. |
| 8 | మంగళం | నీ నామ రూపములకు | ,, | త్యాగరాజులు. |

# ౨. అసావేరి

8 వ మేళకర్తయగు హనుమతోడి రాగములో జన్యము.

ఆరోహణము —స రి మ ప ద స̇

అవరోహణము —స̇ ని స̇ ప ద మ ప రి* గా రి స

స్వరములు —షడ్జమము, శుద్ధరిషభము, చతుశ్శ్రుతిరిషభము, సాధారణ గాంధారము, శుద్ధమధ్యమము, పంచమము, శుద్ధ ధైవతము, కైసికి నిషాదము.

భాషాంగరాగము. అవరోహణములోనే అన్యస్వరమును చేర్చబడిన భాషాంగ రాగము, అన్యస్వరము చతుశ్శ్రుతిరిషభము. రిమరిమపా లేక రీమపా అను ప్రయోగములలో ఉపయోగింపబడును. ఔడవ వక్ర సంపూర్ణరాగము. రిషభము, గాంధారము, ధైవతము రాగచ్ఛాయా స్వరములు. గమకవరిక రాగము, రక్తిరాగము. ఎల్లప్పుడు పాడవచ్చునుకాని, మధ్యాహ్నము 9 నుండి 11 గంటలమధ్య పాడవలయును. కరుణారసము నిండిన రాగము.

సంచారము.

ప మ - ప ద సా ౯ సా ౯ సా రి గా రి స / ని స రి స రి ని సా ప /
పా దా రి సా రి ని సా ప / పా ద ని ద ప మ ప ద ప ప మ గా రి స /
రీ మ పా మ - గా రి స సా రి ని సా ప - ధా ౯ సా ॥

కొన్ని ప్రసిద్ధరచనలు ——

| నెం | రచన | ఆరంభము | తాళము | వాగ్గేయకారుడు |
|---|---|---|---|---|
| 1 | కృతి | లేకనా | ఆది | త్యాగయ్య |
| 2 | ,, | రారామా యింటిదాక | ,, | ,, |
| 3 | ,, | సమయము తెలిసి | చాపు | ,, |
| 4 | వారకీర్తన | చంద్రంభజ | మర్య | ముత్తుస్వామి దీక్షితులు |
| 5 | కీర్తన | శరణం శరణం | ఆది | అరుణాచల కవిరాయర్ |

# 3. సురటి

28 వ మేళకర్తయగు హరికాంభోజిలో జన్యము.

ఆరోహణము ——స రి మ ప ని స

అవరోహణము ——స ని ద ప మ గ ప మ రి స.

స్వరములు ——షడ్జమము, చతుశ్శ్రుతిరిషభము, అంతరగాంధారము, శుద్ధమధ్యమము, పంచమము, చతుశ్శ్రుతి దైవతము కైసికినిషాదము.

ఔడవ వక్ర సంపూర్ణరాగము. వర్జరాగము, గాంధారము, దైవతములు ఆరోహణములో మాత్రము లేవు. అవరోహణము మాత్రము వక్రము. ఉపాంగ రాగము. రిషభము, మధ్యమము, నిషాదములు రాగచ్ఛాయా స్వరములు. ఈ రాగమునందు కైసికి నిషాదము చాలా ముఖ్యమైన మూర్ఛనా సర్వము. రిషభము పై కొంత నిలిపిపాడిన యెడల కేదారగౌళ స్వరము వెంటనే ఉట్టిపడును.

కనుక రిషభము యొద్ద జాగ్రత్తగా నుండవలయును, స రి గ రి—అను ప్రయోగములో గాంధారము కొంచము తగ్గుచున్నది.

మంద్రస్థాయీ నిషాదము క్రింద సంచారములు లేవు. గమక వరిక రాగము. దేశ్య రాగము, సూరతు దేశమునుండి దక్షిణమునకు వచ్చినట్లు ప్రతీతి. కొందరు దీనిని "సురటి" అని వాడుటయుకలదు. విశేషముగా తమిళ గ్రంథములలో "సురటి" నామధేయముతో కానవగును. కైసికి నిషాదము కొంచెము ఎక్కువగా పలుకుటంబట్టి, ఈ రాగమును దీక్షితరు సాంప్రదాయములో భాషాంగ రాగముగా పేర్కొన బడినది. మంగళకరమైన రాగము. మంగళహారతులు ఈ రాగమునందు పెక్కు కానబడును. ఎల్లప్పుడు పాడదగిన రాగము.

సంచారము

రి మ పా; పా; మ ప నీ ద పా ద ప మ మా - మా గ మ ప మ ప
మ గ రీ - రి మా స / రి మ పా పా / మ ప నీ సా; సా; నీ స రీ ని స ని
ద ప / మ ప ని స రీ రి మ గ రి - సా రి స ని నీ ద - నీ ని నీ రి స నీ ద పా
పా; రి మ ప నీ ద - పా ద ప మ మా / మా నీ ద ప మా - మా గ మ ప
మ గ రీ - రీ మ రి స / ని స రి మా గ రి స నీ సా; ॥

కొన్ని ప్రసిద్ధ రచనలు.—

| నెం. | రచన | ఆరంభము | తాళము | వాగ్గేయకారుడు |
|---|---|---|---|---|
| 1 | కృతి (వారకృతి) | అంగారక | రూపకము | ముత్తుస్వామిదీక్షితులు |
| 2 | కృతి | బాల సుబ్రహ్మణ్యం | ఆది | ,, |
| 3 | ,, | గీతారము | ,, | త్యాగరాజు |
| 4 | ,, | వేరెవ్వరే | ,, | ,, |
| 5 | ,, | భజనపరుల | రూపకము | ,, |
| 6 | ,, | రామచంద్ర | ఆది | ,, |
| 7 | ,, | పరాముఖ } మేలరా } | ఆది | 2 |
| 8 | ,, | పరదేవి | రూపకం | వీణకుప్పయ్య |

| సెం. | రచన | ఆరంభము | తాళము | వాగ్గేయకారుడు |
|---|---|---|---|---|
| 9 | ,, | అంబర చిదంబర | ఝంపె | ముత్తు తాండవర్ |
| 10 | ,, | మాట్రడియాద | చాపు | రామలింగస్వామి |
| 11 | ,, | మాకులమునకిక | ,, | త్యాగయ్య |
| 12 | ,, | సారసదళ నయన | ఆది | ,, |
| 13 | కీర్తన | శ్రీరామ చంద్రునకు | ,, | అరుణాచల కవిరాయరు |

# ౪. నాట కురంజి

28 వ మేళకర్తయగు హరికాంభోజిలో జన్యము,

ఆరోహణము :—స రి గ మ ద ని స

అవరోహణము —స ని ద మ గ స

స్వరములు —షడ్జమము, చతుశ్శ్రుతిరిషభము, అంతరగాంధారము, శుద్ధ మధ్యమము, పంచమము, చతుశ్శ్రుతి దైవతము, కైసికి నిషాదము.

పంచమము వర్జమైనప్పటికి "నిదనిపదనిస, సరిగమపగరిస, ని ధ ని ప ద ని సా" అను సంచారములలో క్లుప్తముగా వాడబడుచున్నది.

సంగీత సాంప్రదాయప్రదర్శినిలో "సరిగమ పదనిస" అను ఆరోహణమునే ఇచ్చియున్నారు.

మరికొందరు "స రి గ రి గ మ ని ద ని ప ని ద ని స" అని కూడ ఆరోహణను ఇచ్చుచున్నారు.

షాడవ ఔడవరాగము. వర్జరాగము. 'నిదనిపదనిస' అను వక్ర ప్రయోగము క్రొత్తశోభనిచ్చును. ఉపాంగరాగము. గ, మ, ద, ని, రాగచ్ఛాయా స్వరములు. చౌకముగా పాడదగిన రాగము. రక్తిరాగము. గమక వరిక రాగము. ప్రత్యాహత గమకములు ఈ రాగమునకు శోభనిచ్చును. సాయంకాలము పాడదగిన రాగము.

సంగీత సాంప్రదాయ ప్రదర్శినిలో దీనిని భాషాంగమని చెప్పియున్నారు.

సంచారము

గ మ దా ని సా, సా, స నీ ద / ని ద నీ, సా మ గ స ని ద /
ద ని స రి ని స ని ద / ద ప దా ని స ని ద ప దా ప ద నీ దా మా, మ గ
మా ని దా ని ప - దా ని స స ని ని ద - ప ద నీ ని దా మ / మ గ రీ~గా
మ ప - గ మ రి రి స / నీ సా రీ గ రి స స ని - దా ని స ని ధ మా / గ మ
ని ధ ని ప / ధ నీ, సా, ॥

కొన్ని ప్రసిద్ధ రచనలు —

| నెం. | రచన | నామము | తాళము | వాగ్గేయకారుడు |
|---|---|---|---|---|
| 1 | లక్షణగీతము | రేరెభూభరణ | ధ్రువతాళము | మద్దు వేంకటమఖి |
| 2 | వర్ణము | చలమేలర | ఆది | కుప్పుస్వామి |
| 3 | వారకృతి | బుధమాశ్రయామి | ఝంపె | ముత్తుస్వామి దీక్షితులు |
| 4 | కృతి | త్రిపురసుందరి | రూపక తాళము | సుబ్బరామ దీక్షితులు |
| 5 | ,, | నీదుమూర్తిని | ఆది | పల్లవి గోపాలయ్య |
| 6 | ,, | మనసు విషయ | ,, | త్యాగయ్య |
| 7 | ,, | ఏడను న్నాడో | చాపు | భద్రాచల రామదాసు |
| 8 | ,, | దాశరథీం | రూపకము | తచ్చూరు శింగరాచార్యులు |
| 9 | ,, | పరాకేల | ,, | తిరుపతి నారాయణస్వామి |
| 10 | ,, | నిన్నుమించిన | ఆది | శ్రీనివాసయ్యర్ |
| 11 | ,, | ఎక్కాలత్తిలుం | రూపకము | రామస్వామి శివన్ |
| 12 | ,, | పరాకేల సరస్వతి | ,, | తిరుపతి నారాయణస్వామి |
| 13 | తేవారం | తిళ్లైవళరుంద | ఆది | తిరుజ్ఞాన సంబన్దర్ |

## ౫. అ ఠా ణ

29 వ మేళకర్తయగు ధీరశంకరాభరణములో జన్యము.

ఆరోహణము —స రి మ ప ని సె

అవరోహణము —సె ని దా ప మ ప గా రి స.

స్వరములు —షడ్జమము, చతుశ్ళ్రుతి రిషభము, సాధారణ గాంధారము, అంతరగాంధారము, శుద్ధమధ్యమము, పంచమము, చతుశ్ళ్రుతి దైవతము, కైసికి నిషాదము, కాకలి నిషాదము. (సాధారణ గాంధారము. కైసికి నిషాదములు అన్య స్వరములు).

భాషాంగ రాగము. రెండు అన్యస్వరములు కల భాషాంగరాగము. దీనిని ద్వి అన్య స్వర భాషాంగరాగమనికూడ అనవచ్చును. సాధారణ గాంధారము మప మగా మ ప; గ గ రి స అను ప్రయోగములలోను, కైసికి నిషాదము పదదనినిసె, పదనిప అను ప్రయోగములలోను ఉపయోగింప బడుచున్నవి.

ఈరాగములో కాకలినిషాదమే చాల ఎక్కువగా వాడబడుచున్నది. ఇందువల్ల దీనిని 29 వ మేళకర్తయైన ధీరశంకరాభరణ జన్యముగా తీసికొనబడినది. దైవతము ఎల్లప్పుడు కైసికినిషాదమునే అంటుకొనియుండుటవల్ల, కైసికి నిషాదమును లక్షణస్వరముగా తీసికొని శ్రీవేంకట మఖిగారు దీనిని 28 వ మేళకర్తయగు హరికాంభోజి జన్యముగా నమర్చిరని సంగీత సాంప్రదాయ ప్రదర్శిని నుడువుచున్నది. కాని ప్రస్తుతము ఇది శంకరాభరణ జన్యమే అగును.

ఔడవవక్రసంపూర్ణరాగము. గమనవరిక రాగము. దేశ్యరాగము. చతుశ్ళ్రుతి దైవతము ముఖ్యజీవస్వరము, న్యాసస్వరము. సాధారణ గాంధారము, మధ్యమము, కైసికి, కాకలి నిషాదములు రాగచ్ఛాయా స్వరములు. వీరరసమును వెదజల్లు రాగము. నిరూపణలు ఈరాగమునందు కలవు. ప ద ప సె, సె ని ప, ని సె దా, రి సె దా, మపగా మరిస, రిస, మరి, పమ, నిప—ఇవి రాగస్వరూపము నిచ్చును.

శ్రీవేంకట మఖిగారు ఒక లక్ష్యమును "గపదసె" అను ప్రయోగముతో ప్రారంభించి యున్నారు. కాని ఈప్రయోగము ఈకాలమునందు మారుపాటు జెందియున్నది. వాడుకయందు రిమపని అను వర్జసంచారమే ఆరోహణమందు విశేషముగా కనబడుచున్నది.

సంచారము :

మ ప రి సాఁ స ని సా రి స ని సా ని ద / ని స రి మ రి మ రి స /
స ని సా రి స ని సా ని దా / పా ద నీ దా ని సా / ని స రి మ రి సా రి
స ని ప / ప ద నీ సీ దా ని ప మా ప ని ప ని ప మ రి మ స రీ స / ని సా ని
ధాఁ సా ని రీఁ సా ॥

కొన్ని ప్రసిద్ధ రచనలు .—

| సెం. | రచన | ఆరంభము | తాళము | వాగ్గేయకారుడు |
|---|---|---|---|---|
| 1 | లక్షణగీతము | అతులిత రేరె సౌరభ | త్రిపుట | వేంకట మఖి |
| 2 | వారకీర్తన | బృహస్పతె | ,, | ముద్దుస్వామిదీక్షితులు |
| 3 | కృతి | ఏలనీదయ రాదు | ఆది | త్యాగయ్య |
| 4 | ,, | ఇలలో ప్రణతార్తి | ,, | ,, |
| 5 | ,, | మున్నూర్తుల | ,, | ,, |
| 6 | ,, | కట్టుజేసి నావు | ,, | ,, |
| 7 | ,, | చెడేబుద్ధి మానురా | ,, | ,, |
| 8 | ,, | ఏపాపము | త్రిపుట | ,, |
| 9 | ,, | భజనసేయ రాదా | రూపకం | ,, |
| 10 | ,, | నారదగాన లోల | ,, | ,, |
| 11 | ,, | అనుపమ | ఝంపె | ,, |
| 12 | ,, | మోసబోకో దెనల్లో | ఆది | పురందర దాసు |
| 13 | ,, | శ్రీ రుక్మిణీకేశ | చాపు | మార్గదర్శి శేషయ్యాం గారు |

| నెం. | రచన | ఆరంభము | తాళము | వాగ్గేయకారుడు |
|---|---|---|---|---|
| 14 | ,, | వాచామ గోచరుండని | ఆది | మైసూరు సదాశివరావు |
| 15 | ,, | ఎందుదాచు కున్నావో | ,, | ,, |
| 16 | ,, | త్యాగరాజో విరాజతే | తిశ్రజాతి ఏక | ముత్తుస్వామి దీక్షితులు |
| 17 | ,, | సారసదళ నేత్ర | ఆది | కుమార ఎట్టియప్ప మహారాజు |

# ౬. ఫరజు

15 వ మేళకర్తయగు మాయా మాళవగౌళ రాగములో జన్యము.

ఆరోహణము —స గా మ ప ద ని సే.

అవరోహణము —సే ని ద ప మ గ రి స.

స్వరములు :—షడ్జమము, శుద్ధరిషభము, అంతరగాంధారము, శుద్ధ మధ్యమము, పంచమము, శుద్ధదైవతము, కాకలి నిషాదములు.

షాడవ సంపూర్ణ రాగము, దేశ్య రాగము. ఎల్లప్పుడు పాడదగిన రాగము. రక్తి రాగము. గాంధారము జీవస్వరము. ఇదియే న్యాసస్వరము.

ఈ రాగమున మంద్రస్థాయీ నిషాదమునకు క్రిందయూ, తారస్థాయి గాంధారమునకు మీదను సంచారములు లేవు.

సంచారము

గ మ పా౸ పా౸ ద ప మ మా గ / స గ మ ప ద ని సా౸ సే ని ద స మ మా గ / గ మ ప ద ని సే గే మే గే రి సే – ని సే గే రి సే ని ద ప మ మా గ /. గా గా గ మ ప దా౸ మ పా ద ప మ మా గ / గా మ ప మ గ మ గ రి సా౸ సా గ రి స ని ధ ప మ – గ మ ప ధ ని స గా రీ సా౸ ॥

కొన్ని ప్రసిద్ధరచనలు .—

| నెం. | రచన | ఆరంభము | తాళము | వాగ్గేయకారుడు |
|---|---|---|---|---|
| 1 | దేశీయప్రబంధమైన శబాయ్ | తత్తాద్గిత | ఆది | పూర్వీకులు |
| 2 | వారకృతి | శ్రీశుక్రభగవంతం | అట | ముత్తుస్వామిదీక్షితులు |
| 3 | కృతి | చింతయే మహాలింగమూర్తిం | ఆది | ,, |
| 4 | ,, | త్రిలోకమాత నన్ను | చతురశ్ర ఏక | శ్యామశాస్త్రి |
| 5 | ,, | ఈశ్వరానను రక్షింపరాదా | ,, | కృష్ణస్వామి అయ్య |
| 6 | ,, | ఆడెనమ్మ | ఆది | పల్లవి దొరసామి |
| 7 | పదము | వద్దంటే వింటివా దాని | రూపక | కుప్పుస్వామయ్య |
| 8 | ,, | ఇన్నాళ్ళవలె | ఆది | ? |

# ౭. యదుకుల కాంభోజి

28 వ మేళకర్తయగు హరికాంభోజిలో జన్యము.

ఆరోహణము .—స రి మ ప ద సే

అవరోహణము :—సే ని ద ప మ గ రి స.

స్వరములు —షడ్జమము, చతుశ్శృతి రిషభము, అంతరగాంధారము, శుద్ధమధ్యమము, పంచమము, చతుశ్శృతిదైవతము, కైసికినిషాదము, కాకలి నిషాదములు.

భాషాంగరాగము. అన్యస్వరము కాకలినిషాదము.

సే ని ప ద సా—అను ప్రయోగములో అన్యస్వరము వచ్చుచున్నది.

ఔడవ సంపూర్ణ రాగము. ఆరోహణములో మ, ద లు, అవరోహణములో ని, గ, రి లు రాగ ఛ్ఛాయా స్వరములు.

గమకవరిక రక్తి రాగము. స ప ద సా - సరిమాప - గమపాప - మపదాద రక్తి ప్రయోగములు. సరిమాప - గమపాప - విశేష సంచారములు.

రాత్రి పాడదగిన రాగము. కరుణారసముట్టిపడు రాగము.

సంగీత సాంప్రదాయ ప్రదర్శినిలో ఎరుకలకాంభోజి అని వాడబడినది ఆరోహణముకూడ "సరిమప దనిదప దసా" అని యున్నది.

## సంచారము

స రి మ గ మా పా ; పా ; ద ప మా ; / ద ప దా ; దా ; దా ని
సా ని ద - ప దా ని ద ప - పా ద ప మా ; / మా పా ద సా / ద పా ప
మ గా / గా గా గా మ మా ప పా ద ప మ పా మ గ - గా మ గ రి రీ ;
రి మ గ రి గా స రీ / సా స రి మ ప ద సా ద ప ప మ గా రి రి స - సా రి
గ రి స స ని ధా దా ; సా ; ॥

## కొన్ని ప్రసిద్ధ రచనలు.

| సం. | రచన | ఆరంభము | తాళము | వాగ్గేయకారుడు |
|---|---|---|---|---|
| 1 | లక్షణగీతము | శేరే | త్రిపుట | వేంకటమఖి |
| 2 | వారకృతి | దివాకర తనుజం | ఆది | ముత్తుస్వామిదీక్షితులు |
| 3 | కృతి | త్యాగరాజం భజరే | మిశ్ర ఏక | ,, |
| 4 | స్వరజతి | కామాక్షీ నీపద | ,, | శ్యామాశాస్త్రి |
| 5 | కృతి | కరుణారసల హరి | ఆది | కుమార ఎట్టెప్ప మహారాజు |
| 6 | ,, | పార్థసారథిని సేవింప | ఆది | సుబ్బరామదీక్షితులు |

| నెం. | రచన | ఆరంభము | తాళము | వాగ్గేయకారుడు |
|---|---|---|---|---|
| 7 | ,, | పాహి మాం శ్రీ రామ | ఆది | భద్రాచల రామదాసు |
| 8 | ,, | ఏ తావున | ఆది | త్యాగయ్య |
| 9 | ,, | నిన్ను సేవించిన | చాపు | సుబ్బరాయశాస్త్రి |
| 10 | ,, | కాలై తూక్కి | ఆది | మారిముత్తుపిళ్లై |
| 11 | దివ్యనామ కీర్తన | శ్రీరామ జయ రామ | ఝంపె | త్యాగయ్య |
| 12 | ఉత్సవసాంప్రదాయ కీర్తన | హెచ్చరిక | ,, | ,, |
| 13 | అష్టపది | హరి రవి | త్రిపుట | జయదేవకవి |
| 14 | పదము | ఏమాట | ,, | మువ్వలూరి సభాపతి |
| 15 | దైలాగు | ఏంశాబ్ పార్వాన్ | ఆది | గోపాలకృష్ణభారతి |

# రా. షణ్ముఖప్రియ

56 వ మేళకర్తరాగము. దిశి అను 10 వ చక్రములో రెండవరాగము.

ఆరోహణము .—స రి గ మ ప ద ని సే.

అవరోహణము —సే ని ద ప మ గ రి స.

స్వరములు —షడ్జమము, చతుశ్రుతి రిషభము, సాధారణ గాంధారము, ప్రతి మధ్యమము, శుద్ధదైవతము, కైసికి నిషాదము.

సంపూర్ణరాగము. సర్వస్వరగమక వరికరాగము. రక్తిరాగము. రి, గ, మ, నిలు రాగచ్ఛాయా స్వరములు. సేని నిద దప పమ మొదలగు ప్రత్యాహత గమకములు. ఈరాగ స్వరూపమును ప్రజ్వలింప జేయును. సర్వకాలములందు గానము చేయదగిన రాగము. పద్యములు, శ్లోకములు పాడుటకు చాలమంచి రాగము. ప, మ, రి లు న్యాస స్వరములు. షడ్జమములోను, రిషభములోను రచనలు సాధారణముగా ఆరంభించును.

కొన్ని సంచారములలో శుద్ధదైవతము కొంచము హెచ్చుగా పలుకుట కలదు. కాని అది చతుశ్శృతి దైవతము మాత్రము కాదు ప్రసిద్ధ ప్రతి మధ్యమరాగము. శ్రీత్యాగరాజుల వారిచేత ప్రాముఖ్యమునకు తేబడిన రాగము. ఎల్లప్పుడు పాడదగిన రాగము.

శ్రీవేంకట మఖిసాంప్రదాయములో "చామర" యను నామధేయముతో దశి చక్రములో రెండవ మేళముగా ఇది యున్నది.

సంచారము —

ప మ పా ; పా , పా ద ని ద ప మ / పా ద ని సా ; ని రి స -
ని దా ద ప మ / పా పా ప ద ని స రి గ రి స ని రి / రి గ రి ; రి , / స రి
గ మ ప మ గ రి ; స రి గా రి స / స రి స ని దా ద ప మ / ప ద ప ద ని -
ద ని ద ని స - ని స ని స రి - స రి గ రి స - ని దా ద ప మ / మా ప మ
గా రి ; / రి రి స రి గ మ పా మా గా రి / స రి గా రి సా ; / ని రి స
ని ధా ధ ప మ / ప ధ ని స ధ ని ధ - ని సా ని / రి ; సా ; ॥

కొన్ని ప్రసిద్ధరచనలు —

| నెం. | రచన | ఆరంభము | తాళము | వాగ్గేయకారుడు |
|---|---|---|---|---|
| 1 | కృతి | వద్దనేవారు | ఆది | త్యాగయ్య |
| 2 | ,, | సిద్ధివినాయకం | రూపకం | ముత్తుస్వామిదీక్షితులు |
| 3 | గ్రహకీర్తన | మహాసూరం | రూపకం | ,, |
| 4 | కృతి | మరివేరె దిక్కెవరయ్య | ఆది | పట్నం సుబ్రహ్మణ్య అయ్యర్ |
| 5 | ,, | ఏమంటిరామ నిన్ను | రూపకం | పల్లవి శేషయ్య |
| 6 | ,, | వల్లినాయక | ఆది | ముత్తయ్యభాగవతార్ |
| 7 | ,, | అండవనే | రూపకం | పాపనాశశివన్ |

# ౫౨. రామప్రియ (రమామనోహరి)

52 వ మేళకర్తరాగము.

బ్రహ్మ అను 9 వ చక్రములో నాలుగవ మేళము.

ఇదే దీక్షితరు సాంప్రదాయములో ''రమామనోహరి'' అను పేరుతో నున్నది.

ఆరోహణము ——స రి గ మ ప ద ని సే

అవరోహణము ·——సే ని ద ప మ గ రి స

రాగాంగరాగము సంపూర్ణరాగము. సర్వస్వర గమకవరిక రాగము. రక్తి రాగము. ఎల్లప్పుడు పాడదగిన రాగము. పమపధసా - పానినిసే - దగరిస - పరిసేన్నిసే - సేని పమగరిసా - నిదనిసా - సగరిసా - ఇవి విశేష ప్రయోగములు.

సంచారము ——

ప మ గ రీ సా ; సా ; స ని̣ ధ నీ̣ / స రి గా ; గా ; గా మ ప మ గ రి / గ మ పా ; పా ; పా ద ని దా ని ద ప మ / మ ప దా ; దా ; దా ని సే ని ద ప మ / ప ద ని స రిే సాే ; సాే ; సే ని ద సే / ద ని సే రిే గేే రిే సే ని - ద ని స రీే ; ని సాే ; ద నీ ; ప రా ; మ పా ద ప మ గ రి / గా మ ప మ గ రి ప మ గ రీ సా ; / సా రి గ రి స ని̣ ధ̣ / ని̣ స ధ̣ ని̣ ప̣ ధ̣ నీ̣ స రి స - నీ̣ ; సా ; ॥

కొన్ని ప్రసిద్ధ రచనలు.

| సెం. | రచన | ఆరంభము | తాళము | వాగ్గేయకారుడు |
|---|---|---|---|---|
| 1 | గ్రహకీర్తన | స్మరామ్యహం | రూపకం | ముత్తుస్వామిదీక్షితులు |
| 2 | కృతి | శ్రీరాజరాజేశ్వరీ | ఆది | ,, |
| 3 | ,, | కోరినవరమొసగువమ్మ | రూపకం | పట్నం సుబ్రహ్మణ్యయ్యర్ |

# అనుబంధము - A గ్రహముల గతులు.

| గ్రహము | ఉచ్ఛగతి | పరమోచ్ఛగతి (కేంద్ర) | నీచగతి | పరమ నీచగతి (వక్ర) | మూలత్రికోణగతి | స్వక్షేత్రగతి |
|---|---|---|---|---|---|---|
| సూర్యుడు | మేషరాశి | మేషలో 10_వ భాగము | మేషకు 7_వ రాశి తుల | తులలో 10_వ భాగము | సింహలో మొదటి 20 భాగములు | సింహలో కడపటి 20 భాగములు |
| చంద్రుడు | వృషభరాశిలో మొదటి 3 భాగములు | వృషభలో 3_వ భాగము | వృషభకు 7_వ రాశి వృశ్చికం | వృశ్చికలో 3_వ భాగము | వృషభలో కడపటి 27 భాగములు | కర్కాటకరాశి |
| అంగారకుడు | మకరరాశి | మకరమున 18_వ భాగము | మకరమునకు 7_వ రాశి కర్కాటకము | కర్కాటకమున 18_వ భాగము | మేషరాశిలో 12 భాగములు | మేషలో కడపటి 18 భాగములు |
| బుధుడు | కన్యారాశిలో 15 భాగములు | కన్యలో 15_వ భాగము | కన్యకు 7_వ రాశి మీనము | మీనమున 15_వ భాగము | కన్యలో కడపటి 15 భాగములు | { మిథునరాశి<br>{ కన్యారాశి |
| బృహస్పతి | కర్కాటకరాశి | కర్కాటకలో 5_వ భాగము | కర్కాటకు 7_వ రాశి మకరము | మకరమున 5_వ భాగము | ధనూరాశిలో మొదటి 10 భాగములు | ధనూరాశిలో కడపటి 20 భాగములు |
| శుక్రుడు | మీనరాశి | మీనమున 27_వ భాగము | మీనమునకు 7_వ రాశి కన్య | కన్యలో 27_వ భాగము | తులారాశిలో మొదటి 27 భాగములు | తులారాశిలో కడపటి 3 భాగములు |
| శనైశ్చరుడు | తులారాశి | తులలో 20_వ భాగము | తులకు 7_వ రాశి మేషము | మేషలో 20_వ భాగము | కుంభరాశిలో మొదటి 20 భాగములు | కుంభరాశిలో కడపటి 10 భాగములు |

| | | | |
|---|---|---|---|
| మీన - (12)<br>(ద్విస్వభావము)<br>గురుగ్రహః - (శుభః)<br>ప్రథమా - చంద్రహోరా<br>ద్వితీయా - సూర్యహోరా | మేష - (1)<br>(చరము)<br>కుజః - (క్రూరః)<br>ప్రథమా - సూర్యహోరా<br>ద్వితీయా - చంద్రహోరా | వృషభ - (2)<br>(స్థిరము)<br>(శుక్రః - శుభః)<br>ప్రథమా - చంద్రహోరా<br>ద్వితీయా - సూర్యహోరా | మిథున - (3)<br>(ద్విస్వభావము)<br>బుధః (శుభః)<br>ప్రథమా - సూర్యహోరా<br>ద్వితీయా - చంద్రహోరా |
| కుంభ - (11)<br>(స్థిరము)<br>శనిః (క్రూరః)<br>ప్రథమా - సూర్యహోరా<br>ద్వితీయా - చంద్రహోరా | రాశిచక్రము<br>———<br>రాశి - (1) అధిపతి గ్రహము<br>(II) స్వభావము<br>(III) హోరా నిర్ణయము | | కర్కాటక - (4)<br>(చరము)<br>చంద్రః (శుభః)<br>ప్రథమా - చంద్రహోరా<br>ద్వితీయా - సూర్యహోరా |
| మకర - (10)<br>(చరము)<br>శనిః (క్రూరః)<br>ప్రథమా - చంద్రహోరా<br>ద్వితీయా - సూర్యహోరా | | | సింహ - (5)<br>(స్థిరము)<br>సూర్యః (క్రూరః)<br>ప్రథమా - సూర్యహోరా<br>ద్వితీయా - చంద్రహోరా |
| ధనుః - (9)<br>(ద్విస్వభావము)<br>గురుః (శుభః)<br>ప్రథమా - సూర్యహోరా<br>ద్వితీయా - చంద్రహోరా | వృశ్చిక - (8)<br>(స్థిరము)<br>కుజః - (క్రూరః)<br>ప్రథమా - చంద్రహోరా<br>ద్వితీయా - సూర్యహోరా | తుల - (7)<br>(చరము)<br>శుక్రః - (శుభః)<br>ప్రథమా - సూర్యహోరా<br>ద్వితీయా - చంద్రహోరా | కన్య - (6)<br>(ద్విస్వభావము)<br>బుధః (శుభః)<br>ప్రథమా - చంద్రహోరా<br>ద్వితీయా - సూర్యహోరా |

*Great Learning opportunity....*

*Training on new generation*

# CAD/CAM/CAE Technologies - CATIA V5

## OBJECTIVE:

In this course you will learn state of the art, cutting edge leading technologies in CAD/CAE - CATIA V5 At the end of the course you will be in a great demand to start your career in automotive, Aerospace & other MNCs

## PARTICIPANT PROFILE:

Engineering / Polytechnic students and professionals with Mechanical, Civil & Electrical backgrounds

## COURSE CONTENTS:

1 CATIA Basics & Tools
2 Sketcher
3 Part Design basics & advanced (Solid)
4 Shape Design basics & advanced (Surface)
5 Generative & Interactive Drafting
6 Structural Design
7 Sheetmetal Design
8 Knowledgeware
9 FEM & Kinematic Analysis

## SALIENT FEATURES:

- Well-qualified experienced engineers trained by IBM Consultants
- Visiting faculty from leading Auto & Aerospace Multi national companies
- Latest workstations with Pentium 4, 256MB RAM, 32MB V RAM, 17' Color Monitor etc
- Flexi lab timings
- Exposure to live and practical projects
- Placement Assistance

Gama Solutions Inc is a subsidiary of Guru Information Solutions USA, formed with an aim to provide world class services in CAD/PDM areas to both domestic and international customers

*. For further details please contact*

**GAMA SOLUTIONS INC.**

**Plot No – 9, Krishna Priya Apartments, Flat No 201**
**Hare Krishna Road, TIRUPATHI**